

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 72

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె.వ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ఐఐటి జగతిపై చెరిగిపోని సంతకం...
మేధో ప్రపంచంలో తిరుగులేని దిగ్గజం... నారాయణ

జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 ఫలితాల్లో 100 లోపు ఆల్ కేటగిరీ ర్యాంకులు,

AIR	Name	HT. No.
24	KUNCHAM SHIVA	246121222
25	VIVEK NAGELLI	246157867
27	BADRINADH VARMA B	246014058
27	ARJAV JAIN	242002218 (DLP)
28	SHEKHAR JHA	242031290 (DLP)
31	SUSHANTH P	246149232
31	ISHAN GUPTA	242014288 (DLP)
33	SPARSH GUPTA	247019253 (DLP)
34	POLISETTY RITISH BALAJI	246161257
35	SARVAJITH KOLANU	246138129
36	AARUSH C	241050053
37	REVANTH ESWAR D	245014025
40	HARIPREETH P.S	246130165
40	ARNAV BARANWAL	242052079 (DLP)
42	SIDDHARTHI VIVEKANAND	246047026
44	SHRIJANI KOREPAKA	246183040
45	DHANUSH SANJAY N	246011188
49	BODIGEPALLY ARNAV B	246166124
49	AVADH HINDOCHA	241021073 (DLP)
50	DEV RAJ DAS	242103211
51	B CHARAN	246161542
51	RISHI GOUTHAM B	246153398
54	SAI TEJESH D	246056017
59	RISHIVARDHAN MAJJI	245014078
63	HUNDEKAR VIDITH	246163469
66	MRIGANK GOEL	241007021 (DLP)
69	SATYAM RAKESH SHARMA	241153239
69	VARUN SAI POTHULA	246158603
70	SRI SURYA VARMA D	246124096
72	B VENKATA SAKETH	246150205
73	MAHATHI REDDY CH	246049273
74	BHARATH KUMAR B	245010213
74	HIMANSHU THALOR	242050438 (DLP)
75	HEMANTH ALLU	245008033
76	EPPA LAXMI NARASIMHA	246154128
77	REVANTH SAI P	245010574
77	MD EMAAD ARIF	242054030 (DLP)
78	E SAI SHERVAN	246120066
81	SRINANDAN M	246162431
81	SAMNAVDEEP K	245010372
82	AMBAR GOGIA	2422014235 (DLP)
85	P SAI SINDHUSH	246121033
85	BIBASWAN BISWAS	245058146 (DLP)
87	MORA. ADARSH	246161228
87	V V AKASH REDDY	246053404
87	DEVANSH GATTANI	241113047 (DLP)
88	SATEESH KUMARCHINTU	245007385
89	JAIVEER SINGH	242061031 (DLP)
90	KRISHIV GOYAL	241101225
91	AMAR SINHA	242057008 (DLP)
94	NV SRI HARSHA	246037052
94	N NIRMALKUMAR	241110162 (DLP)
99	TANAY KAKLIYA	242057318 (DLP)

అడ్మిషన్ల కొరకు మీకు దగ్గరలోని బ్రాంచీలను సంప్రదించండి

JEE ADV. Repeater Batch starts from 15th June 2024



Trust Narayana to fulfil your NEET dreams, as #YourDreamsAreOurDreams

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

Scan QR For Admissions

SRAMAYEVA JAYATHE

NARAYANA EDUCATIONAL INSTITUTIONS

Trust Narayana to fulfil your NEET dreams, as #YourDreamsAreOurDreams

Toll Free: 1800 102 3344 | SUBSCRIBE /TheNarayanaGroup | www.narayanagroup.com

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 72 | Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | వరంగల్

యాత్రికుల బస్సుపై ఉగ్ర దాడి



10 మంది మృతి.. 33 మందికి గాయాలు..!
టెర్రరిస్టుల కాల్పులతో అదుపు కోల్పోయిన డ్రైవర్
అనంతరం లోయలోకి పడిపోయిన వాహనం
జమ్ము కశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో ఘటన
పరిస్థితిని సమీక్షించిన ప్రధాని మోదీ
బాధ్యులను వదిలేది లేదు: అమిత్ షా
6

హ్యాట్రిక్ ప్రమాణం

వరుసగా మూడోసారి ప్రధానిగా మోదీ.. నెహ్రూ రికార్డుతో సమం

రాష్ట్రపతి భవన్‌లో వైభవంగా కార్యక్రమం
మోదీతోపాటు 72 మంది ప్రమాణం
30 మంది క్యాబినెట్, ఐదుగురు స్వతంత్ర హోదా, 36 మంది 'సహాయ'
మిత్రపక్షాలకు 11 పదవులు
తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డి, ఏపీ నుంచి రామ్మోహన్‌కు క్యాబినెట్ హోదా
సహాయమంత్రులుగా బండి సంజయ్, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ
రాజ్‌నాథ్, షా, నిర్మల తదితరులకు మళ్లీ
యూపీకి తొమ్మిది, బిహార్‌కు ఎనిమిది, మహారాష్ట్రకు 6, గుజరాత్‌కు 5 పదవులు

ఏడుగురు మహిళలకు చాన్స్

బీసీ 27, ఎస్సీ 10, ఎస్టీ 5, మైనారిటీ 5
గత మంత్రివర్గంలోని 37 మందికి నో
33 మందికి తొలిసారి అవకాశం
హాజరైన పొరుగుదేశాల అధినేతలు
విపక్షం నుంచి ఖర్గే హాజరు



ప్రధానమంత్రిగా నరేంద్ర దామోదర్‌దాస్ మోదీతో ప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి భవన్ ఆవరణలో ఆదివారం సాయంత్రం వేలాది మంది ఆహూతులు, పలు రంగాలకు చెందిన ప్రముఖులు, పొరుగు దేశాల అధినేతల సమక్షంలో 73 ఏళ్ల నరేంద్రమోదీ భారతదేశ ప్రధాన మంత్రిగా వరుసగా మూడోసారి ప్రమాణం చేశారు. తద్వారా దేశ చరిత్రలో ఇప్పటి వరకూ మాజీ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూకు మాత్రమే సాధ్యమైన రికార్డును సమం చేశారు. మోదీ ప్రమాణ స్వీకారోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దేశంలోని పలువురు రాజకీయ, వ్యాపార, సినీ ప్రముఖులు, తాజా, మాజీ ముఖ్య మంత్రులు, పీఠాధిపతులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారానికి నరేంద్ర మోదీ పేరును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలవగానే సభా ప్రాంగణమంతా కరతాళ ధ్వనులతో

మిగతా 3వ పేజీలో...

అణకువగా ఉండండి

తోటి సభ్యులను గౌరవించండి
కొత్త క్యాబినెట్‌కు మోదీ సూచన
కేంద్ర క్యాబినెట్ తొలి సమావేశం నేడు!
3

బీజేపీ కొత్త సారథి ఎవరు?

క్యాబినెట్‌లోకి పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా
కేంద్ర మంత్రివర్గం ఏర్పాటుతో మారుతున్న సమీకరణాలు



కిషన్‌రెడ్డి

కిషన్‌రెడ్డికి మళ్లీ కిరీటం

మూడు దశాబ్దాలుగా పార్టీకి సేవలు
అంకితభావం కలిగిన నేతకు పట్టం
2 రాష్ట్రాల అభివృద్ధికి కృషి: కిషన్‌రెడ్డి



సంజయ్

పోరాటానికి దక్కిన ఫలితం

కార్పొరేటర్ స్థాయి నుంచి.. కేంద్ర మంత్రిగా సంజయ్
తెలంగాణ సర్కారుకు పూర్తి సహకారమందిస్తా: బండి
4



రామ్మోహన్

ఎర్రన్న వారసుడిగా!

తండ్రి అడుగుజాడల్లోనే రామ్మోహన్‌నాయుడు
శ్రీకాకుళం ఎంపీగా హ్యాట్రిక్
36 ఏళ్లకే.. మోదీ క్యాబినెట్‌లో
4



పెమ్మసాని

డాక్టర్ నుంచి కేంద్ర మంత్రిగా...

ఎన్నారై పెమ్మసాని చంద్రశేఖర్‌కు
గెలిచిన తొలిసారే జాక్‌పాట్



శ్రీనివాసవర్మ

సామాన్య కార్యకర్తకు పట్టం

అనూహ్యంగా కేంద్ర మంత్రి పదవి దక్కించుకున్న శ్రీనివాసవర్మ
నరసాపురంలో అద్భుత గెలుపు



రాష్ట్ర బీజేపీ పగ్గాలు ఈటలకు?

త్వరలో సంస్థాగతంగా భారీ మార్పులు!
బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించే యోచన
ఎనిమిది ఎంపీ సీట్లు గెలవడంతో జోష్
డీకే అరుణకు కీలక పదవి!

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బీజేపీలో సంస్థాగతంగా భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. రాష్ట్ర శాఖకు కొత్త సారథి నియామకం జరగబోతోంది. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎంపీ ఈటల రాజేందర్‌కు రాష్ట్ర సారథ్య బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మల్కాజిగిరి పార్లమెంటు స్థానం నుంచి భారీ మెజారిటీతో విజయం సాధించిన ఈటల రాజేందర్‌కు వాస్తవానికి కేంద్ర కేబినెట్‌లో అవకాశం వస్తుందని ప్రచారం జరిగింది. అయితే అది కార్యరూపం దాల్చకపోవడంతో ఆయనకు రాష్ట్ర శాఖ పగ్గాలు అప్పగించవచ్చని పార్టీ నేతలు అంటున్నారు. ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి మరోసారి క్యాబినెట్‌లో అవకాశం లభించిన దృష్ట్యా, ఆయనను రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలోనే ఉన్న ఈటల.. పార్టీ జాతీయ అగ్రనేతలతో భేటీ అయినట్లు ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా తాము ఎదిగినట్లు తాజా ఎంపీ ఎన్నికలతో రుజువైందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఈ పట్టు కొనసాగించడం ద్వారా రాష్ట్రంలో అధికార పీఠం దక్కించుకోవచ్చని యోచిస్తోంది. ఇందులో భాగంగానే ఇద్దరు సీనియర్ నేతలకు కేంద్ర మంత్రులుగా

మిగతా 5వ పేజీలో...

తెలంగాణకు జైఈఈ!

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో టాప్‌టెన్‌లో 3 ర్యాంకులు రాష్ట్రానికే
తొలి 100 ర్యాంకుల్లో 26 ర్యాంకులు తెలుగు రాష్ట్రాలకే
వీరిలో 16 మంది తెలంగాణ.. మిగతా 10 మంది ఏపీ నుంచి
మద్రాస్ జోన్ నుంచి మహిళల్లో టాపర్‌గా రాష్ట్ర అమ్మాయి
తెలంగాణ గురుకుల విద్యార్థులకు మంచి ర్యాంకులు
ఢిల్లీ జోన్ విద్యార్థి వేద్ లాహోటికి ఫస్ట్ ర్యాంక్
355 మార్కులతో సరికొత్త రికార్డు.. నేటి నుంచి కౌన్సెలింగ్

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి- న్యూస్ నెట్‌వర్క్): జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తాచాటారు. జాతీయ స్థాయిలో తొలి 100 ర్యాంకుల్లో ఏకంగా 26 ర్యాంకులు తెలుగు విద్యార్థులే సాధించారు. వీరిలో 16 మంది తెలంగాణ నుంచే ఉంటే.. మిగతా 10 మంది ఏపీకి చెందిన పిల్లలున్నారు. ఆల్ ఇండియా టాప్-10 ర్యాంకుల్లో మూడు ర్యాంకులను తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే దక్కాయి. హైదరాబాద్ విద్యార్థి సందేశ్ జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు, పుట్టి కుశాల్‌కుమార్ ఐదోర్యాంకు, ఎస్ఎస్‌డీబీ సిద్ధ్విక్ సుహాస్ పదో ర్యాంకుతో మెరిశారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను ఐఐటీ మద్రాస్ ఆదివారం విడుదల చేసింది. హైదరాబాద్‌లోని సుచిత్రకు చెందిన గంగా శ్రేయాస్‌కు జాతీయ

మిగతా 6వ పేజీలో...

సులువుగా గ్రూప్-1 ప్రిలిమ్స్!

గతంతో పోలిస్తే నేరుగా జవాబు ఉన్న ప్రశ్నలు అధికం.. రాష్ట్ర ప్రభుత్వ 6 గ్యారెంటీలపై ప్రశ్నలు
ప్రశాంతంగా ముగిసిన పరీక్ష.. హాజరైన 3.02 లక్షల మంది అభ్యర్థులు
అక్టోబరు 21 నుంచి మెయిన్స్.. కరీంనగర్ జిల్లాలో మద్యం సేవించి విధులకు హాజరైన ఉద్యోగి
6

అశ్రునయనాలతో..

రామోజీరావు అంత్యక్రియలు పూర్తి



ఫిల్మ్‌సిటీలోని స్మృతివనంలో అంతిమ సంస్కారాలు
అధికారిక లాంఛనాలతో నిర్వహించిన ప్రభుత్వం
రామోజీ పాడె మోసిన టీడీపీ అధినేత చంద్రబాబు
అంతిమయాత్రలో రాజకీయ, సినీ ప్రముఖులు
కన్నీటితో వీడ్కోలు పలికిన కుటుంబసభ్యులు



హైదరాబాద్ సిటీ, అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 9(ఆంధ్రజ్యోతి): బంధుమిత్రుల అశ్రునయనాలు.. ప్రముఖులు, సన్నిహితుల నివాళుల నడుమ.. రామోజీ గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు అంత్యక్రియలు ముగిశాయి. ఫిలింసిటీలోని విశాలమైన ప్రాంతంలో రామోజీరావు నిర్మాణం చేయించుకున్న స్మృతివనంలో ఆదివారం తెలంగాణ ప్రభుత్వ లాంఛనాలతో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించారు. పోలీసులు గౌరవ సూచకంగా గాల్లోకి మూడు రౌండ్ల కాల్పులు జరిపారు. రామోజీరావు చితికి పెద్ద కుమారుడు, ఈనాడు ఎండీ కిరణ్

మిగతా 5వ పేజీలో...



రాజధాని ప్రాంతంలో పక్కన పడేసిన ఇనుప సామగ్రిని పరిశీలిస్తున్న సీఎస్ నీరబ్ కుమార్

అమరావతిలో పనులు షురూ

200 పొక్లెయిన్లతో జంగిల్ క్లియరెన్స్.. పిచ్చి మొక్కలు తొలగింపు
రహదారుల మరమ్మతు పనులు షురూ.. ఆగిన నిర్మాణాలు ప్రారంభం
ఆంధ్రప్రదేశ్ రాజధానిలో సీఎస్ నీరబ్‌కుమార్ సుడిగాలి పర్యటన



నెహ్రూ రికార్డు సమం

న్యూఢిల్లీ, జూన్ 9: భారత ప్రధానమంత్రిగా మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఇలా వరసగా రెండు సార్లు పూర్తిస్థాయిలో పదవిలో ఉండి, మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించడం కేవలం భారత్‌లోనే కాదు.. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దేశాల్లోనూ రికార్డే. ఒక అధ్యయనం ప్రకారం.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రజాస్వామ్య ప్రపంచంలో ఇలా వరసగా మూడోసారి గెలుపొంది, ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఏకైక నేత మోదీయే కావడం విశేషం. గత రెండు పర్యాయాలతో పాటు మూడోసారి కూడా స్థిరమైన ఓటు శాతంతో ఎన్నికల్లో గెలిచిన నాయకులు మరెవ్వరూ లేకపోవడం గమనార్హం. భారత దేశ ప్రజలు తొలి ప్రధాని నెహ్రూపై అచంచెల విశ్వాసం చూపారు. ఆయన్ను వరసగా మూడు సార్లు గెలిపించారు. వరసగా 1952, 1957, 1962 ఎన్నికల్లో నెహ్రూ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. ఆ తర్వాత మరే ప్రధానీ ఈ ఘనత సాధించలేదు. తాజాగా నరేంద్ర మోదీ.. ఆ రికార్డును సమం చేశారు.

ఆరెస్సెస్ నుంచి బీజేపీలోకి..

ఆరెస్సెస్, ఆ తర్వాత 1985 నుంచి బీజేపీతో రాజకీయ ప్రయాణం ప్రారంభించిన మోదీ.. అంచలంచెలుగా ఎదిగారు. 2001లో తొలిసారి గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన మోదీ.. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. 2012 వరకు తన నేతృత్వంలో గుజరాత్‌లో నాలుగుసార్లు బీజేపీ ప్రభుత్వాలను గద్దెనెక్కించారు. 2014లో ప్రధాని అభ్యర్థిగా బరిలో దిగి.. బీజేపీకి ఘన విజయాన్ని సాధించి పెట్టారు. 2019లో, తాజా ఎన్నికల్లో కూటమిని విజయతీరాలకు చేర్చి హ్యాట్రిక్ కొట్టారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా మూడో విడత పాలనలో తనదైన కార్యాచరణతో దూసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు.

● 2014 ఎన్నికల్లో మోదీ జాతీయ స్థాయిలో కమలం పార్టీకి సంపూర్ణ మెజారిటీ సాధించిపెట్టారు. 1984 తర్వాత ఆ ఘనత సాధించిన తొలి ప్రధానిగా గుర్తింపు పొందారు. 2014లో టైమ్ మేగజీన్ పాఠకుల పోల్‌లో 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా నిలిచారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే జమ్మూకశ్మీర్‌లో 'ఆర్టికల్ 370'ని రద్దు చేశారు. సీఏఏ, ట్రిపుల్ తలాక్ రద్దు, కొవిడ్ వ్యాక్సిన్ల పంపిణీ, అయోధ్యలో రామాలయ నిర్మాణం, కొత్త పార్లమెంటు భవనం, మహిళా రిజర్వేషన్లకు ఆమోదం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి.



హ్యాట్రిక్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

మార్మోగింది. వేదిక ఎదుట ఆసీనులై ఉన్న వేలాది మందిని ఉద్దేశించి మోదీ గౌరవ వందనం చేసి ఆ తర్వాత ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం 71 మంది మంత్రులు కూడా ప్రమాణం చేశారు. వారితో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. వీరిలో 60 మంది బీజేపీకి చెందినవారు కాగా 11 మంది ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు చెందిన వారు. తెలంగాణ నుంచి బీజేపీ ఎంపీలు కిషన్‌రెడ్డి క్యాబినెట్ మంత్రిగా, బండి సంజయ్ సహాయమంత్రిగా, ఆంధ్రప్రదేశ్ నుంచి తెలుగుదేశం ఎంపీలు కింజరాపు రామ్మోహన్ నాయుడు కేబినెట్ మంత్రిగా, పెమ్మసాని చంద్రశేఖర్ సహాయమంత్రిగా, బీజేపీ ఎంపీ శ్రీనివాస వర్మ సహాయమంత్రిగా ప్రమాణం చేశారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన అయిదుగురికి మోదీ మూడో మంత్రివర్గంలో స్థానం దక్కినట్లయింది.

30 మంది క్యాబినెట్ మంత్రులు

మోదీ కొత్త మంత్రివర్గంలో 30మంది క్యాబినెట్ మంత్రులు, అయిదుగురు స్వతంత్ర హోదాలో సహాయమంత్రులు, 36 మంది సహాయమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మోదీతో కలిపి కేంద్ర మంత్రివర్గంలో మొత్తం 72 మందికి స్థానం లభించినట్లయ్యింది. కేరళ నుంచి ఎన్నికైన ఏకైక బీజేపీ ఎంపీ, సినీ నటుడు సురేశ్‌గోపీతో పాటు పార్టీలో నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న అదే రాష్ట్రానికి చెందిన క్రైస్తవ నేత కురియన్‌కు పార్లమెంటులో సభ్యత్వం లేనప్పటికీ మంత్రిపదవి ఇచ్చారు. పంజాబ్‌లోని లూధియానా నుంచి ఇటీవలి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయినప్పటికీ రవీందర్ సింగ్ బిట్టూకు మంత్రి వర్గంలో స్థానం కల్పించారు.

వీరికి మళ్లీ అవకాశం

మోదీ గత మంత్రివర్గంలో మంత్రులుగా ఉన్న పలువురికి ఈసారి కూడా పదవి లభించింది. వారిలో బీజేపీకి చెందిన రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా, జయశంకర్, నిర్మలా సీతారామన్, హర్దీప్ సింగ్‌పూరి, పీయూష్ గోయెల్, నితిన్ గడ్కరీ, మన్సుఖ్ మాండవీయ, అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషి, గజేంద్రసింగ్ షెఖావత్, భూపేంద్ర యాదవ్, జ్యోతిరాదిత్య సింధియా, కిషన్‌రెడ్డి, గిరిరాజ్‌సింగ్, అన్నపూర్ణాదేవి, కిరెన్ రిజెజు, అర్జున్ రాం మేఘ్వాల్, శోభా కరంద్లాజే, నిత్యానందరాయ్, జితేంద్ర సింగ్, రావు ఇంద్రజిత్ సింగ్, ఎల్.మురుగన్, వీరేంద్రకుమార్, కిషన్ పాల్ గుజ్జర్, ఎస్పీ సింగ్ బఘేల్ ఉన్నారు. వీరితోపాటు అనుప్రియ పటేల్ (అప్నాదళ్), రాందాస్ అథావలే (రిపబ్లికన్ పార్టీ) తదితర మిత్రపక్షాల నేతలకు మళ్లీ మంత్రివర్గంలో అవకాశం లభించింది.

ఏడుగురు మాజీ సీఎంలకు చోటు

మోదీ కొత్త మంత్రివర్గంలో ఏడుగురు మాజీ సీఎంలకు చోటు దొరికింది. వారిలో శివరాజ్ సింగ్ చౌహాన్ (మధ్యప్రదేశ్), మనోహర్ లాల్ ఖట్టర్ (హరియాణా), సర్బానంద సోనోవాల్ (అస్సాం), కుమారస్వామి (కర్ణాటక), జితన్‌రాంమాంఝీ (బిహార్), రాజ్‌నాథ్‌సింగ్ (యూపీ) ఉన్నారు. ప్రధాని మోదీ సైతం గతంలో గుజరాత్ సీఎంగా పని చేశారు కాబట్టి, ఆయనను కూడా కలుపుకొంటే మొత్తం ఏడుగురు మాజీ సీఎంలకు చోటు లభించినట్లయ్యింది.

యూపీ, బిహార్‌లకు అత్యధికం

ఉత్తర ప్రదేశ్‌లో బీజేపీ ఈసారి దెబ్బతిన్నప్పటికీ ఆ రాష్ట్రానికి 9 మంత్రిపదవులు కేటాయించడం గమనార్హం. బిహార్‌కు కూడా 8 పదవులు కేటాయించారు. మహారాష్ట్రకు 6, గుజరాత్‌కు 5, మధ్యప్రదేశ్‌కు 5, కర్ణాటకకు 5, రాజస్థాన్‌కు 5, ఒడిశాకు 2, ఏపీకి 3, తెలంగాణకు 2 మంత్రి పదవులు ఇచ్చారు. సామాజిక వర్గాల ప్రకారం చూస్తే 27 మంది బీసీలకు, 10 మంది ఎస్సీలకు, ఐదుగురు ఎస్టీలకు, ఐదుగురు మైనారిటీలకు అవకాశం లభించింది. ఏడుగురు మహిళలకు చోటు దొరికింది. మోదీ మంత్రివర్గంలో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు తొలినుంచి విధేయులుగా ఉన్నవారికి ప్రాధాన్యత ఇచ్చారు. బీజేపీలోకి వలస వచ్చిన వారిని మంత్రివర్గంలో చేర్చుకోలేదు.

33 మందికి తొలిసారిగా అవకాశం

కొత్త కేబినెట్‌లో 33 మందికి తొలిసారిగా స్థానం లభించింది. కేంద్ర మంత్రులు అవ్వడం వీరికి ఇదే తొలిసారి. వీరిలో శివరాజ్ చౌహాన్, మనోహర్ ఖట్టర్, హెచ్‌డీ కుమారస్వామి, లలన్ సింగ్, రామ్‌నాథ్ ఠాకూర్, జయంత చౌదరి, చిరాగ్ పాస్వాన్, సురేష్ గోపీ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, శ్రీనివాస వర్మ తదితరులు ఉన్నారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతితో కేంద్ర మంత్రివర్గం



చంద్రబాబు శుభాకాంక్షలు

అమరావతి, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన మోదీకి, మంత్రులకు ఏపీ ప్రజల తరుపున టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శుభాకాంక్షలు తెలిపారు. వికసిత్ భారత్ దార్శనికతకు అంకితమైన మోదీ తన పదవీ కాలాన్ని సంపూర్ణంగా, విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. దేశాభివృద్ధికి, శ్రేయస్సుకు, కొత్త శకానికి ఎన్డీయే ప్రభుత్వం నాంది పలుకుతుందన్నారు. కాగా, ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు, బిహార్ సీఎం నితీశ్ కుమార్ పక్కపక్కనే కూర్చున్నారు. అదే వరుసలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉన్నారు. విపక్షం నుంచి ఖర్గే ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

గత మంత్రివర్గంలోని 37 మందికి దక్కని చాన్స్

మోదీ గత ప్రభుత్వంలో మంత్రులు, సహాయ మంత్రులుగా పని చేసిన 37 మందికి నూతన మంత్రివర్గంలో చోటు దక్కలేదు. వీరిలో స్మృతీ ఇరానీ, అనురాగ్ ఠాకూర్, నారాయణ్ రాణే, పురుషోత్తమ్ రుపాలా, అర్జున్ ముండా, ఆర్కే సింగ్, వీకే సింగ్ తదితర ప్రముఖులు ఉన్నారు. గత క్యాబినెట్‌లో మంత్రులుగా పని చేసిన వారిలో 18 మంది ఈసారి ఎన్నికల్లో ఓడిపోయారు.

హుందాగా, అణకువగా ఉండండి

పార్టీలకతీతంగా తోటి సభ్యులను గౌరవించండి

▸▸ నూతన కేబినెట్‌కు ప్రధాని మోదీ సూచనలు

న్యూఢిల్లీ, జూన్ 9: మంత్రులంతా ప్రజలకు నచ్చేలా అణకువగా, హుందాగా ఉండాలని, విధి నిర్వహణలో అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని కేంద్ర నూతన మంత్రి వర్గానికి ప్రధాని మోదీ సూచించారు. వికసిత్ భారత్ లక్ష్యం నెరవేరేందుకు మంత్రి వర్గమంతా కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్న సభ్యులకు భారత ప్రధానిగా మూడో సారి ప్రమాణ స్వీకారం చేసే ముందు నరేంద్ర మోదీ రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం సాయంత్రం తేనేటి విందు ఇచ్చారు. 2014లో తొలిసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మోదీ ఈ తేనేటి విందు సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. పార్టీలకతీతంగా పార్లమెంట్ సభ్యులు అందరికీ మంత్రులు సముచిత గౌరవం ఇవ్వాలని మోదీ ఈ సందర్భంగా ఎంపీలకు స్పష్టం చేశారు. వీలైనంత త్వరగా వంద రోజుల కార్యాచరణ సిద్ధం చేసుకుని దానికి అనుగుణంగా పని చేసేందుకు మంత్రులంతా సిద్ధం కావాలని కోరారు. మరోవైపు, వరుసగా మూడో సారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టే ముందు మహాత్మాగాంధీ, బీజేపీ నేత అటల్ బిహారీ వాజపేయికి మోదీ ఆదివారం నివాళులర్పించారు. ఆ తర్వాత ఇండియా గేట్ వద్ద జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి నివాళులర్పించారు.



సహాయ మంత్రి పదవి మాకొద్దు

మంత్రివర్గ కూర్పులో భాగంగా బీజేపీ నాయకత్వం తమకు కేటాయించిన కేంద్ర సహాయ మంత్రి(ఇండిపెండెంట్ చార్జ్) పదవిని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(అజిత్‌పవార్) తిరస్కరించింది. గతంలో కేంద్ర మంత్రిగా పని చేసిన తనకు సహాయ మంత్రి ఇవ్వడం పట్ల ఎన్సీపీ నేత ప్రఫుల్ పటేల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది తన స్థాయిని తగ్గించడమేనని ఎన్సీపీ అధిష్ఠానానికి స్పష్టం చేశారు.

తరలివచ్చిన పారిశ్రామిక వేత్తలు, సినీ ప్రముఖులు

మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి పారిశ్రామికవేత్తలు, సినీ ప్రముఖులు తరలివచ్చారు. పారిశ్రామిక వేత్తలు గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీ, సినీ నటులు రజనీకాంత్, షారుఖ్ ఖాన్, అక్షయ్ కుమార్, అనిల్ కపూర్, అనుపమ్ ఖేర్, రవీనా టాండన్, బాలీవుడ్ దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు జేఎన్‌యూ విద్యార్థి సంఘం మాజీ నేత షీలా రషీద్ కూడా ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ట్రాన్స్‌జెండర్ వర్గానికి చెందిన పలువురు ప్రముఖులు, పారిశుధ్య కార్మికులు, కొత్త పార్లమెంటు భవన నిర్మాణ కార్మికులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధాని ప్రమాణ స్వీకారోత్సవానికి ట్రాన్స్‌జెండర్లు హాజరు కావడం ఇదే తొలిసారి.

బీజేపీ కొత్త సారథి ఎవరు?

▸▸ క్యాబినెట్‌లోకి పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా

న్యూఢిల్లీ, జూన్ 9: కేంద్ర మంత్రివర్గం ఏర్పాటు నేపథ్యంలో బీజేపీలో సంస్థాగతంగా మార్పులు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇంతకాలం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డాను క్యాబినెట్‌లోకి తీసుకోవటంతో ఆయన స్థానంలో ఎవరికి పార్టీ సారథ్య బాధ్యతలు అప్పగిస్తారన్నది ఆసక్తిదాయకంగా మారింది. మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, హరియాణా మాజీ సీఎం ఖట్టర్‌లలో ఒకరిని పార్టీ అధ్యక్షుడిగా నియమించవచ్చని ఊహాగానాలు వెలువడినప్పటికీ.. వారిద్దరిని కూడా కేంద్ర క్యాబినెట్‌లోకి తీసుకోవటంతో వాటికి తెరపడింది. దీంతో బీజేపీ కొత్త సారథి ఎవరన్న చర్చ కొనసాగుతోంది. మరోవైపు, ఒడిశాలో అనూహ్యంగా అధికారంలోకి వచ్చిన బీజేపీ అక్కడ ఎవరిని ముఖ్యమంత్రిగా నియమిస్తుందన్న అంశం కూడా కొంతకాలంగా హాట్‌టాపిక్‌గా మారింది. ధర్మేంద్ర ప్రధాన్‌కు ఆ అవకాశం ఉందని బీజేపీ వర్గాలు పేర్కొన్నప్పటికీ.. ఆయనకు కూడా మోదీ టీంలో స్థానం లభించటంతో ఒడిశా సీఎం పదవిపై సస్పెన్స్ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో సీనియర్ బీజేపీ నేత సురేశ్ పుజారీ పేరు తెరపైకి వచ్చింది. సురేశ్ పుజారీ 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా ఎన్నికయ్యారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయనకు ఢిల్లీ నుంచి పిలుపు రావటంతో సీఎం పదవి పుజారీనే వరించనుందని పలువురు భావిస్తున్నారు. ఈ నెల 11న ఒడిశా శాసనసభాపక్ష సమావేశం జరగనుంది. దీంట్లో సీఎం ఎవరనేది తేలనుంది. కేంద్ర మంత్రివర్గంలో మళ్లీ అవకాశం లభించిన పలువురు మంత్రుల శాఖలు మారుతాయన్న అంచనాలు కూడా ఉన్నాయి.



పలు దేశాల అధినేతలు

మోదీ ప్రమాణ స్వీకార వేడుకకు పొరుగు దేశాలైన శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు, నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహల్ ప్రచండ, మారిషస్ ప్రధాని ప్రవింద్ కుమార్ జగన్నాథ్, భూటాన్ ప్రధాని షెరింగ్ తోబ్గే, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, సీషెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ అఫీఫ్ విచ్చేశారు.



మోదీ నూతన మంత్రివర్గం ఇదే

కేబినెట్ మంత్రులు

నరేంద్రమోదీ - ప్రధానమంత్రి

1. రాజ్‌నాథ్ సింగ్(బీజేపీ)
2. అమిత్ షా(బీజేపీ)
3. నితిన్ గడ్కరీ(బీజేపీ)
4. జగత్ ప్రకాశ్ నడ్డా(బీజేపీ)
5. శివరాజ్ సింగ్ చౌహాన్(బీజేపీ)
6. నిర్మలా సీతారామన్(బీజేపీ)
7. ఎస్. జయశంకర్(బీజేపీ)
8. మనోహర్ లాల్ ఖట్టర్(బీజేపీ)
9. హెచ్‌డీ కుమార స్వామి(జేడీ-ఎస్)
10. పీయూష్ గోయెల్(బీజేపీ)
11. ధర్మేంద్ర ప్రధాన్(బీజేపీ)
12. జితన్ రాం మాంఝీ(హెచ్‌ఏఎం)
13. రాజీవ్ రంజన్ సింగ్(జనతాదళ్-యు)
14. సర్బానంద సోనోవాల్(బీజేపీ)
15. వీరేంద్ర కుమార్(బీజేపీ)
16. కింజరాపు రామ్మోహన్ నాయుడు(టీడీపీ)
17. ప్రహ్లాద్ జోషి(బీజేపీ)
18. జ్యుయల్ ఒరామ్(బీజేపీ)
19. గిరిరాజ్ సింగ్(బీజేపీ)
20. అశ్వినీ వైష్ణవ్(బీజేపీ)
21. జ్యోతిరాదిత్య సింధియా(బీజేపీ)
22. భూపేంద్ర యాదవ్(బీజేపీ)
23. గజేంద్ర సింగ్ షెఖావత్(బీజేపీ)
24. అన్నపూర్ణా దేవి(బీజేపీ)
25. కిరణ్ రిజిజు(బీజేపీ)
26. హర్దీప్ సింగ్ పురి(బీజేపీ)
27. మన్సుఖ్ మాండవీయ(బీజేపీ)
28. జి. కిషన్ రెడ్డి(బీజేపీ)
29. చిరాగ్ పశ్వాన్(లోక్ జనశక్తి)
30. సీఆర్ పాటిల్(బీజేపీ)

సహాయ మంత్రులు(స్వతంత్ర)

31. రావు ఇంద్రజిత్ సింగ్(బీజేపీ)
32. జితేంద్ర సింగ్(బీజేపీ)
33. అర్జున్ రాం మేఘ్వాల్(బీజేపీ)
34. ప్రతాప్‌రావు గణపత్‌రావు జాదవ్(శివసేన)
35. జయంత్ చౌదరి(రాష్ట్రీయ లోక్ దళ్)

సహాయ మంత్రులు

36. జితిన్ ప్రసాద(బీజేపీ)
37. శ్రీపాద యశో నాయక్(బీజేపీ)
38. పంకజ్ చౌదరి(బీజేపీ)
39. క్రిషన్ పాల్ గుజ్జర్(బీజేపీ)
40. రాందాస్ అథావలే(రిపబ్లిన్ పార్టీ)
41. రాంనాథ్ ఠాకూర్(జేడీ-యు)
42. నిత్యానంద్ రాయ్(బీజేపీ)
43. అనుప్రియ పటేల్(అప్నాదళ్)
44. వి. సోమన్న(బీజేపీ)
45. పెమ్మసాని చంద్రశేఖర్(తెలుగుదేశం)
46. ఎస్.పి. సింగ్ బఘేల్(బీజేపీ)
47. శోభా కరంద్లాజే(బీజేపీ)
48. కీర్తివర్ధన్ సింగ్(బీజేపీ)
49. బీఎల్ వర్మ(బీజేపీ)
50. శంతను ఠాకూర్(బీజేపీ)
51. సురేశ్ గోపి(బీజేపీ)
52. ఎల్. మురుగన్(బీజేపీ)
53. అజయ్ టమ్టా(బీజేపీ)
54. బండి సంజయ్ కుమార్(బీజేపీ)
55. కమ్లేశ్ పశ్వాన్(బీజేపీ)
56. భగీరథ్ చౌదరి(బీజేపీ)
57. సతీష్ చంద్ర దుబే(బీజేపీ)
58. సంజయ్ సేథ్(బీజేపీ)
59. రవ్నీత్ సింగ్ బిట్టూ(బీజేపీ)
60. దుర్గాదాస్ ఉయికే(బీజేపీ)
61. రక్షా నిఖిల్ ఖడ్సే(బీజేపీ)
62. సుకాంత మజుందార్(బీజేపీ)
63. సావిత్రి ఠాకూర్(బీజేపీ)
64. తోకన్ సాహూ(బీజేపీ)
65. రాజ్ భూషణ్ చౌదరి(బీజేపీ)
66. భూపతిరాజు శ్రీనివాస వర్మ(బీజేపీ)
67. హర్ష్ మల్హోత్రా(బీజేపీ)
68. నీముబెన్ బంభనియా(బీజేపీ)
69. మురళీధర్ మహోల్(బీజేపీ)
70. జార్జి కురియన్(బీజేపీ)
71. పవిత్ర మార్గరిటా(బీజేపీ)

మీ గొంతునవుతా!

నీట్ కుంభకోణంపై మోదీ ప్రభుత్వాన్ని నిలదీస్తా

▸▸ విద్యార్థులకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హామీ

న్యూఢిల్లీ, జూన్ 9: నీట్-2024 రగడ దేశాన్ని కుదిపేస్తోంది. ప్రశ్నపత్రాల లీకేజీలతో విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుకుంటోందని ఫలితాలు విడుదలైనప్పటి నుంచి విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు చేస్తోంది. తాజాగా ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ.. నీట్ కుంభకోణంపై ప్రధాని నరేంద్ర మోదీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు ఎక్కుపెట్టారు. ఈ అంశంపై పార్లమెంటులో విద్యార్థుల గొంతుకగా నిలిచి మోదీ ప్రభుత్వాన్ని నిలదీస్తానని స్పష్టం చేశారు. "నరేంద్ర మోదీ ఇంకా ప్రమాణ స్వీకారం చేయనే లేదు. నీట్ కుంభకోణం వల్ల లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు నాశనమయ్యాయి. ఒకే పరీక్ష కేంద్రంలో ఆరుగురు గరిష్ఠ మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. చాలామందికి సాంకేతికంగా సాధ్యంకాని మార్కులు వచ్చాయి. ఇంత జరిగినా పేపర్ లీకేజీ వార్తలను కేంద్ర ప్రభుత్వం ఖండిస్తూనే ఉంది. దీనిపై చట్టం చేయడం ద్వారా పేపర్ లీకేజీల సమస్యల నుంచి విద్యార్థులను విముక్తులను చేస్తామని మా మేనిఫెస్టోలో హామీ కూడా ఇచ్చాం. ఈ రోజు దేశంలోని విద్యార్థులందరికీ నేను మరోసారి హామీ ఇస్తున్నాను. పార్లమెంటులో నేను మీ గొంతుగా ఉంటాను. మీ భవిష్యత్తును ప్రభావితం చేసే సమస్యలను బలంగా లేవనెత్తుతా" అని మోదీ ప్రమాణ స్వీకారానికి ముందు ఎక్స్(ట్విటర్)లో రాహుల్ ట్వీట్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును బీజేపీ నాశనం చేసిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఆరోపించారు. నీట్-2024 అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ శనివారం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కార్యదర్శి కె సంజయ్‌కు లేఖరాశానని ఆయన చెప్పారు. కాగా, కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు ఇతర పార్టీలు కూడా గొంతు కలిపాయి. నీట్ కుంభకోణంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశాయి. నీట్ వివాదం నేపథ్యంలో.. కేంద్రం ఇప్పటికే నలుగురు సభ్యులతో కూడిన ప్యానెల్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.



పదేళ్ల తర్వాత లోక్‌సభలో విపక్ష నేత

▸▸ కాంగ్రెస్‌కు తగిన సీట్లు రావడంతో దక్కనున్న హోదా!

న్యూఢిల్లీ, జూన్ 9: కీలకమైన 'లోక్‌సభలో ప్రతిపక్ష నేత' స్థానం పదేళ్ల తర్వాత భర్తీ కానుంది. గత రెండుసార్లు కాంగ్రెస్ సహా మరే పార్టీ కనీస సంఖ్యలో సీట్లు సాధించకపోవడంతో ఈ పదవి ఖాళీగా ఉంది. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ 100 స్థానాల్లో నెగ్గడంతో అర్హత సాధించింది. లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్య 543 కాగా.. ఇందులో పది శాతం (54) సీట్లు గెలిచిన పార్టీకి ప్రతిపక్ష నేత పదవిని పొందే అవకాశం ఉంటుంది. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ 44 సీట్లనే సాధించింది. 2019లో 52 స్థానాలతో సరిపెట్టుకుంది. కాగా, రాహుల్ గాంధీ విపక్ష నేతగా ఉండాలని సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా తీర్మానించింది. బీజేపీ విధానాలను ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లిన రాహుల్ ప్రధాని మోదీకి దీటైన నాయకుడిగా ఎదిగారని కాంగ్రెస్ పేర్కొంటోంది. మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష నేత హోదా పరంగానూ ప్రాధాన్యం ఉన్నది. సభలో సీట్లు, పార్లమెంటులో గదుల కేటాయింపు, అధికారిక దస్త్రాలను పొందే అవకాశం, పార్లమెంటరీ కమిటీల ఏర్పాటు, రోజువారీ సభా వ్యవహారాల్లో ఈ పదవి చాలా ముఖ్యం. అన్నిటికి మించి సీబీఐ, సీవీసీ, ఎన్నికల సంఘం, కేంద్ర సమాచార కమిషనర్, ఎన్‌హెచ్‌ఆర్‌సీ వంటి అత్యంత ముఖ్యమైన పదవుల నియామక కమిటీల్లో లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యుడిగా ఉంటారు. ఇక గత లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ లేకుండానే ముగిసింది. ఈసారి మాత్రం ఆ పదవిని చేజిక్కించుకోవాలని ప్రతిపక్ష ఇండియా కూటమి పట్టుదలగా ఉంది.

రాజకీయాలకు పాండ్యన్ బైబై

ఒడిశాలో బీజేడీ ఓటమితో నిర్ణయం

భువనేశ్వర్, జూన్ 9: ఒడిశాలో మాజీ బ్యూరోక్రాట్ వీకే పాండ్యన్ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. నవీన్ పట్నాయక్‌కు సహాయపడే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని, అందుకే 2024 ఎన్నికల్లో పోటీ చేయలేదని తెలిపారు. ఇప్పుడు రాజకీయాల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నానని, ఈ ప్రయాణంలో ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించాలని కోరారు. అలాగే తనకు వ్యతిరేకంగా జరిగిన ప్రచారం బీజేడీ ఓటమిలో పాత్ర పోషించి ఉంటే అందుకు కూడా ప్రజలు, బీజేడీ కార్యకర్తలు తనను క్షమించాలని కోరారు. కాగా, పాండ్యన్‌పై వస్తున్న విమర్శలు దురదృష్టకరమని నవీన్ పట్నాయక్ తన సన్నిహితుడిని వెనకేసుకొచ్చారు. పాండ్యన్ తన వారసుడు కాదని, తన వారసుడిని రాష్ట్ర ప్రజలే నిర్ణయిస్తారని నవీన్ స్పష్టం చేశారు. కాగా, ఎన్నికల్లో పట్నాయక్ ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని పాండ్యన్ గతంలో ప్రకటించారు.

బలమైన ప్రతిపక్షంతోనే ఆరోగ్యకర ప్రజాస్వామ్యం!

వచ్చే ఐదేళ్లు కేంద్రంలో మంచి పాలన: రజినీకాంత్

చెన్నై, జూన్ 9(ఆంధ్రజ్యోతి): పార్లమెంటులో బలమైన ప్రతిపక్షాన్ని ప్రజలు ఎన్నుకొన్నారని, ఇది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి సంకేతమని తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం ఢిల్లీకి బయలుదేరిన ఆయన చెన్నై విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడారు. వచ్చే ఐదేళ్లు కేంద్రంలో మంచి పాలన ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న కార్యక్రమానికి తనను ఆహ్వానిస్తే తప్పకుండా హాజరవుతానని రజినీకాంత్ తెలిపారు.

లోకం తీరు



కిషన్‌రెడ్డికి రెండోసారి కిరీటం

కొత్త క్యాబినెట్ మంత్రులు

అమిత్ షా..

బీజేపీలో కీలక నేతగా ఉన్న అమిత్ షా.. గత ప్రభుత్వంలో నంబర్-2గా వ్యవహరించారు. ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడిగా, హోంశాఖ మంత్రిగా ఆర్టికల్ 370 రద్దు, సీఏఏ వంటి కీలక నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. ఏబీవీపీ, బీజేవైఎం కార్యకర్తగా, ఆర్ఎస్ఎస్‌లో స్వయం సేవక్‌గా పని చేసిన అమిత్ షా.. గుజరాత్ రాజకీయాల్లో అప్పట్లో ముఖ్యమంత్రిగా పనిచేసిన మోదీ వెంట నడిచారు. మోదీ ప్రధాని అయ్యాక బీజేపీ జాతీయ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి.. రెండోసారి ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అయ్యారు.

రాజ్‌నాథ్‌సింగ్..

మోదీ కేబినెట్‌లో మరోసారి చోటు దక్కించుకున్న 72 ఏళ్ల రాజ్‌నాథ్‌సింగ్‌ది సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర. 1974లో రాజకీయాల్లో అడుగుపెట్టిన రాజ్‌నాథ్.. ఉత్తర భారతంలో బీజేపీ ఎదుగుదలలో కీలకపాత్ర పోషించారు. గతంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగానూ పనిచేయడంతోపాటు 2003లో వాజపేయి ప్రభుత్వంలోనూ కేంద్రమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2014 నుంచి వరుసగా మూడోసారి మోదీ కేబినెట్‌లో కొనసాగుతున్నారు.

నితిన్ గడ్కరీ..

బీజేపీ మాజీ అధ్యక్షుడిగా, ఆర్ఎస్ఎస్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలున్న గడ్కరీ.. వరుసగా పదేళ్లపాటు రవాణా, హైవేల శాఖ మంత్రిగా పని చేసి 'హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరు పొందారు. దేశ వ్యాప్తంగా 90 వేల కిలోమీటర్ల నేషనల్ హైవేలు, 30 వేల కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు నిర్మింపజేశారు. కాలం కలిసివస్తే ప్రధానమంత్రి అవుతారన్న ప్రచారం జరిగిన గడ్కరీ.. నాగ్‌పూర్ నుంచి వరుసగా మూడోసారి ఎంపీగా గెలిచారు.

జేపీ నడ్డా..

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా వరుసగా నాలుగేళ్లపాటు కొనసాగిన జేపీ నడ్డా తిరిగి కేంద్ర మంత్రివర్గంలోకి అడుగుపెట్టారు. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన నడ్డా గతంలో 2014 నుంచి 2019 వరకు కేంద్ర మంత్రిగా వ్యవహరించారు. బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న నడ్డా.. 2020లో నాటి అధ్యక్షుడు అమిత్ షా కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో అధ్యక్షుడిగా ప్రమోట్ అయ్యారు. మోదీ, అమిత్ షాలకు నడ్డా అత్యంత సన్నిహితుడు.

శివరాజ్‌సింగ్ చౌహాన్..

మధ్యప్రదేశ్ సీఎంగా నాలుగు సార్లు పనిచేసిన శివరాజ్ చౌహాన్.. తొలిసారి కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. బలహీనవర్గాలకు ఆప్తుడిగా మధ్యప్రదేశ్ ప్రజలు 'మామా' పిలుచుకునే శివరాజ్‌సింగ్ 13వ ఏట ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి సీఎం అయ్యారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తన సారథ్యంలో బీజేపీ గెలిచినా శివరాజ్‌కు సీఎం పదవి ఇవ్వకుండా పక్కన పెట్టిన పార్టీ నాయకత్వం.. తాజాగా ఆయనను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంది.

నిర్మలా సీతారామన్..

స్వతంత్ర భారతదేశంలో పూర్తిస్థాయి ఆర్థికమంత్రిగా పనిచేసిన మహిళగా గుర్తింపు పొందిన నిర్మలా సీతారామన్.. వరుసగా మూడోసారి కేంద్ర మంత్రి పదవి చేపట్టారు. మదురైలో జన్మించిన నిర్మల రాజకీయాల్లోకి రాక ముందు బ్రిటన్‌లో కార్పొరేట్ సంస్థల్లో పనిచేశారు. 2008లో బీజేపీలో చేరారు. 2017లో రక్షణమంత్రిగా మోదీ కేబినెట్‌లో చేరారు. 2019 నుంచి ఆర్థికమంత్రిగా ఉన్నారు.

ఎస్.జైశంకర్..

దౌత్యవేత్త నుంచి రాజకీయవేత్తగా మారిన ఎస్.జైశంకర్.. పలు అంతర్జాతీయ వేదికల్లో భారత విదేశాంగ విధానాలను సమర్థంగా వినిపించడం ద్వారా గుర్తింపు పొందారు. గుజరాత్‌కు చెందిన జైశంకర్.. 2015 నుంచి 2018 వరకు మోదీ తొలి ప్రభుత్వ హయాంలో విదేశాంగ కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం మోదీ ఆయనను రాజ్యసభ సభ్యుడిని చేసి గత ప్రభుత్వంలో విదేశీ వ్యవహారాల మంత్రిని చేశారు.

మనోహర్‌లాల్ ఖట్టర్..

70 ఏళ్ల మనోహర్‌లాల్ ఖట్టర్ ఎంపీగా ఎన్నికైన తొలిసారే కేంద్ర మంత్రి అయ్యారు. అంతకుముందు 2014లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై హరియాణ ముఖ్యమంత్రి అయ్యారు.

హెచ్‌డీ కుమారస్వామి..

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, జేడీఎస్ నేత కుమారస్వామి.. బీజేపీతో చేతులు కలపడం ద్వారా అటు సంక్షోభంలో ఉన్న తన పార్టీని కాపాడుకోవడంతోపాటు కేంద్ర మంత్రి పదవిని దక్కించుకున్నారు. మాజీ ప్రధాని దేవెగౌడ కుమారుడైన కుమారస్వామి.. గతంలో రెండుసార్లు కర్ణాటక ముఖ్యమంత్రిగా సంకీర్ణ ప్రభుత్వాలకు సారథ్యం వహించారు.

పీయూష్ గోయెల్

59 ఏళ్ల పీయూష్ గోయెల్ వరుసగా మూడోసారి కేంద్ర మంత్రి పదవి చేపట్టినా.. లోక్‌సభకు ఎన్నికవడం మాత్రం ఇదే తొలిసారి. ముంబై నార్త్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన గోయెల్.. గతంలో రాజ్యసభ సభ్యుడిగా ఉంటూ మంత్రి అయ్యారు. గత ప్రభుత్వంలో వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రిగా కీలకంగా వ్యవహరించారు.

ధర్మేంద్ర ప్రధాన్..

సుదీర్ఘకాలం పెట్రోలియం శాఖ మంత్రిగా పనిచేసిన ఒడిసా నేత ధర్మేంద్ర ప్రధాన్ వరుసగా మూడోసారి కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఒడిసాలో బీజేపీకి కీలక నేతగా ఉన్న ప్రధాన్.. 15 ఏళ్ల తరువాత లోక్‌సభకు ఎన్నికయ్యారు.

జీతన్‌రాం మాంఝీ..

బిహార్‌కు చెందిన దళిత నేత, హిందూస్థాన్ ఆవమ్ మోర్చా అధ్యక్షుడు జీతన్‌రాం మాంఝీ సుమారు 80 ఏళ్ల వయసులో తొలిసారి లోక్‌సభకు ఎన్నికై కేంద్ర మంత్రి అయ్యారు. గతంలో జేడీయూలో ఉన్న మాంఝీ 2014లో బిహార్ సీఎంగా నియమితులై.. 2015 వరకు పనిచేశారు.

రాజీవ్‌రంజన్‌సింగ్..

బిహార్ సీఎం, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్‌కుమార్‌కు సన్నిహితుడైన రాజీవ్‌రంజన్‌సింగ్ అలియాస్ లలన్‌సింగ్ మూడుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2022లో జేడీయూలోను తిరిగి ఎన్‌డీఏలో చేరేలా ఒప్పించిన నేతగా లలన్‌సింగ్‌ను చెబుతుంటారు.

సర్బానంద సోనోవాల్..

వరుసగా మూడోసారి కేంద్ర మంత్రి పదవి చేపట్టారు. గతంలో అసోం సీఎంగా పనిచేసిన సోనోవాల్.. విద్యార్థి రాజకీయాల నుంచే ఫైర్‌బ్రాండ్ నేతగా పేరుపొందారు. మోదీ 2.0 ప్రభుత్వంలో తొలుత సహాయ మంత్రిగా పనిచేసి.. 2021లో కేబినెట్ మంత్రిగా ప్రమోషన్ పొందారు.

వీరేంద్రకుమార్..

ఎనిమిదోసారి ఎంపీగా ఎన్నికైన మధ్యప్రదేశ్‌కు చెందిన దళిత నేత, 70 ఏళ్ల వీరేంద్ర మరోసారి కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.. బాల్యంలో తన తండ్రితో కలిసి సైకిల్ పంక్చర్ షాపులో పనిచేసేవారు. కేంద్ర మంత్రి అయ్యాక కూడా తన మూలాలు మరువని నేతగా ఆయనకు పేరుంది.

ప్రహ్లాద్ జోషి..

ఆర్ఎస్ఎస్‌లో కీలక వ్యక్తిగా, మోదీ, అమిత్‌షాలకు సన్నిహితుడిగా కర్ణాటకకు చెందిన ప్రహ్లాద్ జోషికి పేరుంది. గత ప్రభుత్వంలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగా సమర్థంగా పనిచేసిన గుర్తింపు ఉంది.

జ్యుయల్ ఓరమ్..

ఒడిసాకు చెందిన గిరిజన నేత. ఆరోసారి ఎంపీగా గెలిచారు. 2014లో మోదీ ప్రభుత్వంలో గిరిజన వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. మోదీ 2.0లో మంత్రిగా అవకాశం దక్కకపోయినా.. తాజాగా ఒడిసాలో బీజేపీ ఘనవిజయంతో ఓరమ్‌కు మళ్లీ కేంద్రం నుంచి పిలుపొచ్చింది.

గిరిరాజ్‌సింగ్..

హిందుత్వవాదిగా, వివాదాస్పద వ్యాఖ్యలకు కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకొనే గిరిరాజ్ సింగ్ వరుసగా రెండోసార కేబినెట్ బెర్తు దక్కించుకున్నారు. గతంలో ఆయన బిహార్ రాష్ట్ర మంత్రిగా పనిచేశారు.

అశ్వినీ వైష్ణవ్..

ఉన్నతాధికారి నుంచి రాజకీయ నాయకుడిగా మారిన అశ్వినీ వైష్ణవ్ మరోసారి ప్రధాని మోదీ కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. ఒడిసాకు చెందిన మాజీ ఐఏఎస్.. 20121లో తొలిసారి మోదీ కేబినెట్‌లో చేరి రైల్వేలు, కమ్యూనికేషన్లు వంటి కీలకశాఖలు నిర్వహించారు.

జ్యోతిరాదిత్య సింధియా..

కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరి 2020లో పౌరవిమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన జ్యోతిరాదిత్య సింధియా మరోసారి కేంద్ర మంత్రి అయ్యారు. మధ్యప్రదేశ్‌లోని గుణ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచారు.

భూపేంద్రయాదవ్..

పార్టీ వ్యూహకమిటీలో సభ్యుడిగా వ్యవహరించారు. పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు పరిశీలకుడిగా వ్యవహరించి బీజేపీని గెలుపు బాటలో నడిపించారు. 2021లో తొలిసారిగా, తాజాగా మరోసారి కేంద్ర మంత్రి అయ్యారు.

గజేంద్రసింగ్ షెకావత్

2014లో రాజస్థాన్ సీఎం అశోక్ గహ్లోత్ కుమారుడిపై ఎంపీగా గెలుపొంది మోదీ ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టారు. అనంతరం 2019లో, తాజాగా కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు.

అన్నపూర్ణాదేవి..

ఝార్ఖండ్‌లో ఓబీసీ వర్గానికి చెందిన ఒకప్పటి ఆర్జేడీ నేత రమేశ్‌యాదవ్ భార్య అయిన అన్నపూర్ణాదేవి.. తన భర్త మరణంతో 1998లో అనూహ్యంగా రాజకీయాల్లోకి వచ్చారు. అనంతరం బీజేపీలో చేరి ఎంపీగా గెలుపొందారు. 2021లో ఆమెకు మోదీ కేబినెట్‌లో చోటు కల్పించారు. ఇప్పుడు మరోసారి అవకాశం ఇచ్చారు.

కిరెన్ రిజిజు..

న్యాయశాస్త్ర విద్యార్థి నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన అరుణాచల్ ప్రదేశ్ నేత. కాంగ్రెస్‌తో రాజకీయ జీవితం ప్రారంభించారు. 2014లో బీజేపీలో చేరి ఎంపీగా గెలుపొందారు. 2014లో న్యాయశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2019లోనూ అదే పదవిలో చేపట్టి 2021లో మంత్రిగా ప్రమోషన్ పొందారు.

హర్‌దీప్‌సింగ్ పురి..

మాజీ ఐఎఫ్ఎస్ అధికారి అయిన 72 ఏళ్ల హర్‌దీప్ సింగ్.. 2019లో సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టి.. తన పనితీరుతో 2021లో కేబినెట్ మంత్రిగా ప్రమోషన్ పొందారు. ఇప్పుడు మరోసారి బెర్తు దక్కించుకున్నారు.

మన్సుక్ మాండవీయ..

ఆరోగ్యశాఖ మంత్రిగా కొవిడ్ సమయంలో సమర్థంగా వ్యవహరించి ప్రధాని మోదీ మన్ననలు పొందారు. రాజ్యసభ సభ్యుడిగా ఉన్న మాండవీయ.. తాజా ఎన్నికల్లో గుజరాత్‌లోని పోరుబందర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

చిరాగ్ పాసవాన్..

ఎల్‌జేపీ వ్యవస్థాపకుడు రాంవిలాస్ పాసవాన్ కుమారుడిగా రాజకీయాల్లోకి వచ్చిన చిరాగ్.. తొలిసారి కేంద్ర మంత్రి అయ్యారు. మోదీకి హనుమంతుడి లాంటివాడిని చెప్పుకొనే చిరాగ్ రెండోసారి లోక్‌సభకుఎన్నికయ్యారు.

సీఆర్ పాటిల్..

గుజరాత్ బీజేపీ అధ్యక్షుడు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో గుజరాత్‌లో పార్టీని విజయపథంలో నడిపించిన వ్యక్తిగా మోదీ కేబినెట్‌లో చోటుదక్కించుకున్నారు.

కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా బండి సంజయ్

- మూడు దశాబ్దాలుగా పార్టీకి సేవలు
- అంకితభావం కలిగిన నేతలకు బీజేపీ పట్టం





హైదరాబాద్/న్యూఢిల్లీ/హైదరాబాద్ సిటీ/బర్కత్‌పుర, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): వారిద్దరూ బీజేపీలో అంకితభావం కలిగిన నేతలు. పార్టీ సిద్ధాంతమే ఊపిరిగా, అధినాయకత్వం ఆదేశాలే శిరోధార్యంగా పని చేస్తూ సమర్థత నిరూపించుకున్న వారిద్దరూ కేంద్ర మంత్రులయ్యారు. ఆ ఇద్దరే... గంగాపురం కిషన్‌రెడ్డి, బండి సంజయ్. సికింద్రాబాద్ నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించిన కిషన్‌రెడ్డికి మరోసారి క్యాబినెట్ హోదా లభించగా, కరీంనగర్ నుంచి వరుసగా రెండోసారి గెలుపొందిన బండి సంజయ్‌కి, సహాయ మంత్రిగా అవకాశం వచ్చింది. ఈ ఇద్దరు కూడా గడచిన మూడు దశాబ్దాలుగా పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తూ వస్తున్నారు. ఇందుకు గుర్తింపుగా వారిని మంత్రి పదవులు వరించాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రానికి సంబంధించి కేంద్ర క్యాబినెట్‌లో ఓసీ, బీసీ సమతుల్యత సాధించినట్లయ్యిందన్న అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

కిషన్‌రెడ్డి సమర్థతకు మరో అవకాశం

ముందునుంచీ ప్రచారం జరుగుతున్నట్లుగానే కిషన్‌రెడ్డికి క్యాబినెట్‌లో ప్రధాని మోదీ మరోసారి అవకాశం ఇచ్చారు. 2019 ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి తొలిసారి ఎంపీగా గెలిచిన కిషన్‌రెడ్డి, మొదట కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. రెండేళ్ల అనంతరం, ప్రమోషన్ పొంది క్యాబినెట్ హోదాతో పర్యాటక, సాంస్కృతికశాఖ, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసి సమర్థత నిరూపించుకున్నారు. ఇటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, అటు కేంద్ర మంత్రిగా చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వహించారు. పార్టీ ఆవిర్భావం నుంచీ ఒక్కో మెట్టు ఎదుగుతూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో కీలక పదవులు నిర్వహించి సత్తా చాటుకున్నారు. ఆరెస్సెస్ నేర్పిన క్రమశిక్షణ, జాతీయవాదం పట్ల ఆకర్షణ దిశగా కిషన్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం కొనసాగింది. బీజేపీ అభ్యున్నతికి రాష్ట్రంలో, జాతీయ స్థాయిలో తనవంతు పాత్ర పోషించారు. అభిమానులంతా కిషనన్న అని పిలుచుకునే కిషన్‌రెడ్డిని మరోసారి కేంద్ర మంత్రి పదవి వరించడంతో పార్టీ కార్యకర్తలు, అభిమానులు సంబురాలు చేసుకున్నారు.

పోరాటయోధుడికి చాన్స్

తెలంగాణలో బీజేపీ అనూహ్యంగా పుంజుకోవడంలో కీలక పాత్ర పోషించిన బండి సంజయ్‌ని కేంద్ర మంత్రి పదవి వరించింది. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని వేధింపులకు గురిచేసినా తట్టుకుని ప్రజా సమస్యలపై పోరాటం చేసిన సంజయ్, జాతీయ నాయకత్వం ప్రశంసలందుకున్నారు. ఏడాది కిందట తనను అనూహ్యంగా రాష్ట్రసారథ్య బాధ్యతల నుంచి తప్పించిన సందర్భంలో సంజయ్, తీవ్ర మనోవేదనకు గురయ్యారు. అయితే, ఎక్కడా పార్టీ నాయకత్వం నిర్ణయాన్ని ప్రశ్నించలేదు. ఇదే సమయంలో, సంజయ్‌ను తప్పించడం వల్ల పార్టీలో అసంతృప్తి వచ్చిన విషయాన్ని జాతీయ నాయకత్వం కొద్దిరోజుల్లోనే గుర్తించింది. పొరపాటు దిద్దుబాటులో భాగంగా ఆయనకు జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి కట్టబెట్టింది. అయినా, పార్టీ క్యాడర్‌లో అసంతృప్తి కొనసాగింది. ఈ సమయంలో, అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పార్టీ జాతీయ నాయకత్వం బీసీ సీఎం నినాదం తెరపైకి తెచ్చింది. ఇది పెద్దగా ఫలితమివ్వలేదు.. పైగా, ఎంపీగా ఉన్న సంజయ్, ఎమ్మెల్యేగా పోటీచేసి కొద్దిపాటి ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఈ నేపథ్యంలో, తాజా ఎంపీ ఎన్నికల్లో మరోసారి కరీంనగర్ నుంచి పోటీ చేసిన సంజయ్ విజయం సాధించారు. కరీంనగర్ నుంచి బీజేపీ తరపున గెలిచిన ఎంపీల్లో సీహెచ్ విద్యాసాగర్‌రావు తర్వాత బండి సంజయ్‌కి కేంద్ర మంత్రిమండలిలో ప్రాతినిధ్యం లభించింది.

తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కృషి: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, జూన్ 9(ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కేంద్ర మంత్రిగా రెండోసారి ప్రమాణ స్వీకారం చేయడానికి ముందు ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో బీజేపీని, మోదీ నాయకత్వాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. సంకల్ప పత్రం పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి వచ్చే ఐదేళ్ల చిత్తశుద్ధితో పనిచేస్తామని చెప్పారు. తెలంగాణలో పదేళ్లలో కేంద్రం రూ.10 లక్షల కోట్లు ఖర్చు చేసిందన్నారు. బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తన గెలుపు కోసం పని చేసిన పదాధికారులు, మోర్చాల అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాజకీయాలు పక్కనపెట్టి.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం

● తెలంగాణ సర్కారుకు పూర్తి సహకారమందిస్తా: కేంద్రమంత్రి బండి సంజయ్

న్యూఢిల్లీ/గణేశ్‌నగర్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితమని, అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఇక రాజకీయాలు పక్కనపెట్టి సమష్టిగా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఆదివారం కేంద్రంలో సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'నాపై నమ్మకం ఉంచి కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించిన ప్రధాని మోదీ, జాతీయ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు. నా మంత్రి పదవి కార్యకర్తల కృషి ఫలితమే. వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించిన కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా.. తెలంగాణ ప్రజలు బీజేపీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతా' అని పేర్కొన్నారు. కాగా, బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ప్రమాణం చేయడంతో కరీంనగర్‌లో బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్ర్కీన్‌లో సంజయ్ ప్రమాణాన్ని పార్టీ నేతలు వీక్షించారు. అనంతరం గీతాభవన్ చౌరస్తాలో కార్యకర్తలు టపాసులు కాల్చారు.

కిషన్‌రెడ్డి ప్రొఫైల్

పేరు: గంగాపురం కిషన్‌రెడ్డి
పుట్టిన తేదీ: 15 జూన్, 1964
తల్లిదండ్రులు: స్వర్గీయ ఆండాళమ్మ, స్వామిరెడ్డి
సతీమణి: కావ్య; పిల్లలు.. వైష్ణవి, తన్మయ్

1977లో జనతాపార్టీ యువమోర్చా నాయకుడిగా కిషన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ప్రారంభం. 1980లో బీజేపీ ఆవిర్భావం నుంచీ పార్టీలో పూర్తిస్థాయి బాధ్యతలు. 1980-81 బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కమిటీ కన్వీనర్. 1982-83 బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి. 1983-84 బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి 1986-1990 ఉమ్మడి ఏపీ బీజేవైఎం అధ్యక్షుడిగా బాధ్యతలు. 1990-92 బీజేవైఎం జాతీయ కార్యదర్శి, దక్షిణ భారత ఇన్‌చార్జి. 1992-94 బీజేవైఎం జాతీయ ఉపాధ్యక్షుడు. 1994-2001 వరుసగా మూడుసార్లు బీజేవైఎం జాతీయ ప్రధాన కార్యదర్శి. 2001-2002 బీజేపీ రాష్ట్ర కోశాధికారి, అధికార ప్రతినిధి, రాష్ట్ర కార్యాలయ ఇన్‌చార్జి. 2002-2004 బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు. 2004-2005 ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి. 2004-2009 హిమాయత్‌నగర్ ఎమ్మెల్యే. 2009-2014 అంబర్‌పేట ఎమ్మెల్యే. 2010-2014 ఉమ్మడి ఏపీ బీజేపీ అధ్యక్షుడు. 2014-18 రెండోసారి అంబర్‌పేట ఎమ్మెల్యే. 2019 సికింద్రాబాద్ ఎంపీగా ఎన్నిక. 2019లో కేంద్ర మంత్రి. 2023 జూలై నుంచి నాలుగోసారి బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు. 2024లో సికింద్రాబాద్ నుంచి మరోసారి ఎంపీగా ఎన్నిక.

బండి సంజయ్ ప్రొఫైల్...

పేరు: బండి సంజయ్ కుమార్
పుట్టిన తేదీ:11-7-1971
తల్లిదండ్రులు: శకుంతల, (కీ.శే. బండి నర్సయ్య)
సతీమణి : బండి అపర్ణ(ఎస్‌బీఐ ఉద్యోగి)
పిల్లలు: సాయి భగీరత్, సాయి సుముఖ్

బాల్యంలోనే ఆర్ఎస్ఎస్‌లో చేరిన సంజయ్.. ఆ తర్వాత ఏబీవీపీ, బీజేవైఎంలో వివిధ బాధ్యతలు చేపట్టారు. బీజేపీ జాతీయ కార్యాలయం, ఢిల్లీలో ఎన్నికల ప్రచార ఇన్‌చార్జిగానూ పనిచేశారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల పార్టీ ఇన్‌చార్జిగానూ బాధ్యతలు నిర్వహించారు. ఎల్‌కే ఆడ్వాణీ చేపట్టిన సురాజ్ రథ యాత్రలో వెహికల్ ఇన్‌చార్జిగా ఉన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థగా ఏర్పడిన తర్వాత 48వ డివిజన్ నుండి రెండు సార్లు బీజేపీ కార్పొరేటర్‌గా గెలుపొందారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించారు. ఓబీసీ వెల్ఫేర్ పార్లమెంట్ కమిటీ మెంబర్‌గా, అర్బన్ డెవలప్‌మెంట్ పార్లమెంట్ కమిటీ మెంబెర్‌గా, టొబాకో బోర్డు మెంబర్‌గా, మైనారిటీ అఫైర్స్ స్టేట్ లెవెల్ కమిటీ మెంబర్‌గా కొనసాగారు. 2020లో ఎయిమ్స్ బీబీనగర్ బోర్డు మెంబెర్‌గా పనిచేశారు. 2020లో బీజేపీ తెలంగాణ పార్టీ అధ్యక్షుడిగా, 2023లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. తాజా ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు.

ఎర్రన్న వారసుడిగా!

తండ్రి అడుగుజాడల్లోనే రామ్మోహన్‌నాయుడు



శ్రీకాకుళం ఎంపీగా హ్యాట్రిక్ విజయం

న్యూఢిల్లీ/శ్రీకాకుళం/గుంటూరు/భీమవరం, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన టీడీపీ యువనేత కింజరాపు రామ్మోహన్‌నాయుడు (37) టీడీపీ సీనియర్ నేతల్లో అగ్రగణ్యుడు, కేంద్ర మాజీ మంత్రి ఎర్రన్నాయుడి కుమారుడు. తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న ఆయన.. అతిచిన్న వయసులో రాజకీయాల్లోకి వచ్చారు. 2013లో శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గమంతా సైకిల్ ర్యాలీ నిర్వహించి తనకంటూ గుర్తింపు సాధించారు. ప్రజాసమస్యలపై స్పందించి పట్టుపెంచుకున్నారు. పార్టీలో అనతికాలంలోనే కీలక నాయకుడిగా ఎదిగారు. పార్టీ అధినేత చంద్రబాబుకు సన్నిహితుడయ్యారు. 2013 అక్టోబరులో ఆంధ్రప్రదేశ్ విభజన అంశంపై ఆయనకు మద్దతుగా ఢిల్లీలో నిరాహార దీక్ష కూడా చేశారు. 2014లో తొలిసారి శ్రీకాకుళం లోక్‌సభ స్థానం నుంచి పోటీచేసి గెలిచారు. అక్కడ వరుసగా మూడు సార్లు విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారు. ఈసారి 3.27 లక్షల భారీ మెజారిటీతో గెలవడం విశేషం. 1987 డిసెంబరు 18న జన్మించిన ఈయన మోదీ క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న అత్యంత పిన్న వయస్కుడు (ఈయనతో పాటు కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రక్ష నిఖిల్ ఖడ్సే 1987 మే 13న పుట్టారు). రామ్మోహన్‌కు భార్య శ్రావ్య, కుమార్తె ఉన్నారు. ఆయన యూఎస్ఏలో పుర్డ్యూ యూనివర్సిటీలో బీ-టెక్ పూర్తి చేశారు. న్యూయార్క్‌లో ఐలాండ్ యూనివర్సిటీలో ఎంబీఏ చదివారు. ఆంగ్లం, హిందీల్లో అనర్గళంగా ప్రసంగించగలరు. తండ్రిలాగే తాను కూడా కేంద్ర మంత్రి అయ్యారు. కాగా.. ఆయన బాబాయి అచ్చెన్నాయుడు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో టెక్కలి నుంచి గెలిచారు. సోదరి, మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని భర్త ఆదిరెడ్డి వాసు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇక రామ్మోహన్ భార్య తండ్రి మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి కూడా అనకాపల్లి జిల్లా మాడుగుల నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

అత్యంత పిన్నవయస్కుడు..

మోదీ క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న వారిలో అత్యంత పిన్నవయస్కుడిగా టీడీపీ నేత, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు (36) నిలిచారు. వరుసగా మూడోసారి ఎంపీగా ఎన్నికైన రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా ప్రమాణం చేశారు. రామ్మోహన్ నాయుడు తర్వాత మోదీ క్యాబినెట్‌లో అత్యంత పిన్నవయస్కురాలిగా మహారాష్ట్ర బీజేపీ నేత రక్ష నిఖిల్ ఖడ్సే(37) నిలిచారు.

ఈ దఫా ఎక్కువ మంది వస్తామని..

గత ఏడాది లోక్‌సభలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు ప్రస్తావించేందుకు కొన్ని నిమిషాల సమయం కావాలని స్పీకర్‌ను కోరారు. అయితే చాలా తక్కువ సమయం ఇవ్వడంతో.. వచ్చే దఫా టీడీపీ నుంచి అధిక ఎంపీలు బంపర్ మెజారిటీతో వస్తారని.. అప్పుడు అడిగినంత సమయం ఇస్తారని ఆయన స్పీకర్‌తో అన్నారు. తాజా లోక్‌సభలో ఎన్డీయేలో బీజేపీ (240) తర్వాత అతి పెద్ద పార్టీ (16) టీడీపీయేనన్న సంగతి తెలిసిందే.

ఇది రాష్ట్ర ప్రజల విజయం: రామ్మోహన్

తనకు కేంద్ర మంత్రి పదవి దక్కడం ఆంధ్ర ప్రజల విజయమని రామ్మోహన్‌నాయుడు అన్నారు. ప్రమాణస్వీకారానికి ముందు ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కేంద్రమంత్రిగా అవకాశం రావడం సంతోషంగా ఉందని, రాష్ట్రానికి మరింత సేవచేసే అవకాశం దక్కిందన్నారు. తన ఉన్నతికి శ్రీకాకుళం ప్రజలే కారణమన్నారు. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

సామాన్య కార్యకర్తకు పట్టం

- అనూహ్యంగా కేంద్ర మంత్రి పదవి దక్కించుకున్న శ్రీనివాసవర్మ



బీజేపీలో సామాన్య కార్యకర్త స్థాయిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన భూపతిరాజు శ్రీనివాస వర్మ నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించడమే అనూహ్యం. అంతే అనూహ్యంగా ఆయనకు కేంద్రమంత్రిగా కూడా అవకాశం దక్కింది. 1967 ఆగస్టు 4న జన్మించిన ఆయనకు.. రొయ్య సాగు, వాణిజ్యంలో 20 ఏళ్లు, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగంలో 30 ఏళ్ల అనుభవం ఉంది. 1991 నుంచి 95 వరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా, 1995 నుంచి 97 వరకు పార్టీ భీమవరం పట్టణ అధ్యక్షుడిగా పనిచేశారు. 2009లో బీజేపీ తరఫున ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. గత ఏడాది వరకు బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. టీడీపీ-జనసేన కూటమి మద్దతుతో నరసాపురం ఎంపీ స్థానం నుంచి 2.76 లక్షల ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఆయన తల్లిదండ్రులు.. సీత, సూర్యనారాయణరాజు. భార్య పేరు వెంకటేశ్వరీదేవి.

ఎన్నో ఏళ్ల శ్రమకు ఫలితం: వర్మ

తనకు కేంద్ర మంత్రి పదవి రాత్రికి రాత్రే రాలేదని, ఇది ఎన్నో ఏళ్ల శ్రమకు దక్కిన ఫలితమని శ్రీనివాస వర్మ తెలిపారు. ఢిల్లీలో ప్రమాణ స్వీకారానికి ముందు ఆయన మాట్లాడారు. గడచిన ఐదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని చెప్పారు. దేశంలో రాష్ట్రంలో రెండుచోట్లా ఎన్డీయే ప్రభుత్వాలే ఉన్నందున అభివృద్ధికి అన్నివిధాలా అనుకూల సమయమని చెప్పారు.

డాక్టర్ నుంచి కేంద్ర మంత్రిగా..

- గుంటూరు ఎంపీగా గెలిచిన తొలిసారే జాక్‌పాట్



మొదటిసారి లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి.. గుంటూరు ఎంపీగా భారీ మెజారిటీతో గెలుపొందిన పెమ్మసాని చంద్రశేఖర్‌కు తొలి దఫాలోనే కేంద్ర మంత్రి పదవి దక్కింది. 1976 మార్చి 7న తెనాలి సమీపంలోని బుర్రిపాలెంలో జన్మించిన ఆయ న.. డాక్టర్‌గా అమెరికాలో స్థిరపడి, వైద్య రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగారు. టీడీపీ ఎన్నారై విభాగంలో పనిచేశారు. జన్మభూమిపై మమకారంతో ప్రజలకు చేయాలనే లక్ష్యంతో రాష్ట్రానికి వచ్చారు. టీడీపీ తరఫున గుంటూరు లోక్‌సభకు మొదటిసారి పోటీచేసి గెలిచారు. లోక్‌సభలో అత్యంత సంపన్నుడైన ఎంపీ (రూ.5,700 కోట్లు) ఈయనే కావడం విశేషం. మోదీ క్యాబినెట్‌లో అనూహ్యంగా సహాయ మంత్రిగా చోటు సంపాదించారు. 1996-98 నడుమ కేంద్రంలో దేవెగౌడ, ఐకే గుజ్రాల్ క్యాబినెట్‌లలో నాటి టీడీపీ బాపట్ల ఎంపీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మంత్రిగా పనిచేశారు. మళ్లీ 28 ఏళ్ల తర్వాత టీడీపీ ఎంపీగా పెమ్మసానికి మంత్రి పదవి దక్కింది. కాగా, మోదీ నూతన కేబినెట్‌లో అందరికంటే సంపన్నుడు చంద్రశేఖరే. ఎన్నికల అఫిడవిట్ ప్రకారం పెమ్మసానికి రూ.5705 కోట్లు విలువైన ఆస్తులు ఉన్నాయి. లోక్‌సభ బరిలో నిలిచిన అభ్యర్థులందరిలో అత్యంత ధనికుడు కూడా ఆయనే. ఇక, రూ484 కోట్ల విలువైన ఆస్తులు కలిగిన జ్యోతిరాధిత్య సింధియా మంత్రివర్గంలో అత్యంత ధనికుల్లో పెమ్మసాని తర్వాతి స్థానంలో ఉన్నారు.


ఫిల్మ్‌సిటీలోని ఇంటి నుంచి రామోజీరావు అంతిమయాత్ర దృశ్యం

అశ్రునయనాలతో..

(మొదటిపేజీ తరువాయి)

నిప్పంటించారు. రామోజీరావు పార్థివదేహాన్ని ఆదివారం ఉదయం ఫిల్మ్‌సిటీలోని కార్పొరేట్ కార్యాలయం నుంచి ఇంటికి తరలించారు. లాంఛనాల అనంతరం ఉదయం 9.30కు పోలీసుల గౌరవవందనంతో అంతిమయాత్ర ప్రారంభమైంది. వేలాది మంది వెంట రాగా రామోజీ గ్రూప్ సంస్థల కార్యాలయాల మీదుగా 10.30 గంటలకు స్మృతివనం వద్దకు చేరుకుంది. ప్రధాన గేటు వద్ద వాహనం నుంచి రామోజీరావు పాడెను కిందకు దించగా.. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నివాళులర్పించారు. స్మృతి వనం లోపలి వరకు పాడెను మోసారు. ఓ దశలో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. అంతిమ సంస్కారాలు పూర్తయ్యే వరకు చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు, వారి కుమారుడు లోకేశ్, కోడలు బ్రహ్మణి అక్కడే ఉన్నారు. కాగా, రామోజీ సంస్థల సిబ్బంది, అభిమానుల జోహార్ రామోజీరావు నినాదాల మధ్యన 11.30కు అంత్యక్రియలు ముగిశాయి. స్మృతివనం వద్ద రామోజీరావు కడచూపు సందర్భంగా భార్య రమాదేవి, పెద్ద కుమారుడు కిరణ్, కోడళ్లు శైలజాకిరణ్, విజయేశ్వరి, మనవరాళ్లు సహరి, బృహతి, దివిజ, కీర్తి సోహన, మనవడు సుజయ్ కన్నీటి పర్యంతమయ్యారు. అంతిమయాత్ర వాహనంలో రామోజీరావు కుటుంబసభ్యులతో పాటు తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఎమ్మెల్యే సుజనాచౌదరి ఉన్నారు. రామోజీరావుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున సీనియర్ ఐఏఎస్ అధికారులు రజత్‌భార్గవ, సిసోడియా, సాయిప్రసాద్‌లు శ్రద్ధాంజలి ఘటించారు. పలు రాష్ట్రాల నుంచి రామోజీ అభిమానులు, ప్రముఖులు కూడా హాజరయ్యారు.

అక్షర యోధుడికి వీడ్కోలు పలికా: చంద్రబాబు

"తెలుగు వెలుగు, అక్షర యోధుడి అంతిమసంస్కార కార్యక్రమాల్లో పాల్గొని.. తెలుగు వారి ఆత్మబంధువు రామోజీరావుకు కడసారి వీడ్కోలు పలికా" అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. తన హృదయం బాధతో నిండిపోయిందని, రామోజీరావు మన మధ్య లేకపోయినా, ఆయన పంచిన స్ఫూర్తి మార్గదర్శిగా మనల్ని ముందుకు నడిపిస్తుందని పేర్కొన్నారు. ఉషా కిరణాల్లాంటి ఆయన కీర్తి అజరామరమై వెలుగుతుందని అన్నారు.



తరలివచ్చిన ప్రముఖులు, ప్రజలు

రామోజీరావుకు నివాళి అర్పించేందుకు రెండో రోజూ సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఫిల్మ్‌సిటీ సమీప గ్రామాల ప్రజలు స్మృతి వనంకు చేరుకున్నారు. అంతిమ సంస్కారాలను వీక్షించేందుకు ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. రామోజీరావు అంతిమ యాత్రలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, నారా లోకేష్ పాల్గొన్నారు. తెలంగాణ మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, బీజేపీ ఎంపీలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీఆర్ఎస్ ఎంపీలు కేఆర్ సురేష్‌రెడ్డి, బడుగుల లింగయ్యయాదవ్, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్‌రావు, మాజీ మంత్రులు మండవ వెంకటేశ్వరరావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మోత్కుపల్లి నర్సింహులు తదితరులు నివాళులర్పించారు. తెలంగాణ ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాసరెడ్డి, టీడీపీ ఏపీ ఎమ్మెల్యేలు రఘురామరాజు, ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని ప్రభాకర్, వెనిగండ్ల రాము, అరిమిల్లి రాధాకృష్ణ, టీడీపీ సీనియర్ నేతలు కొమ్మారెడ్డి పట్టాభి, దేవినేని ఉమా, కాల్వ శ్రీనివాసులు హాజరయ్యారు. మాజీ ఎంపీలు గిరీష్ సంఘీ, నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, జయప్రకాష్ నారాయణ్, రాజకీయ నేతలు దేవేందర్‌గౌడ్, మర్రి శశిధర్‌రెడ్డి, వి.హనుమంతరావు, కనుమూరి బాపిరాజు, తీగల కృష్ణారెడ్డి, సినీ ప్రముఖులు మురళీమోహన్, సురేష్‌బాబు, శ్యాంప్రసాద్‌రెడ్డి, బోయపాటి శ్రీను, బండ్ల గణేష్, వేణు, శ్యాంప్రసాద్‌రెడ్డి, రవిబాబు తదితరులు రామోజీరావుకు నివాళులర్పించారు.

రామోజీ సూచనలు జీవితాంతం పాటిస్తా: లోకేశ్

సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, ప్రభుత్వాలను ప్రశ్నించే స్థాయికి ఎదిగిన వ్యక్తి రామోజీరావు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేశ్ కొనియాడారు. రామోజీరావు సూచనలను తాను జీవితాంతం పాటిస్తానని తెలిపారు.


నివాళులు అర్పిస్తున్న లోకేశ్


రామోజీరావు నివాసం వద్ద మంత్రులు సీతక్క, తుమ్మల, నేతలు వేం నరేందర్‌రెడ్డి, నామా తదితరులు

దార్శనికుడిని కోల్పోయాం.. : కమల్‌హాసన్

రామోజీరావు మృతితో ఓ దార్శనికుడిని, సరికొత్తగా ఆలోచించే వ్యక్తిని కోల్పోయామని ప్రముఖ హీరో కమల్ హాసన్ అన్నారు. భారతీయ మీడియా, సినీ రంగాలకు విశేష సేవలందించిన రామోజీ.. ఫిలింసిటీ వంటి గొప్ప కళాఖండాన్ని అందించారని పేర్కొన్నారు. రామోజీ మృతి భారతీయ సినిమాకు తీరని లోటు అని ట్వీట్ చేశారు. రామోజీరావు దూరదృష్టి ఉన్న స్ఫూర్తిదాయక సారథి అని.. మలయాళ నటుడు మోహన్‌లాల్ కొనియాడారు. ఆయన స్థాపించిన ఫిలింసిటీ సినీ నిర్మాణంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పిందని వివరించారు.

రామోజీరావు మృతి తీరని లోటు

గుంటూరు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలుగుజాతి కీర్తిని విరజిమ్మిన ఆదర్శమూర్తి రామోజీరావు అని కాకతీయ సేవాసమితి డల్లాస్ నిర్వాహకులు కొనియాడారు. రామోజీరావు సంస్మరణ సభను డల్లాస్‌లోని ఫ్రిస్కోలో కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నారైలు మాట్లాడుతూ రామోజీరావు సామాన్య రైతు కుటుంబంలో జన్మించి పట్టుదలతో అనేక సంస్థలను స్థాపించి ఎందరికో ఉపాధి కల్పించి సమాజసేవ చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.


ఫిల్మ్‌సిటీలోని స్మృతి వనం వద్దకు భారీగా తరలివచ్చిన రామోజీరావు అభిమానులు


అధికార లాంఛనాల్లో భాగంగా గాల్లోకి కాల్పులు జరుపుతున్న పోలీసులు


రామోజీరావు చితికి నిప్పంటిస్తున్న కుమారుడు కిరణ్

రాష్ట్ర రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రైబ్యునల్ చైర్‌పర్సన్ నియామకం


బాధ్యతల స్వీకరణ అనంతరం సమావేశమైన రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రైబ్యునల్, రెరా చైర్మన్లు, సభ్యులు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రైబ్యునల్ చైర్‌పర్సన్‌గా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి (రిటైర్డ్), సభ్యులుగా ప్రదీప్ కుమార్‌రెడ్డి పల్లె (అడ్వకేట్, జ్యుడీషియల్ మెంబర్), రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిత్రారామచంద్రన్ (టెక్నికల్, అడ్మినిస్ట్రేటివ్ మెంబర్)ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) చైర్మన్ ఎన్.సత్యనారాయణ, సభ్యులు కె.శ్రీనివాసరావు, జె.లక్ష్మీనారాయణ వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అప్పిలేట్ ట్రైబ్యునల్ చైర్ పర్సన్, సభ్యులతో రెరా చైర్మన్, సభ్యులు సమావేశమై చర్చించారు.

తెలంగాణ సీఎంకు జేడీఎస్ లేఖ

- వాల్మీకి కార్పొరేషన్ నిధులు వెనక్కి ఇవ్వాలని విజ్ఞప్తి

బెంగళూరు, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక మహర్షి వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్‌కు సంబంధించిన నిధులు బెంగళూరు బ్యాంకు ఖాతాల నుంచి హైదరాబాద్‌లోని సహకార బ్యాంకులకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఆ నిధులను వెనక్కి ఇప్పించాలంటూ జేడీఎస్.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాసింది. తమ రాష్ట్రానికి సంబంధించిన నిధులు వెనక్కి ఇవ్వాలని కోరింది. వాల్మీకి కార్పొరేషన్ నిధులు హైదరాబాద్‌లోని ఫస్ట్ ఫైనాన్స్ సహకార బ్యాంకుకు బదిలీ చేసిన విషయాన్ని ఇప్పటికే సిట్ గుర్తించింది. సిట్ అధికారులు సహకార బ్యాంకులోని రూ.45 కోట్ల నగదును జప్తు చేశారు. తాజాగా ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. వాల్మీకి కార్పొరేషన్‌లో రూ.187 కోట్లు రాహుల్‌గాంధీ ఆదేశాలతోనే కర్ణాటక మంత్రి నాగేంద్ర ద్వారా తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల ఖర్చుకు పంపారని జేడీఎస్ ఎక్స్‌లో ఆరోపించింది.

కిషన్‌రెడ్డి, సంజయ్‌లకు పొన్నం శుభాకాంక్షలు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్ర ఎంపీలు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కారు కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా లేకపోవడం వల్ల రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని అభిప్రాయపడ్డారు. సమాఖ్య విధానంలో భాగంగా కేంద్రం నుంచి అన్ని రకాల నిధులు తెచ్చుకోవాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. అందుకే రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రులైన కిషన్‌రెడ్డి, బండి సంజయ్.. రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధికి సంబంధించి నిధులు తెచ్చే విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

ప్రధాని మోదీకి కేటీఆర్, హరీశ్ శుభాకాంక్షలు

ప్రధాని నరేంద్ర మోదీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 'దేశ ప్రధానిగా వరుసగా మూడో సారి ప్రమాణం స్వీకారం చేసిన మోదీజీకి అభినందనలు' అని పేర్కొన్నారు. 'దేశ ప్రజలకు మీరు (మోదీ), ఎన్డీయే ప్రభుత్వంలోని మంత్రివర్గ సహచరులు పూర్తి పదవీకాలమంతా విజయవంతంగా సేవలందించాలని కోరుకుంటున్నా' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. 'కేంద్ర మంత్రులుగా ప్రమాణం చేసిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు శుభాకాంక్షలు.. కేంద్రం నుంచి గణనీయమైన నిధులు తెచ్చి రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరుకుంటున్నా' అని హరీశ్ పేర్కొన్నారు.

వానాకాలానికి అన్నారం సిద్ధం!

- లీకేజీ ఏర్పడిన 4 వెంట్లలో గ్రౌటింగ్ పూర్తి
- మట్టి నమూనాల సేకరణకు ఏర్పాట్లు
- మేడిగడ్డ స్థితి తలెత్తకుండా చర్యలు
- ఇప్పటికిప్పుడు వరదొచ్చినా తట్టుకునేలా!
- నీటిని నిల్వ చేసేందుకు సన్నాహాలు


మట్టి నమూనాలు సేకరించేందుకు గాను సిద్ధం చేస్తున్న బోర్‌వెల్ సామగ్రి

మహదేవపూర్ రూరల్, జూన్ 9: వానాకాలంలో అన్నారం బ్యారేజీలో నీటిని నిల్వ చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు కెమికల్ గ్రౌటింగ్, సిమెంట్ అడ్మిక్చర్ గ్రౌటింగ్ పనులన్నీ ఇప్పటికే పూర్తయ్యాయి. బ్యారేజీ ప్లాట్‌ఫాం మీద ఉన్న ఇసుక తొలగింపు కూడా పూర్తయింది. బ్యారేజీకి దిగువన సీసీ బ్లాకుల పునరుద్ధరణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఎన్‌డీఎస్ఏ సూచించిన పరీక్షలు కొన్ని ఇప్పటికే పూర్తివగా సాయిల్ (మట్టి నమూనా) టెస్టులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వానాకాలం పూర్తయ్యేనాటికి ఎన్‌డీఎస్ఏ అనుమతితో నీటిని నిల్వచేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికిప్పుడు వరద లొచ్చినా తట్టుకునే విధంగా అన్నారం బ్యారేజీ సిద్ధమైనట్లు ఓ అధికారి చెప్పారు. అన్నారం బ్యారేజీలో 28, 38, 35, 44 వెంట్లలో లీకేజీలు ఏర్పడగా వరంగల్‌కు చెందిన ఎన్ఐటీ ప్రొఫెసర్ల బృందం సలహాలతో తాత్కాలికంగా వాటిని అరికట్టారు. అయినప్పటికీ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచన మేరకు అన్నిరకాల గ్రౌటింగ్ పనులను పూర్తి చేశారు. తొలుత లీకేజీ ఏర్పడిన వెంట్లలో కెమికల్ గ్రౌటింగ్ చేసిన అధికారులు ఆ తర్వాత సిమెంట్, వెంటోనేట్ గ్రౌటింగ్ పూర్తిచేశారు. వీటితో పాటు వారం క్రితం ప్రారంభించిన సిమెంట్ అడ్మిక్చర్ గ్రౌటింగ్ పనులు శనివారంతో పూర్తి చేశారు. కెమికల్ గ్రౌటింగ్‌తో లీకేజీలు అదుపులోకి వచ్చే అవకాశం ఉన్నా, సిమెంట్, వెంటోనేట్ గ్రౌటింగ్ వల్ల అక్కడక్కడ ఉన్న ఖాళీ ప్రదేశాలకు గోడకట్టినట్లు ఏర్పడి లీకేజీలను అరికడతాయనే ఉద్దేశంతో ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకు అదనంగా ఈ రెండు రకాల గ్రౌటింగ్ చేపట్టి పూర్తి చేశారు. గ్రౌటింగ్‌తో పాటు బ్యారేజీకి ఎగువన, దిగువన 5వేల మీటర్ల మేర బాతోమెట్రిక్ సర్వే పూర్తిచేసిన అధికారులు ఎన్‌డీఎస్ఏకు సర్వేను నివేదించినట్లు తెలిసింది. బ్యారేజీకి ఎగువన పిల్లర్లకు ముందున్న ప్లాట్‌ఫాంపై పేరుకుపోయిన ఇసుక తొలగింపు పనులు ఇప్పటికే పూర్తి చేసిన స్ట్రక్చర్ ఏరియా, లాంచింగ్ అప్రాన్‌లపై ఉన్న ఇసుక తొలగింపు పనులను సైతం చివరి దశకు వచ్చాయి.

మేడిగడ్డ పరిస్థితి రాకుండా

అన్నారం బ్యారేజీకి దిగువన ఉన్న మేడిగడ్డ బ్యారేజీ పరిస్థితులు అన్నారం బ్యారేజీకి తలెత్తకుండా ఎన్‌డీఎస్ఏ సూచనల ప్రకారం మరో టెస్టుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. లీకేజీ ఎర్పడిన 28 ,38, 35, 44 వెంట్లలో బోర్‌వెల్ ద్వారా 25మీటర్ల మేర డ్రిల్లింగ్ చేసి బ్యారేజీ కింద ఉన్న మట్టి నమూనాలను సేకరించి పరీక్షించనున్నారు. పుణెకు చెందిన సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) నిపుణుల బృందం ఈ పరీక్షలు చేపట్టనున్నారు. ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన మధ్యంతర నివేదికలో ఈ విషయాన్ని పొందుపరిచినట్లు ఓ అధికారి వివరించారు. ఈఆర్‌టీ, జీపీఆర్ టెస్టులతోపాటు సాయిల్ టెస్టుల ద్వారా బ్యారేజీ శాశ్వత రక్షణకు తీసుకోవాల్సిన చర్యలను ఎన్‌డీఎస్ఏ సూచించినట్లు తెలిసింది. ఈ నమూనాలతో సాయిల్ క్లాసిఫికేషన్, సాయిల్ డెన్సిటీ, సాయిల్ తేమ శాతం, అటర్ బర్గ్ లిమిట్స్ పరీక్షలు చేయనున్నారు. సాయిల్ క్లాసిఫికేషన్ ద్వారా బ్యారేజీ కింద ఉన్న మట్టి రకంతో పాటు దాని నాణ్యత, మట్టిలో ఉన్న తేమ శాతాన్ని గుర్తించనున్నారు. అటర్ బర్గ్ లిమిట్స్ టెస్టు ద్వారా బ్యారేజీలో నిల్వ ఉన్న నీరు మట్టిని తాకినప్పుడు నేల స్వభావం ఏమిటనేది తెలుసుకోనున్నారు. ఈ టెస్టుల ఫలితం బ్యారేజీ నిర్మాణానికి ముందుకు చేసిన టెస్టులతో పోల్చి బ్యారేజీ పరిస్థితి ఏమిటనేది సంపూర్ణంగా అనాలసిస్ చేయనున్నారు. సీసీ బ్లాకులు జాపోవడానికి కారణాలను ఈ పరీక్షల ద్వారా తెలుసుకోనున్నారు. మేడిగడ్డలో సీపేజీ సమస్య అధికం కావడం వల్లే పిల్లర్లు కుంగుబాటుకు గురికాగా ఆ సమస్య అన్నారం బ్యారేజీకి తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు సమాచారం. మరోరెండు రోజుల్లో మట్టి నమూనాలు సేకరించేందుకు యంత్రాలు, అందుకు అవసరమైన సిబ్బందిని సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

మేడిగడ్డలో ఒక గేటు కట్

విడి భాగాల తరలింపు పని ప్రారంభం

మహదేవపూర్ రూరల్, జూన్ 9 : మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన 21వ గేటు కత్తిరింపు పని ఎట్టకేలకు పూర్తయినట్టు తెలిసింది. మే 25న ఈ గేటు కటింగ్ పనులను మొదలుపెట్టారు. ఆదివారం అది పూర్తవడంతో.. కత్తిరించిన విడి భాగాలను తరలించే పనులను ప్రారంభించారు. మరోవైపు 20వ గేటు కటింగ్ పనులు కొనసాగుతున్నాయి. 21వ గేటు విడిభాగాలను తొలగించాకే.. 20వ గేటును కత్తిరించే పనులు ముమ్మరం అవుతాయని ఒక అధికారి తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీలో కుంగుబాటుకు గురైన బ్లాక్-7లో గత నెలలో అధికారులు పలు గేట్లను ఎత్తారు. అయితే, కొన్ని కారణాల రీత్యా 20, 21 గేట్లను ఎత్తేందుకు వీలు లేకపోవడంతో వాటిని కట్ చేసి తొలగిస్తున్నారు. మరోవైపు, బ్యారేజీ కింద ఉన్న మట్టితో పాటు ఇతర పరీక్షల నిమిత్తం వచ్చిన సీఎస్ఎంఆర్ఎస్ సభ్యుడు హరిదేవ్ నేతృత్వంలోని ఏడుగురు నిపుణుల బృందం చేపట్టిన పరీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. తాత్కాలిక మరమ్మతుల్లో భాగంగా చేపట్టిన ఇసుక, సిమెంట్ గ్రౌటింగ్, షీట్‌పైల్స్ అమరిక, సీసీ బ్లాకుల రీ అరెంజ్‌మెంట్ పనులు కొనసాగుతున్నాయి.

రాష్ట్ర బీజేపీ పగ్గాలు ఈటలకు?

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం కల్పించినట్లు, వారికి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును విస్తృతంగా పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించనున్నట్లు చెబుతున్నారు. మరోవైపు సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలన్న ప్రతిపాదన బీజేపీ అగ్రనాయకత్వం పరిశీలనలో ఉందని పార్టీ ముఖ్యనేత ఒకరు వెల్లడించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగానే బీసీ సీఎం నినాదాన్ని పార్టీ జాతీయ నాయకత్వం ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. "మేం అధికారంలోకి వస్తే బీసీ నేతను సీఎం చేస్తామని హామీ ఇచ్చాం. అయితే, ఎన్నికల్లో మెజారిటీ సీట్లు దక్కలేదు. అనంతరం జరిగిన ఎంపీ ఎన్నికల్లో బాగా పుంజుకొన్నాం. లక్ష్యానికి అనుగుణంగా ఓట్లు, సీట్లు సాధించాం. ఓవైపు బీఆర్ఎస్ కనమరుగవుతోంది. మరోవైపు అధికార కాంగ్రెస్‌పై వ్యతిరేకత పెరుగుతోంది. ఫలితంగా మమ్మల్ని ప్రత్యామ్నాయంగా ప్రజలు గుర్తించారని మా నాయకత్వం నిర్ధారణకు వచ్చింది. ఇక అధికార పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు అనుగుణంగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కి కేంద్ర మంత్రి పదవులు కట్టబెట్టడం ద్వారా తెలంగాణలో బీజేపీ మరింత క్రియాశీలమవుతుందని పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఇదే సమయంలో బీసీ నేతను రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా నియమించడం వల్ల కేడర్‌లో జోష్ పెరుగుతుందని మా నాయకత్వం భావిస్తోంది" అని ఆ నేత వివరించారు.

డీకే అరుణకు కీలక పదవి !

మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా విజయం సాధించిన డీకే అరుణకు త్వరలో కీలక పదవి ఇవ్వబోతున్నారని ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం ఆమె.. పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కూడా కొనసాగుతున్నారు. కేంద్ర కేబినెట్‌లో డీకే అరుణకు పదవి లభించవచ్చని విస్తృత ప్రచారం జరిగింది. అయితే, వివిధ సమీకరణాల రీత్యా ఆమెకు పదవి లభించలేదని, అగ్రనాయకత్వం మరో కీలక పదవి కట్టబెట్టబోతోందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

హెచ్‌ఎండీఏ అనుమతులన్నీ ఆన్‌లైన్‌లోనే..!

- ఎన్ని అంతస్తుల భవనమైనా, లేఅవుట్ అయినా సరే
- టీజీ బీపాస్‌లో భారీగా మార్పులు
- ఆఫ్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణకు స్వస్తి
- డీపీఎంఎస్ విధానానికి ముగింపు
- అనుమతుల జారీలో పెరగనున్న వేగం

హైదరాబాద్ సిటీ, జూన్9 (ఆంధ్రజ్యోతి): బహుళ అంతస్తుల భవనాలు, గోడౌన్లు, పెట్రోల్ బంక్‌లు, గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణం, లేఅవుట్ ఏర్పాటు.. వీటిల్లో దేనికైనాసరే హెచ్‌ఎండీఏ ఇకపై ఆన్‌లైన్‌లోనే అనుమతులు జారీ చేయనుంది. కొన్ని అనుమతులు ఆన్‌లైన్‌లో మరికొన్ని అనుమతులు ఆఫ్‌లైన్‌లో జారీ చేసే గత విధానానికి పూర్తిగా స్వస్తి పలికింది. భవన నిర్మాణ, లేఅవుట్ తదితర అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకునే తెలంగాణ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికెట్ సిస్టమ్ (టీజీబీపాస్)లో ఇందుకోసం భారీగా మార్పులు చేసింది. టీజీబీపాస్(గతంలో టీఎస్‌బీపాస్)లోని సాంకేతిక సమస్యలను అడ్డం పెట్టుకుని గత ప్రభుత్వంలో భవన నిర్మాణ, లేఅవుట్ అనుమతులకు సంబంధించి అనేక దరఖాస్తులను ఆఫ్‌లైన్‌లో స్వీకరించేవారు. ఫలితంగా అనుమతుల జారీ అంశంలో అనేక తప్పిదాలు, అక్రమాలు జరిగినట్టు అధికారులు గుర్తించారు. దీంతో టీజీబీపాస్‌లోని ఆయా లోపాలను సరిచేశారు. గతంలో కొన్ని రకాల దరఖాస్తులను మాత్రమే స్వీకరించే విధంగా ఉన్న టీజీబీపాస్‌ను అన్ని రకాల దరఖాస్తులు స్వీకరించి అనుమతుల జారీ చేసే విధంగా సిద్ధం చేశారు. దీంతో హెచ్‌ఎండీఏ అనుమతుల్లో పారదర్శకత పెరగడంతోపాటు అనుమతుల జారీలో జాప్యం కూడా తగ్గనుంది.

డీపీఎంఎస్ బంద్ !

భవన నిర్మాణ, లేఅవుట్ అనుమతులను ఆన్‌లైన్‌లో జారీ చేసేందుకు దేశంలోనే తొలిసారిగా హెచ్‌ఎండీఏలో పదేళ్ల క్రితం డెవలప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (డీపీఎంఎస్)ను తీసుకొచ్చారు. అనుమతుల జారీ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు డీపీఎంఎస్ ఆధారంగా అభివృద్ధి చేసిన టీజీబీపాస్‌ను మూడేళ్ల క్రితం ప్రవేశపెట్టారు. అయితే, ఐదు నుంచి 58 అంతస్తుల భవన నిర్మాణం, లేఅవుట్లు, గోడౌన్లు, పెట్రోల్ బంక్‌లు, గేటెడ్ కమ్యూనిటీల అనుమతి కోసం హెచ్‌ఎండీఏకు వచ్చే దరఖాస్తులకు మాత్రం టీజీబీపాస్ సహకరించలేదు. దీంతో ఆయా దరఖాస్తులను తిరిగి డీపీఎంఎస్‌లో తీసుకునేవారు. అపై, పాత విధానమైన డీపీఎంఎస్‌లో ఉన్న లోపాలు, టీజీబీపాస్‌లో సాంకేతిక సమస్యలతో దరఖాస్తుల స్వీకరణను ఆఫ్‌లైన్ విధానంలోకి మార్చారు. దీని వల్ల ఎదురైన సమస్యలను పరిగణనలోకి తీసుకున్న మున్సిపల్ శాఖ టీజీబీపాస్‌ను పూర్తిగా అప్‌డేట్ చేసింది. అన్ని అనుమతులకు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకుని, అనుమతి పొందే విధంగా చర్యలు తీసుకుంది. టీజీబీపాస్‌ను ఏప్రిల్ 24 నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చామని, అనుమతుల జారీ ప్రక్రియ వేగవంతమైందని హెచ్‌ఎండీఏ ఉన్నతాధికారులు తెలిపారు.



జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో నారాయణ రికార్డ్

» వివిధ కేటగిరీల్లో 6 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులు

» ఓపెన్ కేటగిరీలో 20 లోపు 7 ర్యాంకులు నారాయణవే

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాలలో నారాయణ విద్యార్థులు టాప్ ర్యాంకులతో మరోసారి సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో సందేశ్ భాగాలపల్లి 3వ ర్యాంకు, రాజ్‌దీప్ మిశ్రా (6వ ర్యాంకు), ఎం. బాలాదిత్య (11వ ర్యాంకు), రాఘవ్ శర్మ (12వ ర్యాంకు), బిస్మిత్ సాహూ (16వ ర్యాంకు), ఆర్యన్ ప్రకాశ్ (17వ ర్యాంకు), అమోఘ్ అగర్వాల్ 20వ ర్యాంకు సాధించారు. వీరితో పాటు.. 27, 28, 31, 33, 40, 45, 49, 51, 54, 59, 63, 66, 70, 74, 76, 77, 82, 85, 87, 89, 90, 91, 94, 99 తదితర 100 లోపు 31 ర్యాంకులు తమ విద్యార్థులు కైవసం చేసుకున్నారని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు డా.పి. సింధునారాయణ, పి. శరణినారాయణ తెలిపారు. అలాగే వివిధ కేటగిరీలలో ఎం. బాలాదిత్య ఓబీసీ ఆలిండియా ఫస్ట్ ర్యాంకు, శ్రీచరణ్ పీడబ్ల్యూడీ ఆలిండియా ఫస్ట్ ర్యాంకు, రాఘవ్ శర్మ జనరల్-ఈడబ్ల్యూఎస్ ఆలిండియా ఫస్ట్ ర్యాంకు, బిబస్వాన్ బిస్వాస్ ఎస్సీ ఆలిండియా ఫస్ట్ ర్యాంకు, సుముఖ్ ఎస్టీ ఆలిండియా ఫస్ట్ ర్యాంకు, గుండా జ్యోష్మిత జనరల్ పీడబ్ల్యూఎస్ పీడబ్ల్యూడీ ఆలిండియాతో ఫస్ట్ ర్యాంకులు సాధించినట్లు వారు పేర్కొన్నారు. మొత్తం 6 ఆలిండియా ఫస్ట్ ర్యాంకులతో విద్యార్థులు సత్తా చాటారని వెల్లడించారు. ఐఐటీ సీట్ల ఆశయాలను సాకారం చేయడంలో మరెవరూ నారాయణ విద్యాసంస్థలకు సాటిలేరని పేర్కొన్నారు. అనితరసాధ్యమైన శిక్షణ, రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లు, బెస్ట్ స్టడీ మెటీరియల్, నైపుణ్యం కలిగిన ఫ్యాకల్టీతోనే ఇంతటి ఘన విజయాలను సాధించినట్లు వారు తెలిపారు.



ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో శ్రీచైతన్య హవా

» ఓపెన్ కేటగిరీలో 10 లోపు 5 ఆలిండియా ర్యాంకులు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): ఐఐటీ జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంకుతో పాటు ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 4, 5, 6, 9, 10, 12, 14 ర్యాంకులతో శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసుకెళ్లింది. ఆలిండియా 1వ ర్యాంకు రాఘవశర్మ, ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 4వ ర్యాంకు రిథమ్ కేడియా, పుట్టి కుశాల్ కుమార్ 5వ ర్యాంకు, రాజదీప్ మిశ్రా 6వ ర్యాంకు, ధ్రువిన్ హేమంత్ దోషి 9వ ర్యాంకు, సిద్విక్ సుహాస్ 10వ ర్యాంకు సాధించారు. ఓపెన్ కేటగిరిలో టాప్ 10లోపు 5 ర్యాంకులతో పాటు 100 లోపు 30 ర్యాంకులు, 1000 లోపు 202 ర్యాంకులు, వివిధ కేటగిరీల్లో 100 లోపు 146, 1000 లోపు 721 ర్యాంకులు సాధించారు. మొత్తం 3,728 శ్రీచైతన్య విద్యార్థులు అర్హత సాధించారు. ఈసారి ఐఐటీల్లో మొదటి వరుసతో పాటు.. మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం శ్రీచైతన్యదేనని నిరూపించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ మాట్లాడుతూ.. దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. అనితరసాధ్యమైన ప్రోగ్రాములు, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్‌తో అద్భుతమైన ఫలితాలను సాధించినట్లు పేర్కొన్నారు. ఇంతటి ఘన విజయాలను సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని సుష్మ అభినందించారు.

తెలంగాణకు 'జై' ఈఈ!

» జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో టాప్‌టెన్‌లో 3 ర్యాంకులు రాష్ట్రానికే

» తొలి 100 ర్యాంకుల్లో 26 ర్యాంకులు తెలుగు రాష్ట్రాలకే



సుహాస్ (పదో ర్యాంకు)



ప్రీతం భాటియా (32వ ర్యాంకు)

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి- న్యూస్ నెట్‌వర్క్): జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తాచాటారు. జాతీయ స్థాయిలో తొలి 100 ర్యాంకుల్లో ఏకంగా 26 ర్యాంకులు తెలుగు విద్యార్థులే సాధించారు. వీరిలో 16 మంది తెలంగాణ నుంచే ఉంటే.. మిగతా 10 మంది ఏపీకి చెందిన పిల్లలున్నారు. ఆల్ ఇండియా టాప్-10 ర్యాంకుల్లో మూడు ర్యాంకులను తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే దక్కాయి. హైదరాబాద్ విద్యార్థి సందేశ్ జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు, పుట్టి కుశాల్‌కుమార్ ఐదోర్యాంకు, ఎస్ఎస్‌డీబీ సిద్విక్ సుహాస్ పదో ర్యాంకుతో మెరిశారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలను ఐఐటీ మద్రాస్ ఆదివారం విడుదల చేసింది. హైదరాబాద్‌లోని సుచిత్రకు చెందిన గంగా శ్రేయాస్‌కు జాతీయ స్థాయిలో 13వ ర్యాంకు, గచ్చిబౌలి విద్యార్థి ప్రీతం భాటియాకు 32వ ర్యాంకు, హర్షిణికి 72వ ర్యాంకు, సిద్దిపేటకు చెందిన లక్ష్మి నరసింహారెడ్డికి 76 ర్యాంకు, శ్రేయాస్ మోహన్ కల్లూరి 92వ ర్యాంకు, నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన ఆర్ రాహుల్‌కు 207వ ర్యాంకు, ఎన్ హరిచక్రవర్తి 483వ ర్యాంకు, మిర్యాలగూడకు చెందిన కుంచం శివకు 211వ ర్యాంకు, సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన జే వెంకటేశ్‌కు 293వ ర్యాంకు సాధించారు. ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండలం అనార్‌పల్లి గ్రామానికి చెందిన రాథోడ్ అనుమల్‌రామ్‌కు ఆల్ ఇండియా ఎస్టీ విభాగంలో 63వ ర్యాంకు వచ్చింది. కరీంనగర్‌కు చెందిన ఎం. హర్షిత్, జీ శ్రీహాస్, బీ భరద్వాజ్, ఆర్ పునీత్ మనోహర్, సుబోధ్ చౌదరీ, శివచరణ్, పీ రాహుల్, దేవదత్త, విశాల్ రెడ్డి అనే విద్యార్థులు జాతీయ స్థాయిలో వివిధ విభాగాల్లో వరుసగా 64, 290, 396, 477, 545, 557, 571, 751, 838 ర్యాంకులు పొందారు. ఏపీలోని కర్నూలు విద్యార్థులు కొండూరు తేజేశ్వర్‌కు జాతీయ స్థాయిలో 8వ ర్యాంకు, హర్షవర్ధన్‌కు 42వ ర్యాంకు, కే శివ నారాయణకు 51వ ర్యాంకు, ప్రణతికి 345వ ర్యాంకు వచ్చింది. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం సింగాపురం గ్రామానికి మర్రి రోహిత్ రెడ్డికి జాతీయ స్థాయిలో 2,672వ ర్యాంకు వచ్చింది. తెలంగాణ సాంఘిక సంక్షేమ గౌలిదొడ్డి బాలుర గురుకుల కళాశాల విద్యార్థులు 82 మంది పరీక్ష రాయగా వారిలో 62 మంది అర్హత సాధించారు. గౌలిదొడ్డి బాలికల గురుకుల కళాశాల నుంచి 59 మంది పరీక్ష రాయగా 17 మంది క్వాలిఫై అయ్యారు. రాజేంద్రనగర్‌లోని గిరిజన బాలుర ఐఐటీ స్టడీ సర్కిల్‌లో చదివిన 63 విద్యార్థులు అర్హత పొందారు. ఇక్కడి నుంచి జాతీయ స్థాయి ఎస్టీ కేటగిరీలో బి.చందూలాల్ 291వ ర్యాంకు, బి.బింద్రా 295వ ర్యాంకు, కె.వినోద్ 338వ ర్యాంకు, గట్టు శ్రీహర్ష 625వ ర్యాంకు, బాణోత్ తరుణ్ 625వ ర్యాంకు, వంకుదోతు సంతోష్ 812వ ర్యాంకు, డి. స్టిఫెన్ 887వ ర్యాంకు, కత్రావల్ విశాల్ 930వ ర్యాంకు, భూక్య రాజ్ కుమార్ 936వ ర్యాంకు, నేనావత్ రమేశ్ నాయక్ 936వ ర్యాంకు, అంగోత్ రాహుల్ 946వ ర్యాంకు, దనావత్ పవన్ 973వ ర్యాంకు, భూక్యా ఈశ్వర్ 1150వ ర్యాంకు, చిలుముర్తి రాఘవేంద్ర 1617వ ర్యాంకు, వంకుదోతు భువన్ 1773వ ర్యాంకు, కె.రవి 4347వ ర్యాంకు, కీర్తన్ 5483వ ర్యాంకు సాధించారు. బీసీ గురుకులాల్లో 49మంది పరీక్ష రాయగా ఆరుగురు ర్యాంకులు సాధించారు.

మద్రాస్ జోన్.. మహిళల్లో టాపర్‌గా శ్రీనిత్య

ఆల్ ఇండియా టాప్ -10లో ఐఐటీ మద్రాస్ జోన్ నుంచి నలుగురు విద్యార్థులు చోటు దక్కించుకున్నారు. వీరిలో ముగ్గురు తెలంగాణ విద్యార్థులుండటం విశేషం. మద్రాస్ జోన్ నుంచి టాప్-100లో తొమ్మిది, టాప్ -200లో 13, టాప్- 300లో 27, టాప్ -400లో 38, టాప్ -500లో 48 విద్యార్థులున్నారు. మద్రాస్ జోన్ నుంచి మొత్తంగా 5,136 మంది విద్యార్థులు అర్హత అయ్యారు. తెలంగాణ విద్యార్థిని శ్రీనిత్య దేవరాజ్ మద్రాస్ జోన్ నుంచి మహిళల్లో టాపర్‌గా నిలిచారు. శ్రీనిత్య ఆలిండియా ఓపెన్ కోటాలో 268 ర్యాంకును సాధించారు.

నాన్నే నాకు స్ఫూర్తి

మెరుగైన ర్యాంకు సాధించాలనే తపనతో చాలా హార్డ్‌వర్క్ చేశా. ఆలిండియా 5వ ర్యాంకు రావడం సంతోషంగా ఉంది. శ్రీచైతన్య కళాశాల అధ్యాపకుల సహకారంతో పాటు ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ చదువుతున్న సోదరుడు హేమంత్ ప్రోత్సాహమూ ఉంది. ముంబై ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ చదవడమే నా లక్ష్యం. నాన్న నాగేంద్ర అమెరికన్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఆయనే నాకు స్ఫూర్తి. మాదాపూర్ శ్రీచైతన్యలో ఇంటర్ చదివి 976 మార్కులు సాధించాను. తెలంగాణ ఎప్‌సెట్‌లో కూడా ఐదో ర్యాంకు వచ్చింది.

- పుట్టి కుశాల్, ఆలిండియా 5వ ర్యాంకర్

నాణ్యంగా చదవడమే ముఖ్యం

పోటీ పరీక్షల కోసం ఎంత సమయం చదివామన్నది కాదు.. ఎంత నాణ్యంగా చదివామన్నదే ముఖ్యం! మా క్లాస్‌లో నాకంటే చాలామంది హార్డ్‌వర్క్ చేశారు. జాతీయ స్థాయిలో పదిలోపు ర్యాంకు వస్తుందనుకున్నా. తొమ్మిదో ర్యాంకర్‌కు నాకు వచ్చిన మార్కులు (329/360) సమానమే అయినా డబుల్ డిజిట్‌లో ర్యాంకు రావడం కొంచెం బాధగా ఉంది. ముంబై ఐఐటీలో సీఎస్ఈ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కొన్నాళ్లు జాబ్ చేసి, ఆపై కంపెనీ స్థాపించాలనేది నా కోరిక.

- సుహాస్, ఆలిండియా 10 ర్యాంకర్

యూపీఎస్సీ ర్యాంకు సాధిస్తా

మా తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే నేను ఆలిండియా 13వ ర్యాంకు సాధించా. ప్రతిరోజూ 12 గంటల పాటు కష్టపడ్డాను. యూపీఎస్సీ ర్యాంకు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాను.

- గంగా శ్రేయస్, సుచిత్ర, 13వ ర్యాంకర్

ఢిల్లీ జోన్ విద్యార్థి వేద్ లాహోటికి ఫస్ట్ ర్యాంక్

» 355 మార్కులతో సరికొత్త రికార్డు

న్యూఢిల్లీ, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలు ఆదివారం వెలువడ్డాయి. ఐఐటీ ఢిల్లీ జోన్‌కు చెందిన వేద్ లాహోటి 360 మార్కులకుగాను 355 మార్కులు సాధించి నెంబర్ వన్ ర్యాంకును కైవసం చేసుకున్నాడు. జేఈఈ అడ్వాన్స్ పరీక్షల చరిత్రలో ఇదే అత్యధిక స్కోరు. 2022లో అప్పటి ఫస్ట్ ర్యాంకర్ సాధించిన 352 మార్కులే ఇప్పటి వరకూ అత్యధికం. తదుపరి ర్యాంకర్లలో ఆదిత్య (ఐఐటీ ఢిల్లీ జోన్)-2, భోగపల్లి సందేశ్ (ఐఐటీ మద్రాస్ జోన్)-3, రిథమ్ కేడియా (ఐఐటీ రూర్కీ జోన్)-4, పుట్టి కుశాల్ కుమార్ (ఐఐటీ మద్రాస్)-5, రాజ్‌దీప్ మిశ్రా (ఐఐటీ బాంబే జోన్)-6, ద్విజ ధర్మేశ్‌కుమార్ పటేల్ (ఐఐటీ బాంబే జోన్)-7, కోడూరి తేజేశ్వర్ (ఐఐటీ మద్రాస్ జోన్)-8, ధ్రువి హేమంత్ దోషి (ఐఐటీ బాంబే జోన్)-9, సిద్విక్ సుహాస్ (ఐఐటీ మద్రాస్ జోన్)-10 ఉన్నారు. ఆలిండియా స్థాయిలో ఏడో ర్యాంకు సాధించిన ద్విజ ధర్మేశ్‌కుమార్ పటేల్ 332 మార్కులతో బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. కాగా, టాప్ 10 ర్యాంకర్లలో నలుగురు విద్యార్థులు ఐఐటీ మద్రాస్‌కు చెందిన వారు కావటం విశేషం. క్వాలిఫై అయిన విద్యార్థులలో కూడా ఐఐటీ మద్రాస్ జోన్‌కు చెందిన వారే అధికంగా ఉన్నారు. కాగా, మే 26వ తేదీన జరిగిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు 1,80,200 మంది విద్యార్థులు హాజరుకాగా 48,248 మంది అర్హత సాధించారు. వీరిలో 7,964 మంది బాలికలు. ఈసారి ఈ పరీక్షను ఐఐటీ మద్రాస్ నిర్వహించింది. సోమవారం నుంచి ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.



జి. నవీన్ పి. రాకేష్‌కుమార్ కె.వినోద్

ఎస్సార్ ప్రభంజనం

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో ఎస్సార్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ విద్యా సంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో జి.నవీన్ 8వ ర్యాంకు, పి.రాకేష్‌కుమార్ 36వ ర్యాంకు, కె.వినోద్ 39వ ర్యాంకు, జె.స్నేహిత్ సందేశ్ 123, వి.రాంబాబు 125వ ర్యాంకు సాధించారు. వీరితో పాటు అన్ని కేటగిరీలు కలిపి జాతీయ స్థాయిలో 127, 133, 135, 157, 185, 299, 323, 324, 450, 598, 621, 654, 689, 737, 751, 901, 966 ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, మధుకర్‌రెడ్డిలతో కలిసి వరదారెడ్డి అభినందించారు.

డా.కేకేఆర్ గౌతమ్ పూర్వ విద్యార్థికి ఆలిండియా ఓపెన్‌లో 5వ ర్యాంకు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 పోటీ పరీక్షల ఫలితాల్లో డా.కేకేఆర్ గౌతమ్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఓపెన్ కేటగిరిలో 5, 55 ర్యాంకులు సాధించారు. పుట్టి కుశల్ కుమార్ ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 5వ ర్యాంకు, సతివాడ జోతిరాదిత్య 55వ ర్యాంకు సాధించారు. అలాగే మొదటి 100 లోపు వివిధ కేటగిరీల్లో 3, 5, 9, 12, 17, 26, 28, 45, 55, 55, 64, 88 ర్యాంకులను కైవసం చేసుకున్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి సంస్థ యాజమాన్యం అభినందనలు తెలిపింది.

గుడివాడ విశ్వభారతి పూర్వ విద్యార్థికి ఆలిండియా ఫస్ట్ ర్యాంకు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాల్లో గుడివాడ విశ్వభారతి ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు జగన్నాథ్ మోహిత్ 1వ ర్యాంకు, బోతమోళ్ల చరణ్ 2వ ర్యాంకుతో సంచలన విజయం సాధించారు. దొరికాల శ్రీనివాసరెడ్డి ఆలిండియా స్థాయిలో 13వ ర్యాంకు, ఎం. సాయి దివ్యతేజ రెడ్డి 15వ ర్యాంకు, ఎం. సాయి శివలోచన్ 16వ ర్యాంకు, కె. ప్రభాకర్ రెడ్డి 18వ ర్యాంకు, వై. సత్యసాయి నీలేశ్ 20వ ర్యాంకు, కె. జాహ్నవి 75వ ర్యాంకు, డి. ఉపేంద్ర 91వ ర్యాంకు సాధించగా.. కె.సూర్యశశాంక్ 94వ ర్యాంకు.... వివిధ కేటగిరీల్లో సాధించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ శ్రీమన్నారాయణ అభినందించారు.

ఆల్ఫోర్స్ విద్యార్థులకు ర్యాంకులు

కరీంనగర్, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 ఫలితాల్లో కరీంనగర్ అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ కేటగిరీల్లో జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారు. ఎం. హర్షిత్ 64వ ర్యాంకు, జి. శ్రీహాస్ 290 ర్యాంకు, బి. భరద్వాజ్ 396, ఆర్. పునీత్ మనోహర్ 477, సుబోధ్ చౌదరి 545, ఎ. శివవరుణ్ 557, పి. రాహుల్ 571, దేవదత్త 751, విశాల్‌రెడ్డి 838 ర్యాంకులు సాధించారు.

రాష్ట్రంలోని పేదలందరికీ సన్నబియ్యం

» అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తాం: ఉత్తమ్



హుజూర్‌నగర్, జూన్ 9: రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుల ద్వారా పేదలందరికీ సన్న బియ్యం అందిస్తామని పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నాలుగు నెలల్లో సన్నబియ్యం సరఫరా చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డితో కలిసి విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, హౌసింగ్ బోర్డు శాఖల అధికారులతో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. రైతులు పండించిన సన్న ధాన్యానికి రూ.500లు బోనస్ అందిస్తామన్నారు. అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు లంచాలు తీసుకోవద్దని, బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి జవాబుదారీతనంగా వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ కొరత లేకుండా చూడాలని, లోవోల్టేజీ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలని ఆయన అన్నారు.

డెస్టినేషన్ వెడ్డింగ్ హబ్‌గా తెలంగాణ: జూపల్లి

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణను డెస్టినేషన్ వెడ్డింగ్ కేంద్రంగా తీర్చిదిద్దుతామని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసి అమలుకు ఏర్పాట్లు చేస్తున్నామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే మెడికల్, ఎకో, అడ్వెంచర్, స్పిరిచ్యువల్ టూరిజం సహా వివిధ పర్యాటక రంగాలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. బేగంపేట హోటల్ హరిత ప్లాజాలో పర్యాటక శాఖ సహకారంతో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన మూడో సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పర్యాటక శాఖ వృద్ధితో ఆదాయం పెరగడంతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.

18న రాష్ట్ర మంత్రి మండలి సమావేశం?

» రైతు రుణమాఫీపై చర్చించే అవకాశం

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి మండలి సమావేశం ఈ నెల 18న జరగనున్నట్లు ప్రభుత్వ వర్గాలు ఆదివారం వెల్లడించాయి. ఈ క్యాబినెట్ భేటీలో పలు కీలక అంశాలు చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా రైతురుణమాఫీని ఆగస్టు 15లోగా చేసి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ అంశంపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే రాబోయే ఐదు సంవత్సరాలకు సంబంధించి సంక్షేమ, అభివృద్ధి ప్రణాళికలు ఎలా ఉండాలన్న దానిపై కూడా క్యాబినెట్‌లో చర్చించనున్నారు. వాస్తవానికి గత నెల్లో లోక్‌సభ ఎన్నికలు ముగియగానే క్యాబినెట్ భేటీ కావాలని నిర్ణయించింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తొలుత ఈసీ నుంచి అనుమతి రాలేదు. ఆ తర్వాత అనుమతి వచ్చినా కేవలం అత్యవసర అంశాలకు సంబంధించి చర్చించాలని ఈసీ ఆదేశించింది. దాంతో మంత్రి మండలి సమావేశంలో కీలక నిర్ణయాలేవీ తీసుకోలేదు. ప్రస్తుతం కోడ్ ముగియడంతో పాటు పాలనపై పూర్తిస్థాయిలో దృష్టిసారించాలని రేవంత్ సర్కారు భావిస్తోంది.

టీపీసీసీ చీఫ్‌గా అవకాశమివ్వండి: నిరంజన్

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): అర్ధ శతాబ్దానికి పైగా పార్టీకి సేవలు అందిస్తున్న తనకు టీపీసీసీ చీఫ్‌గా అవకాశమివ్వాలంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్ కోరారు. వెనుకబడిన సామాజిక వర్గానికి(మున్నూరు కాపు) చెందిన తనకు టీపీసీసీ చీఫ్‌గా అవకాశమిస్తే సంస్థాగతంగా తనకున్న అనుభవాన్ని ఉపయోగించి.. పార్టీని బలోపేతం చేస్తానన్నారు. ఈ మేరకు ఆదివారం ఖర్గేకు ఆయన లేఖ రాశారు.

ధాన్యం అమ్మిన రైతులకు రూ.10355 కోట్ల చెల్లింపులు

» యాసంగి వడ్ల కొనుగోళ్లలో రికార్డు

» మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ

» రాష్ట్ర ప్రభుత్వం వెల్లడి

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): యాసంగి ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం కొత్త రికార్డు నెలకొల్పింది. ఇప్పటివరకు 8,35,109 మంది రైతులకు రూ. 10355.18 కోట్లు చెల్లింపులు చేసింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు మూడు రోజుల్లోనే డబ్బులు చెల్లించింది. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. వివరాలిలా ఉన్నాయి. గతంలో ఏప్రిల్‌లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాగా, ఈసారి దాదాపు రెండు వారాలు ముందుగా మార్చి 25 నుంచే కొనుగోళ్లను మొదలుపెట్టింది. యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ సారి 7,178 కేంద్రాలను తెరిచింది. వీటిలో 6,345 కేంద్రాల్లో కొనుగోళ్లు జరిగాయి. ఈ నెల ఏడో తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 47.07 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. చాలా చోట్ల కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయిందని, మరో పది రోజుల పాటు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే అవకాశముందని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ అంచనా వేస్తోంది.

గ్రూప్-4 పోస్టుల భర్తీ.. 13 నుంచి వెబ్ ఆప్షన్లు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తును తుది దశకు తెచ్చింది. ఈ నెల 13 నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించనున్నట్లు ప్రకటించింది. మెరిట్ జాబితా ప్రకారం ఒక్కో పోస్టుకు ముగ్గురి చొప్పున సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయనున్నట్లు ఇది వరకే ప్రకటించింది. అయితే తొలుత వెబ్ ఆప్షన్లు తీసుకుని సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీని త్వరలో ప్రకటిస్తామని పేర్కొంది. అభ్యర్థులు వెరిఫికేషన్‌కు ఏయే సర్టిఫికెట్లు తీసుకురావాలనే చెక్‌లిస్ట్‌ను వెబ్ నోట్‌లో, వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు వివరించింది. టీజీపీఎస్సీ కార్యాలయంతోపాటు పబ్లిక్ గార్డెన్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ చేపడతామని వెల్లడించింది. వెబ్ ఆప్షన్ లింక్ ఈ నెల 13 నుంచి టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని పేర్కొంది.

సులువుగా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష!

గతంతో పోలిస్తే నేరుగా సమాధానం ఉన్న ప్రశ్నలు అధికం.. రాష్ట్ర ప్రభుత్వ ఆరు గ్యారంటీలపై ప్రశ్నలు

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీ కోసం ఆదివారం టీజీపీఎస్సీ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు సుమారు 74శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. గతంతో పోలిస్తే ఈసారి పరీక్షలో ప్రశ్నలు కొంతమేర సులువుగా ఉన్నాయని అభ్యర్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. నేరుగా సమాధానం ఉండే ప్రశ్నలను ఈసారి ఎక్కువగా అడిగారు. దీంతో మెయిన్స్‌కు ఎంపిక చేసే కటాఫ్ మార్కులు పెరగవచ్చని భావిస్తున్నారు. రాష్ట్రంలో గ్రూప్-1 పోస్టుల భర్తీకి గతంలో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలను రెండుసార్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆదివారం నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షకు సుమారు 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా సుమారు 3.02 లక్షల మంది (74 శాతం) హాజరయ్యారు. 31 జిల్లాల్లో మొత్తం 891 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించారు. 150 మార్కులకు ఓఎంఆర్ షీట్ విధానంలో నిర్వహించారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలుచేశారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెట్టారు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రాథమిక 'కీ'ని త్వరలో వెల్లడించనున్నట్లు అధికారులు చెప్పారు. తర్వాత ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ పరీక్షలో అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా మెయిన్స్ పరీక్షల కోసం జాబితా ప్రకటించనున్నారు. ఉద్యోగాల సంఖ్య ఆధారంగా 1:50 మంది అభ్యర్థులను మెయిన్స్ పరీక్షలకు ఎంపిక చేయనున్నారు. ఈ పరీక్షలను అక్టోబరు 21వ తేదీ నుంచి నిర్వహిస్తారు.

ఆరు గ్యారెంటీలపై ప్రశ్నలు..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై ప్రశ్నలు వచ్చాయి. మహాలక్ష్మి పథకం కింద గృహావసరాలకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను సబ్సిడీ ధరలకు అందించడానికి సంబంధించి ఒక ప్రశ్న, గృహ జ్యోతి పథకంపై ఒక ప్రశ్న అడిగారు. ఈసారి ఎక్కువ ప్రశ్నలను సైన్స్ అండ్ టెక్నాలజీపై ఇచ్చినట్టు అభ్యర్థులు చెప్పారు. చరిత్రకు సంబంధించిన ప్రశ్నలను తగ్గించారు. గత పరీక్షలో చరిత్రపై 26ప్రశ్నలు ఇవ్వగా, ఈసారి 21 ఇచ్చారు.



భువనగిరిలో పరీక్షరాసి బయటకు వస్తున్న అభ్యర్థులు

p కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఓ పరీక్షా కేంద్రంలో ఐడెంటిఫికేషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మీర్జా పర్వేజ్‌బేగ్ అనే ఉద్యోగి మద్యం సేవించి విధులకు రావడంతో పోలీసులు ఆయనను స్టేషన్‌కు తరలించారు. తర్వాత తిమ్మాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో అప్పగించారు.

p ఆసిఫాబాద్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాల పరీక్షా కేంద్రంలో ఇద్దరు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ముందే వచ్చినప్పటికీ పాస్‌పోర్టు సైజు ఫొటోల కోసం బయటికి వెళ్లి ఆలస్యంగా రావడంతో వారిని పరీక్ష కేంద్రంలోనికి అనుమతించలేదు.

పరీక్ష రాసి వస్తుండగా రోడ్డు ప్రమాదం

» పంచాయతీ కార్యదర్శి మృతి



సుమిత్ర (ఫైల్)

వికారాబాద్ జిల్లా, యాలాల మండలంలోని అచ్యుతాపూర్‌లో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న సుమిత్ర గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాసేందుకు బైక్‌పై వికారాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లి తిరిగి వస్తుండగా ధారూర్ మండలంలోని దోర్నాల దగ్గర బైక్ అదుపు తప్పి కిందపడటంతో సుమిత్ర తలకు తీవ్ర గాయాలయ్యాయి. భర్త నెహ్రూకు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స కోసం ఆమెను తాండూర్ ప్రభుత్వాస్పత్రికి తరలించగా మృతి చెందింది.

p జగిత్యాలలో 8మంది, కొడిమ్యాల జేఎన్‌టీయూలో ఐదుగురు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 40 మంది, వికారాబాద్‌లో 20 మంది, తాండూరులో 8మంది అభ్యర్థులు ఆలస్యంగా వచ్చి పరీక్ష రాయలేకపోయారు. నల్లగొండ,భువనగిరిలో సుమారు 15 మంది నిమిషం నిబంధనతో వెనుదిరిగారు. అయితే ఇందులో హాల్‌టికెట్‌పై ఫొటో లేకపోవడంతో ముగ్గురు విద్యార్థులను బయటకు పంపారు.

అభ్యర్థిని పరీక్ష కేంద్రానికి చేర్చిన కాచిగూడ ఆర్టీసీ డిపో డీఎం

కాచిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ రఘు మానవత్వం చాటుకున్నారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రం చిరునామా తెలియక వేరే చోట దిగిన ఓ యువతిని సకాలంలో పరీక్ష కేంద్రానికి చేర్చి ప్రశంసలు అందుకున్నారు. జీడిమెట్లకు చెందిన నిషిత ప్రిలిమ్స్ పరీక్ష రాసేందుకు ఆర్టీసీ బస్సులో వచ్చింది. కోఠిలోని బ్యాంక్‌స్ట్రీట్ బస్టాప్‌లో దిగాల్సిన ఆమె అడ్రస్ సరిగ్గా తెలియక అబిడ్స్ చర్మాస్ బస్టాప్‌లో ఉదయం 9.45 గంటలకు దిగింది. ఆమె పరీక్ష రాయాల్సిన సెంటర్ సుల్తాన్‌బజార్‌లోని ప్రగతి మహావిద్యాలయం అయితే పరీక్ష సెంటర్ దూరంగా ఉండడం అక్కడికి ఎలా చేరుకోవాలో తెలియక ఆందోళనకు గురైంది. ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న కాచిగూడ డిపో మేనేజర్ రఘు నిషిత పరిస్థితిని గమనించి తన కారులో ప్రగతి మహావిద్యాలయ సెంటర్‌కు 9.55 నిమిషాలకు చేర్చారు. తనను సకాలంలో సెంటర్‌కు చేర్చిన డీఎంకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు.

యాత్రికుల బస్సుపై ఉగ్ర దాడి

లోయలోకి బస్సు.. 10 మంది మృతి.. 33 మందికి గాయాలు..!

» కశ్మీర్‌లోని రియాసీ జిల్లాలో ఘటన

» పరిస్థితిని సమీక్షించిన ప్రధాని మోదీ

జమ్మూ, జూన్ 9: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు దారుణానికి పాల్పడ్డారు. యాత్రికులతో వెళ్తున్న బస్సుపై కాల్పులకు తెగబడ్డారు. రియాసీ జిల్లాలోని శివ్ ఖోడీ ఆలయాన్ని సందర్శించుకున్న యాత్రికులు కాట్రాకు వెళ్తుండగా ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో పోని ప్రాంతంలోని తెర్యాత్ గ్రామం వద్ద ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఫలితంగా బస్సు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో పదిమంది యాత్రికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా 33 మంది గాయపడ్డారు. బాధితులందరూ ఇతర ప్రాంతాలకు చెందినవారేనని పోలీసులు వెల్లడించారు. కాగా, ఎత్తైన ప్రాంతంలో నక్కిన ఉగ్రవాదులు కాల్పులు జరపడం.. బస్సు లోయలోకి దొర్లుకుంటూ పడిపోవడం క్షణాల్లోనే జరిగిపోయాయి. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే చేరుకుని స్థానికులతో కలిసి సహాయ చర్యలు చేపట్టారు. రాత్రి 8 గంటల సమయానికి గాయపడ్డ యాత్రికులందర్నీ బయటకు తీసుకొచ్చారు. రియాసీ, తెర్యాత్, జమ్మూలోని ఆస్పత్రులకు తరలించారు. పోలీసులు, ఆర్మీ, సీఆర్‌పీఎఫ్ రంగంలో దిగి ఉగ్రవాదుల కోసం వేట మొదలు పెట్టాయి. కశ్మీర్‌లోని రాజౌరీ, పూంచ్ జిల్లాల్లో ఉగ్రవాదం తీవ్రంగా ఉంటుంది. రియాసీలో ఆ ప్రభావం కనిపించదు. అలాంటిచోట దాడి జరగడంతో భద్రత బలగాలు అప్రమత్తమయ్యాయి. కాగా, ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాని మోదీ పరిస్థితిని సమీక్షించారు. దాడికి బాధ్యులైనవారిని విడిచిపెట్టేది లేదని కేంద్ర మంత్రి అమిత్ షా హెచ్చరించారు. ప్రధాని మోదీ, మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేస్తున్న సమయంలో, పలు దేశాల అధిపతులు వచ్చిన సందర్భంలో ఈ దాడి జరగడం దారుణమని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే వ్యాఖ్యానించారు. కశ్మీర్‌లో శాంతిభద్రతలు ఆందోళనకర రీతిలో ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.



లోయలో పడిపోయిన బస్సు

నేటి మ్యాచ్

సౌతాఫ్రికా x బంగ్లాదేశ్ (రా.8. గం.)

థ్రిల్లింగ్ విన్

119 రన్స్‌ను కాపాడిన బౌలర్లు

బుమ్రాకు 3 వికెట్లు • భారత్ చేతిలో పాక్ చిత్తు

టీ20 వరల్డ్‌కప్

ప్రపంచకప్‌లో అత్యుత్తమ బ్యాటింగ్ లైనప్ కలిగిన భారత్ చేసింది 119 పరుగులే.. ఇక ఈ స్కోరుతో గెలిచేదెలా? అనే నిరాశ అందరిలోనూ కనిపించింది. అటు తొలి పది ఓవర్ల పాటు పాక్ బ్యాటింగ్ కూడా సజావుగానే సాగింది. ఈ దశలో గెలుపుపై భారత ఫ్యాన్స్‌కు ఆశలు లేకపోయినా.. బౌలర్లు మాత్రం అద్భుతమే చేశారు. మధ్య ఓవర్లలో పరుగులను కట్టడి చేస్తూనే మరోవైపు వికెట్లు తీస్తూ పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేశారు. పేసర్ బుమ్రా తన పదునైన బంతులతో చెలరేగడంతో భారత్‌కు అపూర్వ విజయం దక్కింది.



పంత్ (42)



బుమ్రా (3/14)

న్యూయార్క్: బ్యాటర్లు విఫలమైనా.. టీమిండియా బౌలర్లు కలిసికట్టుగా కదంతొక్కి దాయాది పాకిస్థాన్‌కు కోలుకోలేని షాక్ ఇచ్చారు. ఫలితంగా ఆదివారం అత్యంత ఆసక్తికరంగా ముగిసిన ఈ మ్యాచ్‌లో భారత్ 6 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయాన్నందుకుంది. భారత్‌కిది రెండో గెలుపు కాగా.. పాక్‌కు రెండో ఓటమి. గ్రూప్ 'ఏ'లో భాగంగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్ (31 బంతుల్లో 6 ఫోర్లతో 42), అక్షర్ (18 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 20) మాత్రమే ఓ మాదిరిగా ఆడారు. ఏకంగా ఎనిమిది మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. పేసర్లు నసీమ్ షా, హారీస్ రౌఫ్‌లకు మూడేసి, ఆమిర్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో పాక్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 113 పరుగులు చేసి ఓడింది. రిజ్వాన్ (31) ఒక్కడే రాణించాడు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ బుమ్రాకు మూడు, పాండ్యాకు రెండు వికెట్లు దక్కాయి. అంతకు ముందు వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ఆరంభమైంది. అలాగే భారత్ తొలి ఓవర్ ముగిశాక కూడా మరో 35 నిమిషాలపాటు బ్రేక్ అంతరాయం ఏర్పడింది.

ఆరంభమే బాగుంది..: స్వల్ప ఛేదనలో పాక్ ఆరంభం బాగానే ఉన్నా మధ్య ఓవర్లలో తడబడి మూల్యం చెల్లించుకుంది. ఓపెనర్ రిజ్వాన్ ఒక్కడే నిలకడగా ఆడాడు. అయితే మూడో ఓవర్‌లోనే అతడిచ్చిన సులువైన క్యాచ్‌ను ఫైన్ లెగ్‌లో దూబే వదిలేశాడు. మరో ఓపెనర్ బాబర్ ఆజమ్ (13)ను బుమ్రా అవుట్ చేయగా.. ఆరో ఓవర్‌లో రిజ్వాన్ సిక్సర్‌తో పవర్ ప్లేలో జట్టు 35/1 స్కోరుతో నిలిచింది. ఆ తర్వాత ఉస్మాన్ (13)తో కలిసి రిజ్వాన్ రెండో వికెట్‌కు 31 పరుగులు జోడించాడు. 11వ ఓవర్‌లో ఉస్మాన్‌ను అక్షర్ అవుట్ చేశాక.. ఫఖర్ (13) వచ్చీ రాగానే 6,4తో జోరు చూపే ప్రయత్నం చేశాడు. కానీ హార్దిక్ అతడిని వెనక్కి పంపాడు. అనంతరం 15వ ఓవర్‌లో 3 రన్స్ మాత్రమే ఇచ్చి కీలక రిజ్వాన్‌ను బుమ్రా బౌల్డ్ చేయగా, షాదాబ్ (4)ను హార్దిక్ వెనక్కిపంపడంతో మ్యాచ్ ఇరువైపులా మొగ్గింది. ఇక 19వ ఓవర్‌లో ఇఫ్తికార్ (5)ను బుమ్రా అవుట్ చేయడంతో సమీకరణం ఆరు బంతుల్లో 18 రన్స్‌కు మారడం పాక్‌కు సవాల్‌గా మారింది. తొలి బంతికే ఇమాద్ (15)ను అర్ష్‌దీప్ అవుట్ చేయగా, నసీమ్ (10 నాటౌట్) రెండు ఫోర్లు బాదినా ఫలితం లేకపోయింది.

పేసర్ల దాడి: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌ను ఈ పిచ్‌పై ఊహించినట్టుగానే పాక్ పేసర్లు ఇబ్బంది పెట్టారు. వీరి దాటికి ఒక్క బ్యాటర్ కూడా సౌకర్యవంతంగా కనిపించలేదు. 24 పరుగుల తేడాతో చివరి ఏడు వికెట్లు నేలకూలడం గమనార్హం. పంత్ పర్వాలేదనిపించాడు. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ రోహిత్ సిక్సర్ బాదినా.. వర్షం తర్వాత ఆరంభమైన రెండో ఓవర్‌లో పాక్ గట్టి షాక్ ఇచ్చింది. ప్రత్యర్థిపై అద్భుత రికార్డున్న విరాట్ (4)ను పేసర్ నసీమ్ షా దెబ్బతీశాడు. కవర్ పాయింట్‌లో ఉస్మాన్ సులువైన క్యాచ్ తీసుకున్నాడు. తర్వాతి ఓవర్‌లోనే రోహిత్‌ను పేసర్ షహీన్ అవుట్ చేయడంతో పాక్ సంబరాలు మిన్నంటాయి. ఈ దశలో అనూహ్యంగా బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుగా వచ్చిన అక్షర్-పంత్ జోడీ కాసేపు పాక్ బౌలర్లను నిలువరించగలిగింది. షహీన్ ఓవర్‌లో అక్షర్ 4,6 బాది 14 రన్స్ రాబట్టగా.. ఆమిర్ ఓవర్‌లో పంత్ రెండు ఫోర్లు బాదాడు. దీంతో పవర్‌ప్లేలో జట్టు 50/2 స్కోరుతో ఓకే అనిపించింది. కానీ ఎనిమిదో ఓవర్‌లో అక్షర్‌ను నసీమ్ అవుట్ చేయడంతో మూడో వికెట్‌కు 39 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. మరో ఎండ్‌లో జోరు పెంచిన పంత్ పదో ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో చెలరేగాడు. అటు సూర్యకుమార్ (7), శివమ్ దూబే (3) విఫలం కావడంతో పంత్ ఒత్తిడికి లోనయ్యాడు. దీంతో ఆమిర్ వేసిన ఇన్నింగ్స్ 15వ ఓవర్ తొలి బంతినే లాఫ్టెడ్ షాట్ ఆడిన పంత్ మిడాఫ్‌లో బాబర్‌కు చిక్కాడు. ఇక రెండో బంతికే జడేజా డకౌట్ కావడంతో 96/7 స్కోరుతో జట్టు పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. ఏడు పరుగుల తేడాతో ఈ నాలుగు వికెట్లు కోల్పోవడం గమనార్హం. మరోవైపు క్రీజులో హార్దిక్ (7) ఉండడంతో చివర్లో ఆదుకుంటాడనిపించినా అత్యాశే అయ్యింది. 18వ ఓవర్‌లో అతడితో పాటు బుమ్రా (0)ను వరుస బంతుల్లో రౌఫ్ పెవిలియన్‌కు చేర్చాడు.

స్కోరుబోర్డు

భారత్: రోహిత్ (సి) రౌఫ్ (బి) షహీన్ షా 13, కోహ్లీ (సి) ఉస్మాన్ (బి) నసీమ్ 4, పంత్ (సి) బాబర్ (బి) ఆమిర్ 42, అక్షర్ (బి) నసీమ్ 20, సూర్యకుమార్ (సి) ఆమిర్ (బి) రౌఫ్ 7, శివమ్ దూబే (సి అండ్ బి) నసీమ్ 3, హార్దిక్ (సి) ఇఫ్తికార్ (బి) రౌఫ్ 7, జడేజా (సి) ఇమాద్ (బి) ఆమిర్ 0, అర్ష్‌దీప్ (రనౌట్) 9, బుమ్రా (సి) ఇమాద్ (బి) రౌఫ్ 0, సిరాజ్ (నాటౌట్) 7 ; **ఎక్స్‌ట్రాలు : 7 ; మొత్తం 19 ఓవర్లలో 119 ఆలౌట్ ; వికెట్లపతనం :** 1-12, 2-19, 3-58, 4-89, 5-95, 6-96, 7-96, 8-112, 9-112 ; **బౌలింగ్:** అఫ్రీది 4-0-29-1, నసీమ్ షా 4-0-21-3, మహ్మద్ ఆమిర్ 4-0-23-2, ఇఫ్తికార్ అహ్మద్ 1-0-7-0, ఇమాద్ వసీమ్ 3-0-17-0, హారిస్ రౌఫ్ 3-0-21-3.

పాకిస్థాన్: రిజ్వాన్ (బి) బుమ్రా 31, బాబర్ (సి) సూర్యకుమార్ (బి) బుమ్రా 13, ఉస్మాన్ ఖాన్ (ఎల్బీ) అక్షర్ 13, ఫఖర్ జమాన్ (సి) పంత్ (బి) హార్దిక్ 13, ఇమాద్ వసీమ్ (సి) పంత్ (బి) అర్ష్‌దీప్ 15, షాదాబ్ (సి) పంత్ (బి) హార్దిక్ 4, ఇఫ్తికార్ (సి) అర్ష్‌దీప్ (బి) బుమ్రా 5, షహీన్ షా (నాటౌట్) 0 , నసీమ్ షా (నాటౌట్) 10 ; **ఎక్స్‌ట్రాలు 9 ; మొత్తం 20 ఓవర్లలో 113/7 ; వికెట్లపతనం :** 1-26, 2-57, 3-73, 4-80, 5-88, 6-102, 7-102 ; **బౌలింగ్:** అర్ష్‌దీప్ 4-0-31-1, సిరాజ్ 4-0-19-0, బుమ్రా 4-0-14-3, హార్దిక్ 4-0-24-2, జడేజా 2-0-10-0, అక్షర్ 2-0-11-1.

ఇంగ్లండ్‌పై ఆసీస్ గెలుపు



జంపా

బ్రిడ్జ్‌టౌన్ (బార్బడోస్): డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్‌పై ఆస్ట్రేలియా విజయం సాధించింది. శనివారం రాత్రి జరిగిన గ్రూప్ 'బి' మ్యాచ్‌లో 36 పరుగులతో ఇంగ్లండ్‌ను కంగారూలు చిత్తు చేశారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆసీస్ ఈసారి టోర్నీలోనే అత్యధికంగా 201/7 స్కోరు సాధించింది. వార్నర్ (39), మార్ష్ (35), హెడ్ (34), స్టొయినిస్ (30) రాణించారు. భారీ ఛేదనలో..20 ఓవర్లలో 165/6 స్కోరుకే పరిమితమై ఇంగ్లండ్ ఓడింది. బట్లర్ (42), ఫిల్ సాల్ట్ (37) తొలి వికెట్‌కు 73 పరుగులతో ఇచ్చిన మెరుపు ఆరంభాన్ని తదుపరి బ్యాటర్లు సద్వినియోగం చేసుకోలేకపోయారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ జంపా ఓపెనర్లిద్దరినీ అవుట్ చేసి ఇంగ్లండ్‌ను దెబ్బ కొట్టాడు.

అకిల్ పాంచ్ పటాక

- ఉగాండా 39 రన్స్‌కే ఆలౌట్
- వెస్టిండీస్ భారీ విజయం



ప్రావిడెన్స్ (గయానా): లెఫ్టామ్ స్పిన్నర్ అకిల్ హొసేన్ (4-0-11-5) బంతులకు పసికూన ఉగాండా చిగురుటాకులా వణికింది. దాంతో 174 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో..టీ20 వరల్డ్ కప్ అరంగేట్ర జట్టు ఉగాండా 12 ఓవర్లలో 39 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా మెగా టోర్నీలో సంయుక్తంగా అత్యల్ప స్కోరు సాధించిన జట్టుగా రికార్డు సృష్టించింది. 2014 ప్రపంచ కప్‌లో శ్రీలంకపై నెదర్లాండ్స్ కూడా ఇన్నే పరుగులు చేసింది. ఆదివారం జరిగిన గ్రూప్ 'సి' మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న వెస్టిండీస్ 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 173 పరుగులు చేసింది. చార్లెస్ (44), రస్సెల్ (30 నాటౌట్), కెప్టెన్ పావెల్ (23) రాణించారు. అనంతరం ఛేదనలో.. అకిల్‌కు పేసర్ అల్జారీ జోసెఫ్ (2/6) తోడవడంతో ఉగాండా బ్యాటర్లు కకావికలయ్యారు.

హ్యాండ్‌బాల్ చైర్మన్‌గా జగన్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ హ్యాండ్‌బాల్ సంఘం చైర్మన్‌గా ఎ. జగన్‌మోహన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర హ్యాండ్‌బాల్ సంఘం ఏజీఎంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇక, అధ్యక్షుడిగా రంజిత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా విష్ణువర్ధన్, కోశాధికారిగా శివ ప్రకాష్ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చాంపియన్ అల్కారజ్



తొలిసారి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ కైవసం

ఫైనల్లో జ్వెరెవ్‌కు నిరాశ

పారిస్: వెనుకబడినా.. అద్భుతంగా పుంజుకొన్న స్పెయిన్ చిన్నోడు కార్లోస్ అల్కారజ్ తొలిసారి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను ముద్దాడాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో మూడో సీడ్ అల్కారజ్ 6-3, 2-6, 5-7, 6-1, 6-2తో అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)పై పోరాడి గెలిచాడు. 2022లో యూఎస్ ఓపెన్, 2023లో వింబుల్డన్ నెగ్గిన కార్లోస్‌కు ఇది మూడో గ్రాండ్‌స్లామ్ టైటిల్. ఈ క్రమంలో మూడు వేదికల్లో విజేతగా నిలిచిన పిన్న వయస్కుడిగా స్పెయిన్ బుల్ రఫెల్ నడాల్ (22 ఏళ్ల 5 నెలలు) రికార్డును అల్కారజ్ (21 ఏళ్లు) అధిగవించాడు. 2004 తర్వాత బిగ్-3లో కనీసం ఒక్కరుకూడా లేకుండా జరిగిన ఈ ఫైనల్లో ఇరువురూ హోరాహోరీగా తలపడ్డారు. వరుసగా రెండు సెట్లు నెగ్గిన జ్వెరెవ్.. ఆ తర్వాత పట్టుకోల్పోయాడు. దీంతో 2020 యూఎస్ ఓపెన్ ఫైనల్లో ఓడిన అలెగ్జాండర్ మరోసారి రన్నరప్‌గా సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

పట్టువదలని కార్లోస్: ఆరంభంలో దూకుడుగా ఆడిన అల్కారజ్ తొలి సెట్‌ను సునాయాసంగా సొంతం చేసుకొన్నాడు. ఐదో గేమ్‌లో ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసిన అల్కారజ్ 6-3తో సెట్‌ను సొంతం చేసుకొన్నాడు. అయితే, రెండో సెట్‌లో పుంజుకొన్న అలెగ్జాండర్ ఐదో గేమ్‌లో కార్లోస్ సర్వీస్‌ను బ్రేక్ చేసి 3-2తో ముందంజ వేశాడు. ఇక్కడి నుంచి వరుసగా గేమ్‌లు నెగ్గి సమం చేశాడు. మూడో సెట్‌లో అల్కారజ్ బ్రేక్ పాయింట్‌తో 4-2తో ఆధిక్యం సాధించినా.. పట్టువదలని జ్వెరెవ్ పోరాడి 5-5తో సమం చేశాడు. మరోసారి ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసిన అలెగ్జాండర్ 7-5తో సెట్‌ను దక్కించుకొన్నాడు. కానీ, నాలుగో సెట్‌లో జూలు విదిల్చిన అల్కారజ్ 4-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. అయితే, ఐదో గేమ్‌లో ప్రత్యర్థి సర్వీస్‌ను జ్వెరెవ్ బ్రేక్ చేసినా.. ఆ తర్వాత వరుసగా రెండు గేమ్‌లు గెల్చిన కార్లోస్ సెట్‌ను తన ఖాతాలో వేసుకొన్నాడు. దీంతో మ్యాచ్ ఫలితం ఐదో సెట్‌కు దారి తీసింది. నిర్ణాయక సెట్‌లో అల్కారజ్ జోరు ముందు జ్వెరెవ్ నిలవలేకపోయాడు. మూడోగేమ్‌లోనే బ్రేక్ పాయింట్ సాధించిన కార్లోస్ 2-1తో పైచేయి సాధించాడు. ఆ తర్వాత ఇద్దరూ తమతమ సర్వీస్‌లను నిలబెట్టుకొన్నారు. కానీ, ఏడో గేమ్‌లో మరోసారి ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసిన అల్కారజ్.. ఆ తర్వాతి గేమ్‌లో గెలిచి చాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకొన్నాడు.

రజతంతో మెరిసిన సురభి



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): సురేంద్ర సింగ్ స్మారక జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ షూటర్ సురభీ భరద్వాజ్ రజతంతో మెరిసింది. భోపాల్‌లో జరిగిన ఈ పోటీల్లో 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో సురభి వెంట్రుకవాసిలో స్వర్ణం కోల్పోయింది. రాజస్థాన్ షూటర్ మణిని కౌశిక్ 621.9 పాయింట్లతో పసిడి పతకం కొల్లగొట్టగా, సురభి 621.8 పాయింట్లతో ద్వితీయ స్థానానికి పరిమితమైంది.

బిజినెస్

23,600 పైన బుల్లిష్

(జూన్ 10-14 తేదీల మధ్య వారానికి)



డా. భువనగిరి అమర్‌నాథ్ శాస్త్రి

టెక్ స్కోప్

నిఫ్టీ గత వారం 23,339-21,281 పాయింట్ల మధ్యన కదలాడి 759 పాయింట్ల లాభంతో 23,290 వద్ద ముగిసింది. ఈ వారాంతంలో 23,600 కన్నా పైన ముగిస్తే స్వల్పకాలానికి బుల్లిష్ అవుతుంది.

- 20, 50, 100, 200 రోజుల చలన సగటు స్థాయిలు 22,881, 22,683, 22,755, 22,521 వద్ద ఉన్నాయి. ఇవి నిరోధ, మద్దతు స్థాయిలుగా నిలుస్తాయి. 50 డీఎంఏ 200 డీఎంఏ కన్నా పైన ఉండడం దీర్ఘకాలిక బుల్లిష్ ట్రెండ్ సంకేతం.

బ్రేకౌట్ స్థాయి: 23,600 బ్రేక్‌డౌన్ స్థాయి: 22,000

నిరోధ స్థాయిలు: 23,500, 23,600, 23,700 (23,400 పైన బుల్లిష్)

మద్దతు స్థాయిలు: 23,100, 23,000, 22,900 (23,200 దిగువన బేరిష్)

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



10వ తేదీ			
హైదరాబాద్	500	విజయవాడ	475
వరంగల్	502	గోదావరి	470
చిత్తూరు	523	విశాఖపట్నం	475
		దజను గుడ్లు రూ. 72	



భారత పౌర విమానయానం అదుర్స్

పోటీతో ప్రయాణికులకు మరింత మేలు.. ఎమిరేట్స్ ఎయిర్‌లైన్ సీసీఓ అద్నాన్

దుబాయ్: భారత పౌర విమానయాన మార్కెట్ పురోభివృద్ధిపై ఎమిరేట్స్ ఎయిర్‌లైన్ సంస్థ అత్యంత ఆశాభావం వ్యక్తం చేసింది. అయితే మార్కెట్ పెరుగుదలకు అనుగుణంగా భారత్-యూఏఈ మధ్య విమాన సర్వీసులు పెరగక పోవడంపై ఆ సంస్థ డిప్యూటీ ప్రెసిడెంట్, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ (సీసీఓ) అద్నాన్ కజిమ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. దుబాయ్‌లో జరిగిన ఐఏటీఏ వార్షిక సర్వసభ్య సమావేశానికి హాజరైన ఆయన పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం చెప్పారు. భారత్‌లో మరిన్ని పౌర విమానయాన సంస్థలను అనుమతిస్తే పోటీ పెరిగి ప్రయాణికుల తమకు ఇష్టమైన ఎయిర్‌లైన్‌ను ఎంచుకునే సౌలభ్యం ఏర్పడుతుందన్నారు. ప్రస్తుతం రెండు దేశాల విమానయాన సంస్థలు వారానికి 1.3 లక్షల సీట్ల సామర్థ్యంతో విమాన సర్వీసులు నడుపుతున్నా, రద్దీ తగ్గడం లేదన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సీట్ల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందని కజిమ్ తెలిపారు.

స్టార్ అలయెన్స్‌తో మేలు: ఎయిర్ ఇండియా-లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ మధ్య ఉన్న భాగస్వామ్య ఒప్పందం రెండు విమానయాన సంస్థల ప్రయాణికులకు మేలు చేస్తుందని ఇదే సదస్సుకు హాజరైన స్టార్ అలయెన్స్ గ్రూప్ సీఈఓ థియో పనాజియోటౌలియాస్ అన్నారు. ఈ భాగస్వామ్యంతో ప్రపంచంలోని 50 ప్రముఖ విమానాశ్రయాల్లో 26 విమానయాన సంస్థల సేవలను ప్రయాణికులు వినియోగించుకునేందుకు వీలవుతుందన్నారు. మరిన్ని భారత విమానయాన సంస్థలు స్టార్ అలయెన్స్‌లో చేరాలని కోరుతున్నట్టు తెలిపారు.

లాభాలకు చేరువలో: అకాశ ఎయిర్

తమ సంస్థ లాభాలకు చేరువలో ఉందని దుబాయ్ ఐఏటీఏ వార్షిక సదస్సుకు హాజరైన ఆకాశ ఎయిర్ వ్యవస్థాపకుడు ఆదిత్య ఘోష్ తెలిపారు. దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలకు మరిన్ని విమాన సర్వీసులు ప్రారంభించే యోచన ఉందన్నారు. ఇదే సమయంలో దేశంలోని ద్వితీ, తృతీయ శ్రేణి నగరాలకూ తమ సర్వీసులు విస్తరిస్తామన్నారు. ఈ నెల 15 నుంచి జెడ్డాకు తమ విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని ఘోష్ తెలిపారు.

సంస్కరణల బాట మరువద్దు మోదీజీ

పారిశ్రామిక వర్గాలు

న్యూఢిల్లీ: భారత ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేయడం పట్ల పారిశ్రామిక, వాణిజ్య వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. మరిన్ని సాహసోపేత సంస్కరణలతో వికసిత్ భారత్‌కు ప్రధాని మోదీ పునాదులు వేస్తారని ఆశిస్తున్నట్టు తెలిపాయి. 'వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసినందుకు నరేంద్ర మోదీజీకి అభినందనలు. దేశ అభివృద్ధి, సౌభాగ్యాలకు మీరు ఈ కాలాన్ని వినియోగిస్తారని ఆశిస్తున్నా' అని మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రగతిశీల విధానాలతో ప్రధాని మోదీ ఈ కాలాన్ని వికసిత్ భారత్‌కు గట్టి పునాదులు వేసేందుకు ఉపయోగిస్తారని ఆశిస్తున్నాం' అని ఫిక్కీ జాతీయ అధ్యక్షుడు అనిష్ షా ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. అసోచామ్ సెక్రటరీ జనరల్ దీపక్ సూద్, పీడబ్ల్యూసీ ఇండియా చైర్‌పర్సన్ సంజీవ్ కృష్ణన్ కూడా ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు.

కాకినాడలో నానో ఫెర్టిలైజర్ ప్లాంట్ ప్రారంభం

కోరమాండల్ ఇంటర్నేషనల్



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): కోరమాండల్ ఇంటర్నేషనల్ నానో ఎరువుల విభాగంలోకి ప్రవేశించింది. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడలో ప్రత్యేకంగా ఫెర్టిలైజర్ ప్లాంట్ ఏర్పాటు చేసింది. ఆదివారం నాడు ఈ ప్లాంట్‌ను కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకరసుబ్రమణియన్ ప్రారంభించారు. ఈ ప్లాంట్ ప్రారంభంతో కంపెనీ కొత్తతరం ఎరువుల విభాగంలోకి ప్రవేశించిందని సుబ్రమణియన్ అన్నారు. ఏటా కోటి సీసాల నానో ఎరువుల ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్లాంట్ ఏర్పాటు చేశారు. కాకినాడ ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే ఈ ఎరువులను గ్రోమోర్ నానో డీఏపీ, గ్రోమోర్ నానో యూరియా పేర్లతో మార్కెట్ చేయనుంది.

ఇన్‌స్టంట్ దోశ, ఇడ్లీ పిండిపై 18% జీఎస్‌టీ

న్యూఢిల్లీ: ఇన్‌స్టంట్ దోశ, ఇడ్లీ, గారెల పిండి మరింత భారం కానున్నాయి. ఈ ఉత్పత్తులు 18 శాతం జీఎస్‌టీ పరిధిలోకి వస్తాయని గుజరాత్ అప్పిలేట్ అథారిటీ ఫర్ అడ్వాన్స్ రూలింగ్ (జీఏఏఏఆర్) స్పష్టం చేసింది. ఉత్తర భారతంలో ఎక్కువగా వినియోగించే ఈ పిండి ఉత్పత్తులు ఐదు శాతం జీఎస్‌టీ పరిధిలోకి వస్తాయన్న కిచెన్ ఎక్స్‌ప్రెస్ ఓవర్సీస్ లిమిటెడ్ అనే కంపెనీ వాదనని జీఏఏఏఆర్ తోసిపుచ్చింది. ఇన్‌స్టంట్ ఇడ్లీ, దోశ, గారెల పిండి తయారీలో ఉప్పు, చక్కెర, కొన్ని మసాలా దినుసులు కలుపుతుండటంతో ఇవి 18 శాతం జీఎస్‌టీ పరిధిలోకే వస్తాయని స్పష్టం చేసింది.

కార్ల ఎగుమతుల్లో మారుతి జోరు

న్యూఢిల్లీ: భారత్ నుంచి కార్ల ఎగుమతులు గత నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో నికరంగా 2,67,708 యూనిట్ల మేరకు పెరిగినట్టు పరిశ్రమ గణాంకాలు తెలుపుతున్నాయి. పెరిగిన ఎగుమతుల్లో 70 శాతం వాటా మారుతి సుజుకీ కంపెనీదేనని అంటున్నారు. మారుతి కంపెనీ ఎగుమతులు నికరంగా 1,85,774 యూనిట్లు పెరిగాయి. దేశీయ కంపెనీలు 2020-21లో 4,04,397, 2021-22లో 5,77,875, 2022-23లో 6,62,703, 2023-24లో 6,72,105 కార్లను ఎగుమతి చేశాయి. కొత్తగా మరిన్ని మోడళ్లు ప్రవేశపెట్టడం, ప్రపంచ ప్రమాణాలకు కట్టుబడడం, టయోటాతో భాగస్వామ్యం తమకు కలిసి వచ్చిందని మారుతి సుజుకీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ భారతి అన్నారు.

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	139	గోదావరి	141
వరంగల్	139	విజయవాడ	141
కరీంనగర్	139	గుంటూరు	141
మహబూబ్‌నగర్	139	ఒంగోలు	141
కర్నూలు	139	చిత్తూరు	154
విశాఖపట్నం	130		

అప్రమత్తతే మేలు !

ఈ వారం మదుపరులు అప్రమత్తంగా ఉండటం మంచిది. ఇప్పటికే దేశీయ బెంచ్‌మార్క్ సూచీలు జీవితకాల గరిష్ఠాలకు చేరుకున్నాయి. మరి కొంత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే వాల్యుయేషన్స్ పెరగటంతో సమీప భవిష్యత్తులో కరెక్షన్‌కు ఆస్కారం ఉంది. సూచీలు కరెక్షన్‌కు గురయితే విలువైన షేర్లు ఆకర్షణీయమైన ధరల్లో లభిస్తే పెట్టుబడి పెట్టొచ్చు. ఈ వారం నిఫ్టీకి 23,150 వద్ద మద్దతు స్థాయి లుండగా 23,400 వద్ద నిరోధ స్థాయిలున్నాయి. మరోవైపు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు మళ్లీ పొజిషన్లు తీసుకుంటున్నారు.

స్టాక్ రికమండేషన్స్

ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా: సుదీర్ఘకాలం అప్‌ట్రెండ్‌లో కొనసాగిన ఈ కౌంటర్‌లో ఈ మధ్యనే దిద్దుబాటు జరిగింది. మంచి బాటమ్ ఏర్పడింది. గత శుక్రవారం ఈ షేరు 9.47 శాతం లాభంతో రూ.76.85 వద్ద ముగిసి ఆల్‌టైమ్ హై బ్రేక్ చేసింది. నిఫ్టీతో పోలిస్తే మెరుగైన ప్రదర్శన కనబరుస్తోంది. మదుపరులు ఈ కౌంటర్‌లోకి రూ.77 స్థాయిలో ప్రవేశించి రూ.85/94 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.75 స్థాయిని స్టాప్ లాస్‌గా పెట్టుకోవాలి.

టాటా మోటార్స్: జీవితకాల గరిష్ఠానికి చేరిన ఈ షేరు ప్రస్తుతం కరెక్షన్ దశలో ఉంది. సైడ్‌వేస్‌లో సాగుతున్నప్పటికీ రిలేటివ్ స్ట్రెంత్ బాగానే ఉంది. ఈ షేరుకు రూ.950 స్థాయిలో కీలక మద్దతు లభించింది. గత శుక్రవారం ఈ షేరు 3 శాతం లాభంతో రూ.970 వద్ద క్లోజైంది. ఇన్వెస్టర్లు ఈ కౌంటర్‌లో రూ.950/970 స్థాయిల్లో పొజిషన్ తీసుకుని రూ.1,050/1,120 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.925 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

విప్రో: ఈ స్టాక్‌లో చాలా సానుకూలతలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరి మూడో వారం నుంచి పతనమవుతున్న ఈ షేరుకు రూ.441 వద్ద మద్దతు లభించింది. చివరి మూడు సెషన్లలో భారీ వాల్యూమ్స్‌తో క్యాండిల్స్ ఫామ్ అయ్యాయి. గత శుక్రవారం ఈ షేరు 5.11 శాతం లాభంతో రూ.484 వద్ద క్లోజైంది. మదుపరులు ఈ కౌంటర్‌లోకి రూ.480 శ్రేణిలో ప్రవేశించి రూ.525/555 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.460 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్: కొద్ది రోజుల క్రితం జీవితకాల గరిష్ఠాలను తాకిన ఈ షేర్లు ప్రస్తుతం స్వల్పకాల డౌన్‌ట్రెండ్‌లో ఉన్నాయి. అయితే చివరి మూడు సెషన్లలో బలమైన ప్రైస్ యాక్షన్ జరిగింది. ఇన్వెస్టర్లు కొనుగోళ్లు చేపట్టడంతో అప్పర్ బొలింజర్ బ్యాండ్ బ్రేక్ అయ్యింది. గత శుక్రవారం ఈ షేరు 2.89 శాతం లాభంతో రూ.6,061 వద్ద స్థిరపడింది. ఈ కౌంటర్‌లో మూమెంటమ్ ఇన్వెస్టర్లు రూ.6,050 స్థాయిలో ఎంటరై రూ.6,190/6,225 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.6,010 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

టైటాన్: ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరుకున్న ఈ షేరు ఐదు నెలలుగా డౌన్‌ట్రెండ్‌లో కొనసాగుతూ వస్తోంది. అయితే రూ.3,200 స్థాయిలో కీలక మద్దతు లభించింది. డబుల్ బాటమ్ ఫామ్ ఏర్పడింది. గత శుక్రవారం ఈ షేరు 3.68 శాతం లాభంతో రూ.3,444 వద్ద ముగియటంతో బలమైన క్యాండిల్ ఏర్పడింది. మదుపరులు ఈ కౌంటర్‌లో రూ.3,440/3,420 స్థాయిలో పొజిషన్ తీసుకుని రూ.3,650 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.3,380 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.



\- మూర్తి నాయుడు పాదం,
మార్కెట్ నిపుణులు, నిఫ్టీ మాస్టర్
niftymasterlive@gmail.com

నోట్ : పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ముందు మదుపరులు తమ ఫైనాన్షియల్ అడ్వైజర్ల సలహాలు తీసుకోవాలి.

23,350 స్థాయి కీలకం

టెక్ వ్యూ



వి. సుందర్ రాజా

నిఫ్టీ గత వారం ప్రారంభంలో 730 పాయింట్ల లాభంతో 23,300 వరకు వెళ్లినా మంగళవారం బేరిష్‌గా మారి 2,000 పాయింట్ల భారీ నష్టంతో 21,300 వరకు దిగజారింది. కాని తదుపరి మూడు రోజుల్లో మంచి రికవరీ సాధించి చివరికి గత వారంతో పోల్చితే 760 పాయింట్ల లాభంతో 23,300 సమీపంలో జీవితకాల గరిష్ఠ స్థాయిల్లో ముగిసింది. మార్కెట్ గత వారం టెక్నికల్ పుల్‌బ్యాక్ అనంతరం ఈ కీలక స్థాయిలో నిలదొక్కుకోవడం పాజిటివ్ ట్రెండ్ సంకేతం. మిడ్‌క్యాప్-100 సూచీ ఇంట్రాడేలో 4,400 పాయింట్లు నష్టపోయినా చివరికి 1,500 పాయింట్ల లాభంతో ముగియగా స్మాల్‌క్యాప్-100 సూచీ 520 పాయింట్ల లాభంతో ముగిసింది. నిఫ్టీ ఈ వారంలో అప్రమత్త ధోరణిలో ప్రారంభమై గత వారం గరిష్ఠ స్థాయి 23,300 వద్ద పరీక్ష ఎదుర్కొనవచ్చు.

బుల్లిష్ స్థాయిలు: గత వారం ఆకస్మికంగా బలమైన బౌన్స్‌బ్యాక్ సాధించినందు వల్ల గరిష్ఠ స్థాయిలో కన్సాలిడేషన్ ఏర్పడవలసి ఉంది. పాజిటివ్ ట్రెండ్ ఏర్పడినట్టయితే నిరోధ స్థాయి 23,350 కన్నా పైన నిలదొక్కుకోవాల్సి ఉంది. ఆ పైన మరిన్ని కొత్త శిఖరాలకు ప్రయాణం సాగిస్తుంది. మానసిక అవధి 23,550.

బేరిష్ స్థాయిలు: నిఫ్టీ గత వారం 23,000 పాయింట్లను దాటినందు వల్ల సానుకూలత కోసం ఈ స్థాయి కన్నా పైన నిలదొక్కుకోవాల్సి ఉంది. విఫలమైతే బలహీనతకు ఆస్కారం ఉంటుంది. ప్రధాన మద్దతు స్థాయిలు 22,700, 22,450.

బ్యాంక్ నిఫ్టీ: ఈ సూచీ గత వారం 5,000 పాయింట్ల మేరకు ఇంట్రా వీక్ కరెక్షన్ సాధించినా బౌన్స్‌బ్యాక్ సాధించి చివరికి 820 పాయింట్ల లాభంతో 49,900 వద్ద ముగిసింది. 50,000 పాయింట్ల వద్ద పరీక్ష ఎదుర్కొనబోతోంది. ఆ పైన నిలదొక్కుకున్నట్టయితే నిరోధ స్థాయిలు 50,600, 51,200. బలహీనపడితే ప్రధాన మద్దతు స్థాయి 49,000.

పాటర్న్: మార్కెట్ గత వారం కీలకమైన 100, 200 డీఎంఏల వద్ద రికవరీ సాధించింది. మరోసారి ఓవర్‌బాట్ స్థితిలో ప్రవేశించబోతోంది. 23,000 వద్ద "అడ్డంగా ఏర్పడిన సపోర్ట్ ట్రెండ్‌లైన్" వద్ద గట్టి మద్దతు ఉంది. అప్‌ట్రెండ్‌లో సానుకూలత కోసం ఇక్కడ నిలదొక్కుకోవాలి.

టైమ్: ఈ సూచీ ప్రకారం మంగళవారం తదుపరి మైనర్ రివర్సల్ ఉంది.

సోమవారం స్థాయిలు	
నిరోధం : 23,310, 23,350	
మద్దతు : 23,200, 23,120	

www.sundartrends.in

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Madikonda Village, Hanamkonda (Mdl), Warangal (Dist.), Editor: **K. Srinivas.** Ph. No. (0870) 2100480/84,
RNI No:APTEL/2003/9741, **Managing Director : Vemuri Radha Krishna** Founder: K.L.N.Prasad.



SCALING NEW HEIGHTS in JEE ADVANCED 2024

50 YEARS OF BRILLIANCE

All India Rank	Name	R.No.
8	G.NAVEEN	246161014 (R)
36	P.RAKESH KUMAR	246025153 (R)
39	K.VINOD	246146088 (R)
123	J.SNEHITH SANDESH	246192185 (R)
125	V.RAMBABU	246174019 (R)
127	V.VEDAVACHAN REDDY	246029007 (R)
133	J.SHRETHAN REDDY	246195007 (R)
135	S.ARUN SINGH	246150386 (R)
157	B.DINESH	246177009 (R)
185	M.VENKATESHWARLU	246194092 (R)
299	D.KARTHIK	246018009 (R)
323	T.AKHIL NAIK	246175113 (R)
324	K.SREERAM REDDY	246195226 (R)
397	B.ESHWARI	246197150 (R)
450	N.NITHIN	246195114 (R)
598	D.PRAGNA TEJA	246197108 (R)
621	W.VERONIKA HASINI	246192298 (R)
654	P.NIHAL SRIVATSAV	246196001 (R)
689	T.TEJASWI	246200036 (R)
708	B.RAJESH	246146013 (R)
737	D.NIHARIKA	246160036 (R)
737	B.ANAND SAI	246163068 (R)
751	V.KRANTHI KIRAN	246138023 (R)
901	V.HARILAL	246118153 (R)
966	R.DEEPANSH REDDY	246197175
1003	A.BHAGAWANDAS	246157224 (R)
1043	P.NITHIN NAIK	246199082 (R)
1097	B.ABHILASH RAJU	246171283 (R)
1100	R.AADHI	246157623 (R)
1170	D.VARSHITH	246019048 (R)
1186	M.MALLU NAIK	246029567 (R)
1201	M.SAI SIDDHARDHA	246011037 (R)
1214	A.SAI CHARAN	246150195 (R)
1270	G.APARNAJINI	246197189 (R)
1276	D.MANISH	246197114

LONG TERM JEE (ADVANCED) ADMISSIONS ARE IN PROGRESS 2024-25

HYDERABAD: 8886322296, 9121307474, 9290684090, 8712612424, 8712612422, 8712604778, 8712612435, 8712612425, 8712612433 | **WARANGAL:** 9642117378 | **VIJAYAWADA:** 8142111302 | **VIZAG:** 9052222274, 9154854707 | **GUNTUR:** 9154854694 | **TIRUPATI:** 9154854699 | **NELLORE:** 9154854696 | **ANANTHAPURM:** 9154854691 | **KURNOOL:** 9154854695 | **NIZAMABAD:** 9642117110, 096421 15777 | **SRIKAKULAM:** 9154854697 | **BHIMAVARAM:** 9642223762, 7331122579 | **RAJAHMUNDRY:** 9154854693 | **KARIMNAGAR:** 9642117335 | **NALGONDA:** 9573927070 | **ONGOLE:** 8712609156 | **KHAMMAM:** 9121155002 | **ADILABAD:** 9154854690 | **KOTHAGUDEM:** 9154854692 | **NIRMAL:** 9642117835 | **HOSAPETE:** 9154854713.

SR Educational Academy

TELANGANA ● ANDHRA PRADESH ● KARNATAKA

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 | సంచిక (Issue) : 72 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె.ఉ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | వరంగల్

Warangal | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

తెలుగు రాష్ట్రాలు గర్వించేలా... తెలుగు విద్యార్థి గర్వపడేలా...

Infinity Learn

IIT JEE ADVANCED ఫలితాల్లో శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థుల విశ్వరూపం

(మాదాపూర్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లు)

ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS

ఆలిండియా RANK	Name	H.T. NO
1	BIBASWAN BISWAS*	245058146 (SC)
3	SALLURI VIVEK	246133127 (SC)
4	VASANTA SRIRAJ	246162238 (ST)
5	HIMANSHU THALOR*	242050438 (OBC)
6	RAJDEEP MISHRA*	241016176
8	P V S D SAI MOHITH	246008172 (EWS)
9	M E VENKATA PARTHIV	246162250 (EWS)
10	A S S D B SIDHVIK SUHAS	246119101

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో శ్రీచైతన్య సాధించిన టాప్ 1000లోపు 203 ర్యాంకులు

RANK	Name
106	ADITYA ADHANA
112	CHELLURI CHAKRADHAR
120	VAIDIK
122	POTTA NISWANTH
123	SREEKANTH M
124	AYUSH GANGAL
125	MANOJ SOHAN GAJULA
135	ANVESH SUBHAM PRADHAN
142	MEDIKONDURI AARYAN SRIRAM
145	KRISHNA AGRAWAL
149	VISHARAD SRIVASTAVA
150	AKASH KUMAR
152	ARYAN GUPTA
154	BATCHU ADWAITH
156	AARUSH
160	ARCHIT RAHUL PATIL
164	ABHINAV V
165	MARADANA SAI SIVA LOCHAN
167	DORISALA SRINIVASA REDDY
169	KASAVAJJALA SAI SHREYAS
172	P NIKHIL CHANDRA
175	PALAGIRI SATHISH REDDY
178	KRISH JAIN
180	SOHAM DANGE
181	YALAMARTHI SATYA SRI NEELESH
183	GADE V S S R K TEJAS REDDY
185	REDDI ANIL
192	MAVURU JASWITH
204	GUNTAKANTI SAI GOUTHAM
206	INAPAKURTI RAJESH
207	AIKLAVYAVEER SINGH RANA
210	GAUTHAM TATHANDA
213	T SAI DHEERAJ
214	AKARSH RAJ SAHAY
215	YENDIKATLA TAGORE RAVINDRA SREE
219	SHREYAS ASTHANA
223	GURRAM HARI CHAITANYA
224	ARMAN SINGHAL
227	KUMARAKALVA PRABHAKAR REDDY
228	RACHIT AHUJA
233	KONDREDDY SAI HANEESH REDDY
235	MUDDA MANIKANTA PRUTHVI RAJ
238	JULAPELLY HANIKAR RAO
242	AVTANSH GARGYA
244	SIDDU CHANDRA TEJA
248	INESH AGGARWAL
249	SALLURI VIVEK
252	GOLLA LEKHA HARSHAA
253	DESU G V N S ARYA CHARAN
259	PALAKSH GOYAL
260	DIVYAANSH PANKAJ NARKHEDE
264	ARNAV GARG
274	KODALI RAMANA GOPAL
275	SIDDHANT AGRAWAL
283	DHRUV GAUD
297	SHREYAS BALLATIGI
299	ADITHYA A
304	SHUBHRADEEP PAUL
308	KUNTIMADDI HARI HARA TEJA
311	MD KHAJA GHOUSE MOHIUDDIN
318	SHUTARSHI TRIPATHI
326	DHARUKONDA SRINIDHI
333	MURARI GANESH SAI
334	GUNDA GNANESH
339	YASH VASHISHT
353	SIKHAKOLLI GURU SAI TEJA
355	VENNELA NITHEESH KUMAR
369	YASHDEEP SINGH
379	ALAPATI PURNA PRITAM REDDY
384	TUSHAR
393	POLAMARASETTY KARUNYA
395	KESHAV NAVANDAR
399	ANNEPU SATWIK
401	RAMANATHI SRI HARINATH
402	KOTHA HARDHIK REDDY
405	BETHI PRIYESH REDDY
406	THORAT ARNAV GORAKSHNATH
410	AVVARU YASASVI
420	ANNAREDDY VENKATA TANISH REDDY
421	SANVI JAIN
431	AILONI SAHASRANSH REDDY
435	GURNOOR SOHAL
436	RAMIREDDYGARI SURENDHAR REDDY
440	KUSUKUNTLA VISHAL REDDY
454	THAMATAM JAYADEV REDDY
465	ANJAN SINGLA
467	SHUBHAJEET DAS
470	KRISH NARSARIA
481	ANURAG KISHOR PATIL
484	PRABHNOOR
494	VASANTA SRIRAJ
495	VISHRUT GURRALA
508	KAMJULA SUMANTH REDDY
509	DEVESH MARYA
519	SATHVIK PRABHU
522	SANNAPUREDDY RAHUL REDDY
525	RAHUL RAO
544	NIKET GARG
551	KESHAV KAUSHIK
556	LUKKA AKSHARA
573	SUVIT VISHWAKARMA
579	PANCHANENI ASHWIN RAO
591	SHOURYA AGARWAL
599	PULIGADDA SUHAS
600	GOLLAPALLI SURYA VENKATA MANIDEEP
604	CHIRUVELLA GAGAN CHANDRA SAI RAM
617	BOREDDY SRI SAI ABHINAV REDDY
620	LAKSHIT JAIN
645	SRINIVAS REDDY GUNTAKA
647	ADITYAVARDHAN SRIVASTAVA
658	KAKUMANU DHANUSH
662	RACHIT TUSHARBHAI JANI
670	DASARI UPENDRA
671	KARTIK GOYAL
685	PEDAPROLU LAKSHMI KUSHAL
690	KOLLI SURYA SHASHANK
693	THOTA DHEERAJESWAR
694	MARISETTI SAI CHARAN
696	IBTESAM AHMED
704	MUTHYAPU MANVIK
708	CHESTA JAIN
712	YERRAMAGARI RAM CHARAN GOUD
713	BOOSARAJU SACHIN
714	JALAGAM SAI RISHITH
716	SUJAL SATISH MOTAGI
720	THIRAPATI PRUDHVI REDDY
724	LAKSHAY KUMAR
725	BUGADA ROOPANSHA
729	KANAKALA JASWANTH KUMAR
740	PRIYAL PATEL
764	ADISH GUPTA
767	NANNAPANENI HARSHA KIRAN
772	NITHISH B
779	BUDDA TANMAY
780	MOYYA HARSHA VARDHAN
784	AYUSH RAI
787	GOLLA SHRIRAM
792	KALLU VENKATA PRASUN
795	AARON JASON BAPTIST
802	KOLLI KARNAKAR REDDY
803	RAMALINGAM NAIDU ALLU
804	NEELA PRATHIK KUMAR
807	DOVINDU SIDHARTHA REDDY
808	DHRUV MUNDRA
809	SAGARIKA SINHA
813	MOHAMMAD ASAD UR RAHMAN NISAR
836	ADITYA GARG
838	SWAMINATH SHIJU
839	PAKALA TARUN REDDY
844	ERANKI VENKATA JHANANI
845	VADDAMANU AAKASH AADHITHYA
846	PUNEETH NETTEM
852	KONCHADA HARSHITH SUBUDHI
873	CHALLARAPU ABHIRAM
874	RISHABH PARWAL
879	KORADA JAYAVARDHAN
880	PATURI HEMANTH SAI
891	DHAIRYA GOYAL
898	M B THEJESSHWAR
899	VINAYAK CHANDRA SRIVASTAVA
909	LEKHYA PILLARIKUPPAM
926	RATTANDEEP SINGH PUAR
928	PENUGONDA VENKATA SRINIVAS
929	HARI SAI SRI TEJA DIKSHITH
935	PONNAGANTI PAVAN KUMAR
944	KARRI VENKATA KARRENNA VYBHAV
945	RAMAGIRI SATHWIK
973	MUTHU S
976	NALLA NANDAN SANTOSH
997	NIHAR CHOUHAN
998	LAKKIREDDY DIXIT REDDY
999	TELAGAMSETTY MANIKANTA SAI
1000	PEMMASANI SRINAADO

Congratulations

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

IIT-JEE MAIN & ADVANCED LONGTERM 2025

క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం

ADMISSIONS OPEN

HYDERABAD
- BOYS RESIDENTIAL - 91000 65899 / 91774 22235 / 87126 00768 / 87126 00769
- GIRLS RESIDENTIAL - 91770 46533 / 91000 91871 / 89779 05063 / 89779 05064
- DAY SCHOLARS - 99486 76603 / 98661 08338

ALL INDIA / STATE RANKS	JEE MAIN-2024	JEE ADV-2024	AP EAPCET	TS EAPCET
<=2500	100%	100%	80%	80%
<=5000	100%	100%	60%	60%
<=10000	75%	75%	30%	30%
<=20000	50%	50%	20%	20%
SC/ST/PW BEST RANKERS	60%	60%		

*Best of one is taken into Consideration

Scan QR code for WEBSITE

ADMISSIONS OPEN
Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
COACHING CENTRES
www.srichaitanyaknowledgehub.com

- KUKATPALLY : 91774 44352
- AMEERPET : 95151 11054
- KONDAPUR : 95151 11428
- VISAKHAPATNAM : 91774 44307
- DILSUKHNAGAR : 91774 44326
- HIMAYATNAGAR : 91774 44341
- TRIMULGHERRY : 91774 44837

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10 +8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 72 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె.ఉ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | వరంగల్

Warangal |Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

నేడు బల్దియాలో ప్రజావాణి

వరంగల్ కార్పొరేషన్, జూన్ 9: నగర ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ప్రతీ సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఎన్నికల కోడ్ కారణంగా కొద్ది రోజులుగా వాయిదా పడిన విషయం తెలిసిందే. ఎన్నికల్ కోడ్ ముగియడంతో సోమవారం బల్దియాలో ఉదయం 10 గంటల నుంచి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్టు నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యలు వెల్లడించేందుకు ఉదయం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయానికి వచ్చి ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఎస్సార్ ప్రభంజనం

- జాతీయ స్థాయిలో 8వ ర్యాంకు కైవసం
- 22 మందికి వెయ్యి లోపు ర్యాంకులు

వివరాలు: 2లో..



జాతీయ స్థాయిలో 8వ ర్యాంకు సాధించిన జి. నవీన్

కడతేరనున్న 'ధరణి' కష్టాలు



- భూ సమస్యలపై సర్కారు దృష్టి
- పోర్టల్‌లో ఆర్డీవో, తహసీల్దార్లకు లాగిన్ సౌకర్యం
- కలెక్టర్ ఆఫీసుల్లో డ్యాష్ బోర్డులు
- ఉమ్మడి జిల్లాలో 30వేల దరఖాస్తులు పెండింగ్
- పాత రికార్డుల పరిశీలనకు అధికారుల కసరత్తు
- గత బీఆర్ఎస్ సర్కారు నిర్వాకంతో ప్రహసనంగా ధరణి
- ఎట్టకేలకు దరఖాస్తులకు మోక్షం.. అన్నదాతల్లో ఆనందం

అసెంబ్లీ, లోక్‌సభ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనపై దృష్టిపెట్టనుంది. ముఖ్యంగా తన ముందున్న తక్షణ కర్తవ్యమైన ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని చేపట్టబోతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్న సంకల్పాన్ని తీసుకున్నది. ముందుగా దరఖాస్తుల పరిష్కారంలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించే పనిలో పడింది. ఈ నెలాఖరునాటికి జీఎల్ఏ, టీఎం-33లతో పాటు స్పెషల్ డ్రైవ్ దరఖాస్తులను పరిష్కరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రత్యేక డ్రైవ్‌లో తీసుకున్న దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నారు. దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటనల పాటు పాత రికార్డులను పరిశీలించాలని నిర్ణయించారు.

హనుమకొండ, జూన్ 8 (ఆంధ్రజ్యోతి): గతంలో చేపట్టిన రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాలా వరకు భూముల సమస్యలు ఏర్పడ్డాయి. పాస్‌బుక్‌లు రాకపోవడం, మిస్సింగ్ సర్వేనెంబర్లు, నిషేధిత భూముల జాబితాలో చేర్చడం, ఇలా ఎన్నో సమస్యలు ఏర్పడ్డాయి. గతంలో ధరణిని తహసీల్దార్, ఆర్డీవో స్థాయిలో ఏమీ చేయలేని పరిస్థితి ఉండేది. ఏదైనా దరఖాస్తు చేసుకుంటే నేరుగా కలెక్టర్‌కే దరఖాస్తు చేసుకోవలసి వచ్చేది. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం అన్ని సమస్యలకు సంబంధించిన మాడ్యూల్స్‌ను ప్రభుత్వం ఆర్డీవో, తహసీల్దార్లకు ఇచ్చింది. పెండింగ్ దరఖాస్తులపై రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేసేందుకు ప్రభుత్వం కలెక్టరేట్‌లతో పాటు ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో డ్యాష్‌బోర్డులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ బోర్డుల్లో ఏ రకమైన దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయనే వివరాలు వెల్లడించనున్నారు. పెండింగ్‌కు గల కారణాలను సైతం తెలియజేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

గతంలో...

గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళన పేరుతో ధరణిని తీసుకువచ్చింది. భూ రికార్డులను ధరణి పోర్టల్‌లో నిక్షిప్తం చేసింది. ధరణి వల్ల 90 శాతానికిపైగా భూ సమస్యలు పరిష్కారమయ్యాయని ప్రభుత్వం గొప్పగా చెప్పుకొచ్చింది. కానీ ఆచరణలో అది అబద్ధమని తేలింది. పైగా కొత్త సమస్యలు పుట్టుకువచ్చాయి. ధరణిలో అనేక ఆప్షన్లు లేకపోవడం సమస్యల పరిష్కారానికి అవరోధంగా మారింది. సుమారు 40 రకాల సమస్యల పరిష్కారానికి, తప్పుల సవరణకు ధరణిలో పలు మాడ్యూల్స్‌ను అందుబాటులోకి ఉంచినా క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరిగింది. తప్పుల సవరణ, మార్పులు చేర్పుల కోసం మండల కార్యాలయాల చుట్టూ రైతులు ప్రదక్షిణ చేశారు. చివరికి ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూడా వచ్చి తమ సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తులు అందచేశారు. అయినా పరిష్కారం కాలేదు. పాస్‌పుస్తకాల్లో తప్పులు, సర్వే నెంబర్ల నమోదులో ఇబ్బందులు, ఖాతా నెంబర్లు లేని భూములు, నిషేధిత భూముల జాబితా, నాలా భూమిగా నమోదు, అసైన్డ్, ఇనామ్ భూముల హక్కులు, సాగులో ఉన్నా సాగేతర భూమిగా నమోదు, మ్యూటేషన్‌కు ముందు యజమాని మరణిస్తే ఏర్పడే సమస్యలు, వారసత్వ బదిలీలు, ధరణికి ముందు రద్దయిన రిజిస్ట్రేషన్ స్లాట్లకు సర్వే సంఖ్య కాకుండా విస్తీర్ణం ఆధారంగా అవకాశం వంటి అనేక సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్నాయి. వీటికి సంబంధించి మండల కార్యాలయాల్లో వేలాది దరఖాస్తులు పరిష్కారం కాకుండా మూలుగుతున్నాయి.

అన్నదాతల్లో ఆనందం

ఆర్డీవోలు, తహసీల్దార్లకు ధరణిలో లాగిన్ వెసులుబాటు కల్పించిన నేపథ్యంలో వారిలో కలెక్టర్లు నిత్యం సమావేశాలు నిర్వహించి గ్రామాల వారీగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో కొంతకాలంగా తమ దరఖాస్తులు పరిష్కారం కాక విసిగి వేసారిన అన్నదాతల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. తహసీల్దార్ స్థాయిలో ఆధార్ తప్పులు, జెండర్, రెండు ఖాతాలు ఒకరికే ఉంటే విరాసత్, క్యాస్ట్ ఇలాంటి తప్పులను సరిదిద్దే అవకాశం లభించడం, అలాగే ఆర్డీవో స్థాయిలో నాలా కన్వర్షన్, రూ.5లక్షలలోపు మార్కెట్ విలువ ఉండే మిస్సింగ్ సర్వే నెంబర్లు, పాస్ బుక్‌రాని వారి సమస్యలు పరిష్కారానికి మార్గం సుగమమం కావడంతో ఊరట చెందుతున్నారు.

ఆర్డీవోలు, తహసీల్దార్లకు లాగిన్లు

భూ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్‌లో నమోదు చేసుకుంటే కొన్ని ఆప్షన్లు లేక అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడ్డారు. అధికారులెవరికీ ఆప్షన్లు మార్చే అధికారం లేకపోవడంతో చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఇలా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 30వేలకుపైగా దరఖాస్తులు పేరుకుపోయాయి. వీటిలో అత్యధికం జనగామ, మహబూబాబాద్ జిల్లాలోనే ఉన్నాయి. గతంలో ధరణి సమస్యలు పరిష్కరించే అధికారం కలెక్టర్లకు మాత్రమే ఉండేది. వేల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో వాటి పరిష్కారంలో తీవ్ర జరుగుతోంది. దీంతో ఆర్డీవోలు, తహసీల్దార్లకు లాగిన్ సౌకర్యం కల్పించారు. ఆర్డీవోలకు పట్టాదారు పాసు పుస్తకం లేకుండా నాలా కన్వర్షన్, ప్రభుత్వం సేకరించిన భూముల్లో సమస్యలు, ఎన్నారైలకు సంబంధించిన భూముల సమస్యలతోపాటు కోర్టు కేసుల పరిష్కారం, మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణంలో హెచ్చుతగ్గులు తదితరాలను పరిష్కరించే అధికారం అప్పగించారు. తహసీల్దార్లకు పట్టా అసైన్డ్ భూముల విరాసత్ (పౌతీ), జీపీఏ, స్పెషల్ ల్యాండ్ మ్యాటర్స్, ఖాతా మెర్జింగ్ వంటి వాటికి బాధ్యతలు అప్పగిస్తూ లాగిన్ సౌకర్యం కల్పించారు.

వారసత్వం

వారసత్వ భూములను కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా అమ్ముకునే వీలు గతంలో

మిగతా 4వ పేజీలో..

కోడలిని కొడుతుండగా అడ్డుకోబోయి..

- కొడుకు చేతిలో తల్లి హతం
- తీవ్రగాయాలతో ఎంజీఎంలో మృతి
- శాయంపేట మండలం కొప్పులలో ఘటన



అమృతమ్మ (ఫైల్)

శాయంపేట, జూన్ 9: నవమాసాలు మోసి జన్మనిచ్చిన తల్లి పట్ల కన్న కొడుకే కాలయముడయ్యాడు. క్షణికావేశంలో దాడి చేయగా తల్లి మృతి చెందింది. ఈ విషాదకరమైన ఘటన హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ ప్రమోద్‌కుమార్ కథనం ప్రకారం.. శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన మోతె పుల్లారెడ్డి - అమృతమ్మ (85) దంపతులు వ్యవసాయం చేస్తూ జీవించేవారు. వీరికి కుమారుడు తిరుపతిరెడ్డి, కుమార్తె రాణి ఉన్నారు. కొన్నేళ్ల కిందట కుమార్తెకు వివాహం చేశారు. అలాగే కుమారుడు తిరుపతిరెడ్డికి నాగమణితో వివాహం కాగా, కుమార్తె సాత్విక ఉంది. చాలా ఏళ్ల కిందట పుల్లారెడ్డి మృతి చెందగా, అమృతమ్మ వృద్ధాప్యంతో ఇంటి వద్దే ఉంటోంది.

ఈ నేపథ్యంలో శనివారం తిరుపతిరెడ్డి తన ఇంటి పక్కన ఉన్న చింత చెట్టు విషయంలో అదే గ్రామానికి చెందిన బేతు జయపాల్ రెడ్డితో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో తిరుపతి రెడ్డి భార్య నాగమణి అడ్డుపడి ఇంట్లోకి తీసుకెళ్లింది. దీంతో కోపంతో రగిలిపోయిన తిరుపతి రెడ్డి తన భార్య నాగమణిని కొట్టాడు. ఈ క్రమంలోనే తల్లి అమృతమ్మ తిరుపతిరెడ్డికి అడ్డుపడింది. దీంతో కోపోద్రిక్తుడైన తిరుపతిరెడ్డి క్షణికావేశంలో మంచం పట్టెతో అమృతమ్మ తలపై బలంగా కొట్టాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ అదేరోజు మధ్యాహ్నం అమృతమ్మ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలు కూతురు రాణి ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేయగా సీఐ రంజిత్ రావు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సర్టిఫికెట్ల వెరిఫికేషన్ షురూ..



హనుమకొండ జిల్లాలో ఎల్పీలు, పీఈటీల సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 9: ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియలో మొదటి అంకం ప్రారంభమైంది. ఆదివారం నుంచి వరంగల్, హను మకొండ జిల్లా విద్యాశాఖ కార్యాలయాల్లో ఎల్పీలు, పీఈటీల సర్టిఫికెట్లను పరిశీలిస్తున్నారు. వరంగల్ జిల్లాలో తెలుగు 128, హిందీ 119, ఉర్దూ 2, పీఈటీలు 72 మంది సర్టిఫికెట్లు పరిశీలించారు. ఇక హనుమకొండ జిల్లాలోనూ తెలుగు 103, హిందీ 108, ఉర్దూ 4, పీఈటీలు 74 మంది సర్టిఫికెట్లు పరిశీలించారు. ఇక సోమవారం ఉపాధ్యాయుల నుంచి అభ్యంతరాలను స్వీకరించనున్నారు. కాగా, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ సజావుగానే సాగుతున్నట్లు డీఈవోలు డాక్టర్ అబ్దుల్‌హై, వాసంతిలు తెలిపారు.

అప్‌గ్రేడ్ సాగేనా..? ఆగేనా..?

- సుప్రీంకోర్టుకు వెళ్లిన ఎస్జీటీలు

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 9: ఉపాధ్యాయుల పదోన్నతుల్లో చేపడుతున్న లాంగ్వేజ్ పండిట్లు, పీఈటీల అప్‌గ్రేడేషన్ ప్రక్రియ కొనసాగుతుందా? అనే సందిగ్ధంలో ఉపాధ్యాయులున్నారు. లాంగ్వేజ్ పండిట్లతోపాటు తత్సమాన అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులను సైతం అప్‌గ్రేడ్ పోస్టుల్లో పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో అర్హత కలిగిన తమను ఎందుకు అప్‌గ్రేడ్‌లోకి తీసుకోరంటూ ప్రశ్నిస్తున్నారు. కాగా, కొంతమంది ఎస్జీటీలు ఏకంగా తమను అప్‌గ్రేడ్ పోస్టుల్లోకి తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు తలుపులు తట్టినట్లు తెలుస్తోంది. దీంతో ఎల్పీలు, పీఈటీల అప్‌గ్రేడేషన్‌పై మళ్లీ పీటముడి పడే అవకాశముందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పీటముడేనా?

లాంగ్వేజ్ పండిట్లను మాత్రమే అప్‌గ్రేడ్ చేయడం వల్ల తత్సమాన అర్హతతో పనిచేస్తున్న ఎస్జీటీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందనే వాదన ఎస్జీటీలు వినిపిస్తున్నారు. జీవో 11,12లకు వ్యతిరేకంగా గత ప్రభుత్వం జారీ చేసిన జీవోనెం. 2, 3, అలాగే 9, 10 ప్రకారం ఎస్జీటీలను కాదని, ఏకపక్షంగా ఎల్పీలు, పీఈటీలను అప్‌గ్రేడ్ చేయడం సరికాదనే వాదన బలంగానే వినబడుతోంది. అయితే ప్రభుత్వం ఎల్పీలను, పీఈటీలను అప్‌గ్రేడ్ చేస్తుండటంతో కొంత మంది ఎస్జీటీలు సుప్రీంకోర్టుకు వెళ్లినట్లు తెలుస్తోంది. వారి వాదనను సుప్రీంకోర్టు సమర్థిస్తే అప్‌గ్రేడేషన్‌పై మళ్లీ పీటముడి పడే అవకాశం ఉంటుంది.

ప్రశాంతంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

- 78.69 శాతం అభ్యర్థులు హాజరు
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పరీక్ష సెంటర్‌లోకి క్యూలైన్లో వెళ్తున్న గ్రూప్-1 అభ్యర్థులు



అరుణోదయ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

హనుమకొండ కలెక్టరేట్, జూన్ 9: గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 22,665 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 17,834 మంది అభ్యర్థులు (78.69శాతం) హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కొనసాగింది. గ్రూప్-1 పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 9 గంటల వరకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఈ పరీక్ష నిర్వహణకు 207 మంది ఐడెంటిఫికేషన్ అధికారులు, 11మంది ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 11 మంది రూట్ ఆఫీసర్లు, 53 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు పరీక్ష సజావుగా సాగేందుకు కృషి చేశారు.

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. హనుమకొండలోని కాకతీయ మహిళా కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, అరుణోదయ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేసి, సెంటర్‌లోని ఏర్పాట్లను అధికారులను అడగి తెలుసుకున్నా రు. అభ్యర్థులకు కల్పించిన వసతులపై ఈ సందర్భంగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా హనుమకొండ సుబేదారి లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, భట్టుపల్లిలోని ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అభ్యర్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని పరిశీలించారు.

పరిశీలించిన సీపీ

హనుమకొండలోని సెయింట్ గ్యాబ్రియల్ పాఠశాలతోపాటు మరికొన్ని సెంటర్‌లలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై కమిషనర్ ఆరా తీశారు. అభ్యర్థులకు ఏర్పాటు చేసిన వసతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.



కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

వర్షం నీరు నిలవకుండా ప్రణాళికలు సిద్ధం చేయండి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ అశ్విని

వరంగల్ కార్పొరేషన్, జూన్ 9: నగరంలోని పలు కాలనీలతో పాటు ఖాళీ ప్లాట్లలో వర్షపు నీరు నిలువ ఉండకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు, టెండరు పూర్తయిన తర్వాత మధ్యలో నిలిచిపోయిన పనులపై సంబంధిత అధికారు లతో సమీక్ష సమావేశం బల్దియా కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు వర్షం నీటిలో ఎదురయ్యే సమస్యలపై ఈఈ రాజయ్య కమిషనర్‌కు వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు ఇంకా రూ.158కోట్ల పనుల ప్రతిపాదనతో టెండరు దశలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సర్‌ఫ్లస్ నీటిని ఏ విధంగా తొలగించాలో అందుకు తగ్గ ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. రూ.250 కోట్లతో ఇరిగేషన్ శాఖ ద్వారా ముంపు ప్రాంతాలను గుర్తించి శాశ్వత ప్రణాళికలు చేయాలన్నారు. ఆర్అండ్‌బీ అధికారులు బంధం చెరువు కల్వర్టులు సామర్థ్యం మేరకు నిర్మించకపోవడం వల్ల నగరంలో కొన్ని ప్రాంతాలు వర్షానికి నీటిమయం అవుతున్నాయన్నారు. మత్తడి ఎత్తును పెంచడం వల్ల సమస్య పరిష్కారమవుతుందన్నారు. ఇంకా అంబేద్కర్ జంక్షన్ నుంచి సమ్మయ్యనగర్ వైపు కాలనీల రోడ్లు, డ్రైనేజీలు ఇరుకుగా ఉండడం వల్ల ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు సమన్వయంలో పని చేస్తే ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలని సూచించారు. కచ్చా కాలువలు తీసి నీరు నిలువకుండా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈలు ప్రవీణ్‌చంద్ర, కృష్ణారావు, సీఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, సంజయ్‌కుమార్, డీఈలు రవికుమార్, సారంగం, రవికిరణ్, ఎస్ఎఫ్‌వో దయానంద్‌లు పాల్గొన్నారు.

బీజేపీలో ప్రమాణస్వీకారోత్సవ సంబురాలు

- కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్‌లకు శుభాకాంక్షలు



పిల్లలకు మిఠాయిలు తినిపిస్తున్న రావు పద్మ

హనుమకొండ టౌన్, జూన్ 9: దేశ ప్రధానిగా నరేంద్రమోదీ మూడో సారి బాధ్యతలు స్వీకరించడంతో పాటు రాష్ట్రానికి చెందిన బండి సంజయ్, జి.కిషన్‌రెడ్డి కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా హనుమకొండ చౌరస్తాలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బాణాసంచాలు కాల్చి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ.. బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణలో బీజేపీ అనుహ్యంగా పుంజుకొని ఎనిమిది స్థానాల్లో విజయం సాధించడం గర్వంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు రాకుండా కంచుకోటలు కూలాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకతను మూట కట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రాష్ట్రంలో అనేక అసత్య ప్రచారాలు చేసినప్పటికీ ప్రజలు నమ్మకుండా మోదీని ఆశీర్వదించారని తెలిపారు. వరంగల్ లోక్‌సభ పరిధిలో సైతం బీజేపీ గణనీయమైన ఓట్లు సాధించిందన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పెసరు విజయ్‌చందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్‌రెడ్డి, ఆర్.పి. జయంత్, కొండి జితేందర్ రెడ్డి, జిల్లా ఆఫీస్ బేరర్లు డి. అమర్‌నాథ్‌రెడ్డి, జువ్వాడి నరసింగరావు, తోపుచర్ల అర్చన, తీగల భరత్‌గౌడ్, బెజ్జంకి పూర్ణచారి, చాంద్‌పాషా, జిల్లా నాయకులు చందుపట్ల రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, సారంగపాణి, అరణ్యరెడ్డి, వెంకటేశ్, శ్రావణ్‌యాదవ్, నర్సెట్టి శ్రీనివాస్, గుండ్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు కల్లూరి కల్యాణ్, ఓం ప్రకాశ్, సాధి, సంపత్‌రెడ్డి, రాజ్‌కుమార్, శ్రీకాంత్, కస్తూరి నవీన్, మధుచంద్ర, భగవాన్, కల్యాణ్, మహిళా నాయకులు ఉషరెడ్డి, కవిత, తులసి, సులోచన, వాణి, పద్మజ, రాధికొలరియా, జరీనా, పుష్ప, రజిని తదితరులు పాల్గొన్నారు.



రాకేష్‌కుమార్ స్నేహిత్ సందేశ్ వెంకటేశ్వర్లు బోడ దినేష్ శ్రేతన్‌రెడ్డి వేదవచన్‌రెడ్డి రాంబాబు అరుణ్‌సింగ్ వినోద్

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఎస్సార్ ప్రభంజనం

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఎస్సార్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ విద్యా సంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో జినవీన్ 8వ ర్యాంకు, పి.రాకేష్‌కుమార్ 36వ ర్యాంకు, కె.వినోద్ 39, జె.స్నేహిత్ సందేశ్ 123, వి.రాంబాబు 125వ ర్యాంకు సాధించారు. వీరితో పాటు అన్ని కేటగిరీలు కలిపి జాతీయ స్థాయిలో వరుసగా వి. వేదవచన్‌రెడ్డి 127, జె.శ్రేతన్‌రెడ్డి 133, ఎస్.అరుణ్ సింగ్ 135, బోడ దినేష్ 157, ఎం.వెంకటేశ్వర్లు 185, దాసరి కార్తీక్ 299, తిలావత్ అఖిల్ నాయక్ 323, కె.శ్రీరామ్‌రెడ్డి 324తోపాటు 450, 598, 621, 654, 689, 737, 751, 901, 966 ర్యాంకులు సాధించారని అన్నారు. ఎస్సార్ విద్యా సంస్థల్లో ఎప్పటికప్పుడు వినూత్న పద్ధతిలో విద్యా బోధన చేస్తున్నామన్నారు. ఆధునిక పద్ధతుల్లో పటిష్ఠమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్న ఎస్సార్ విద్యా సంస్థలు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విజయ కేతనం ఎగురవేస్తున్నారన్నారు. యాభై ఏళ్లుగా తల్లిదండ్రుల కలను సాకారం చేస్తూ విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందజేస్తున్నా మన్నారు. ఎస్సార్ ఫలితాలు విద్యార్థి లోకానికి స్ఫూర్తిదాయమన్నారు. జేఈఈ అడ్వాన్స్‌లో జాతీయ స్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, మధుకర్‌రెడ్డిలతో కలిసి చైర్మన్‌వరదారెడ్డి అభినందించారు.

‘నీట్’ లీకేజీపై విచారణ జరిపించాలి

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 9: నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై వెంటనే విచారణ చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పూట్కూరి ప్రవీణ్‌గౌడ్, భాషబోయిన సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులు రావడం, వారందరిది ఒకే పరీక్ష కేంద్రం కావడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. పేపర్ లీకేజీపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపించాలని వారు డిమాండ్ చేశారు.

నెత్తురోడిన రహదారులు

- వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో ప్రమాదాలు
- ఏడుగురి మృతి, మరో ఏడుగురికి తీవ్ర గాయాలు

పెబ్బేరు/ సదాశివపేట/ కృష్ణకాలనీ, జూన్ 9: రాష్ట్రంలో ఆదివారం రహదారులు నెత్తురోడాయి. వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో జరిగిన మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గుజరాత్‌కు చెందిన జైన సాధువులు విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, ప్రియాంకర్ రాజ్, భగవాన్‌భాయ్, హేమల్ ప్రవీణ్‌షా, పునీత్ మహరాజ్ మత ప్రచారం నిమిత్తం కాలినడకన బయలుదేరి శనివారం రాత్రి వనపర్తి జిల్లా రంగాపురం గ్రామంలో బసచేశారు. తిరిగి ఆదివారం తెల్లవారుజామున బయలుదేరిన వారిని రంగాపురం శివారులో హైదరాబాద్ వైపు నుంచి కర్నూల్ వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. ప్రమాదంలో భగవాన్‌భాయ్(36), హేమల్ ప్రవీణ్‌షా (32) అక్కడికక్కడే మృతి చెందగా, విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, పునీత్ మహరాజ్, ప్రియాంకర్ రాజ్ తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పునీత్ మహరాజ్(50) మృతి చెందారు. మిగిలిన ఇద్దరినీ మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉన్నాల్ గ్రామానికి చెందిన దంపతులు హజీ షాబాజ్ కుటుంబంతో కారులో ఆదివారం హైదరాబాద్ నుంచి బీజాపూర్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది గ్రామ సమీపంలో మహారాష్ట్రకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ అతివేగంగా వారి కారును ఢీకొట్టింది. అదే సమయంలో జహీరాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న తమిళనాడుకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ కూడా బలంగా కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు లారీల మధ్యన కారు ఇరుక్కుని నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో షాబాజ్ భార్య సమ్రీన్ బేగం(35), మహారాష్ట్రలోని ముంబైకి చెందిన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ మృత్యుంజయ్ దూబే(45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన హజీ షాబాజ్, అతడి కుమారులు జునైద్, అబ్దుల్లాతో పాటు, మరో లారీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ఘటనలో భూపాలపల్లి జిల్లాలో ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. భూపాలపల్లి జిల్లా కమలాపూర్‌కు చెందిన రేగళ్ల నరేశ్(38), రేగళ్ల ప్రమోద్ (24), రేగళ్ల సిద్దు పని నిమిత్తం ఒకే బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలో మేడారం నుంచి భూపాలపల్లికి వెళ్తున్న కారు అదుపుతప్పి కమలాపూర్ వద్ద వీరి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో ప్రమోద్ మృతి చెందగా.. సిద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.


సంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

విజయవాడ-హైదరాబాద్ హైవేపై దోపిడీ

- కారులో నిద్రిస్తున్న వారిపై దుండగుల దాడి
- ఆపై రూ.3 లక్షల విలువైన ఆభరణాల చోరీ
- నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఘటన

చిట్యాల రూరల్, జూన్ 9: నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున దారిదోపిడీ జరిగింది. సుదీర్ఘ ప్రయాణంతో అలసిపోయిన దంపతులు హైవే పక్కన బస్‌బే మార్గంలో కారులో విశ్రాంతి తీసుకుంటుండగా దొంగలు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం తోట్లపాలెం గ్రామానికి చెందిన పంచాక్షరి-అఖిల దంపతులు. వీరికి ఏడాదిన్నర కుమారుడు దేవాంశ్ ఉన్నాడు. పంచాక్షరికి సోదరి శ్రుతి ఉంది. పంచాక్షరి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ సంస్థలో, శ్రుతి మరో సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. శనివారం తోట్లపాలెం నుంచి పంచాక్షరి-అఖిల దంపతులు, వారి కుమారుడు దేవాంశ్, శ్రుతి కలిసి కారులో శనివారం హైదరాబాద్‌కు బయలుదేరారు. విజయవాడ-హైదరాబాద్ హైవేలోని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తికి వచ్చేసరికి కారు నడుపుతున్న పంచాక్షరి అలసిపోయాడు. నిద్ర వస్తుండటంతో ఆదివారం వేకువజామున 2.30 గంటలకు కారును సర్వీస్ రోడ్డులోని బస్‌బేలో ఓ ట్రాలీ వెనుక వాహనాన్ని నిలిపాడు. కార్ డోర్‌లాక్ వేసి లోపల నిద్రించారు. సుమారు 3.45 గంటల ప్రాంతంలో ఇద్దరు దొంగలు ముఖం కనబడకుండా వస్త్రాలు కట్టుకుని పెద్దబండరాయితో కారు ముందుభాగంలోని కుడి, ఎడమవైపు అద్దాలను ధ్వంసం చేశారు. ముందుసీట్లలో నిద్రిస్తున్న పంచాక్షరిని, శ్రుతిని కారులోంచి బయటకు లాగి రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. పంచాక్షరి వేలికి ఉన్న 10 గ్రాముల బంగారు ఉంగరం, శ్రుతి మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసు, అఖిల మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని సమీపంలోని తోటలోకి పారిపోయారు. దుండగుల దాడిలో గాయపడిన పంచాక్షరి, శ్రుతిలను గమనించిన ఓ వ్యాన్ డ్రైవర్ తన వాహనాన్ని ఆపి.. వారిని చౌటుప్పల్‌లోని ప్రభుత్వాస్పత్రికి, అక్కడి నుంచి నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తీసుకెళ్లాడు. కాగా, దోపిడీ జరిగిన ప్రాంతాన్ని నల్లగొండ ఎస్పీ చందనాదీప్తి ఆదివారం పరిశీలించారు.



అమరావతిలో మొదలైన పనులు

200 పొక్లెయిన్లతో జంగిల్ క్లియరెన్స్.. పిచ్చి మొక్కలు తొలగింపు

- రహదారుల బాగు పనులు షురూ
- ఆగిపోయిన నిర్మాణాలు ప్రారంభం
- రాజధానిలో సీఎస్ సుడిగాలి పర్యటన

తుళ్లూరు, జూన్ 9: గత ఐదేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మళ్లీ నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అమరావతిలో నిలిచిపోయిన వివిధ భవన నిర్మాణ పనులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదివారం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా రాజధాని ప్రాంతానికి గతంలో భూమి పూజ జరిగిన ఉద్దండరాయునిపాలెంలోని సీఆర్‌డీఏ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. రాయపూడి రెవెన్యూలో నిర్మాణం పూర్తికావచ్చిన సీఆర్డీఏ రీజినల్ కార్యాలయాన్ని, అఖిల భారత సర్వీసు అధికారుల నివాసం సముదాయ భవనాలను, ఎమ్మెల్యేల క్వార్టర్లు, ఏపీ ఎన్జీవో నివాస భవనాల సముదాయాలను.. హైకోర్టు తదితర ప్రాంతాలను సీఎస్ పరిశీలించారు. శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల ఫౌండేషన్ వరకు వచ్చి ఆగిపోయిన ప్రాంతాల్లో పర్యటించారు. రాజధాని ప్రాంతం చిట్టడవిలా మారి ఉండడంతో తొలుత పెద్దఎత్తున జంగిల్ క్లియరెన్స్ పనులకు ఆదేశించారు. 200 పొక్లెయిన్లు చిట్టడవిగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యాయి. పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారు. రోడ్లు బాగు చేయడంతోపాటు గతంలో జరిగిన నిర్మాణాల వద్ద మళ్లీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా, జంగిల్ క్లియరెన్స్ పనులు వెంటనే పూర్తిచేయాలని సీఎస్ నీరబ్ కుమార్ సూచించారు. రాజధానిలో అన్నిచోట్లా వీధి లైట్లు వెలగాలని సీఆర్డీయే అధికారులను ఆదేశించారు. ఈ నెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో సీఎస్ అమరావతి పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. సీఎస్‌తో పాటు సీఆర్డీఏ కమిషనర్ వివేక్, అదనపు కమిషనర్, సీఆర్డీఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా సీఎస్ విలేకరులతో మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన పనులు చేయడానికి 25 ప్రదేశాలను గుర్తించామని చెప్పారు. రాజధాని రైతుల వార్షిక కౌలును త్వరలోనే అందజేస్తామని చెప్పారు. రాజధానిలో చంద్రబాబు అప్పగించిన పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులు ముమ్మరం చేస్తామని ప్రకటించారు. రేయింబవళ్లు జేసీబీ యంత్రాలు జంగిల్ క్లియరెన్స్ పనులలో నిమగ్నమయ్యాయని, ఇప్పటికే 80 యంత్రాలు పనులు చేస్తున్నాయని తెలిపారు. నిర్మాణంలో వినియోగించి తుప్పుపట్టిన ఇనుము విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకుంటామని సీఎస్ పేర్కొన్నారు.


రాజధాని అమరావతిలో పర్యటించిన ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

చకచకా పనులు

- చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లు పరిశీలించిన సీఎస్, డీజీపీ

గన్నవరం, జూన్ 9: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ నెల 12వ తేదీన కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో నిర్వహించే ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం 17 ఎకరాల విస్తీర్ణంలో సీనియర్ అధికారులు, టీడీపీ నేతల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు ఆదివారం పరిశీలించారు. 60 మంది కూర్చునే విధంగా 80 అడుగుల వెడల్పు, 60 అడుగుల పొడవు, 8 అడుగల ఎత్తులో స్టేజీని నిర్మిస్తున్నారు. వీవీఐపీలు, వీఐపీలు, ప్రజల కోసం 800 అడుగుల పొడవు, 420 అడుగుల వెడల్పు ఉన్న జర్మన్ హ్యాంగర్స్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని మోదీతోపాటు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖులు వస్తుండటంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో బాలింత మృతి!

- వైద్యుల నిర్లక్ష్యం వల్లేనని ఆందోళన
- రూ.8 లక్షల పరిహారంతో రాజీ!

గద్వాల క్రైం, జూన్ 9: కాన్పు కోసం వచ్చిన ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో ఆస్పత్రిలో చనిపోయింది. అయితే, డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయిందని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. జోగుళాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం కొండపల్లి గ్రామానికి చెందిన శివలీల(19)కు గత ఏడాది అదే మండలంలోని కుర్వపల్లికి చెందిన రాజుతో వివాహమైంది. నిండు చూలాలు అయిన శివలీలను ఈనెల 5న కాన్పు కోసం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గర్భంలోని బిడ్డ హృదయస్పందన సక్రమంగా లేదని, వెంటనే సిజేరియన్ చేయాలని వైద్యులు సూచించారు. మరుసటి రోజు సిజేరియన్ చేయగా శివలీలకు మగ శిశువు జన్మించాడు. అయితే ప్రసవం అయిన వెంటనే బాలింత కోమాలోకి వెళ్లింది. దాంతో ఆమెను ఆస్పత్రి సిబ్బంది కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శనివారం అర్ధరాత్రి బాలింత మృతి చెందిందని కర్నూల్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. అయితే శివలీల అంతకుముందే చనిపోయిందని, అయినా వైద్యులు దాచిపెట్టారని ఆమె బంధువులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యమే శివలీల చనిపోయిందని గద్వాలలోని ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అయితే కుర్వపల్లికి చెందిన ఓ నాయకుడు బాధిత కుటుంబానికి రూ.8లక్షల పరిహారం ఇచ్చేలా మాట్లాడి పంచాయితీ తెంచినట్లు తెలిసింది.

జూరాలకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అమరచింత, జూన్ 9: జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల పరిధిలోని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఆదివారం జూరాల ప్రాజెక్టుకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. జూరాల ప్రాజెక్టులో గత వారం 3.744 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ప్రస్తుతం నీటి నిల్వ 4.618 టీఎంసీలకు చేరింది. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో రెండు రోజులుగా జూరాలకు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉంటోంది. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి సత్యసాయి పంప్ హౌస్‌ల ద్వారా సాగునీటి సరఫరా, ఇతర అవసరాలకు 149 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

సారీ తమ్ముడు చచ్చిపోతున్నా..

- భార్య వివాహేతర సంబంధం
- మనోవేదనతో భర్త ఆత్మహత్య
- చనిపోయే ముందు సెల్ఫీ వీడియో

హుజూర్‌నగర్, జూన్ 9: "అరె తమ్ముడు, నా పిల్లలను మంచిగా చూసుకోరా. చెల్లి స్వప్న.. నేను చచ్చిపోతున్నా! మన కుటుంబాల్లో ఇలాంటి వాళ్లు ఉండొద్దు. ఎంతకైనా పోరాడు, వదలొద్దు".. అంటూ భార్య వ్యవహారంతో విసుగుచెందిన ఓ భర్త ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియోలో వెళ్లగక్కిన ఆవేదన ఇది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోవడం, వద్దని వారించినా వినకపోవడంతో విసుగెత్తిన భర్త బలవన్మరణానికి పాల్పడ్డాడు. హుజూర్‌నగర్‌కు చెందిన చిట్టిప్రోలు రంజిత్(35) వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్. మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మహిళను 14 ఏళ్ల కిందట ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్థానికంగా సీతారాంనగర్ కాలనీలో రంజిత్ కుటుంబం అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. తన భార్య ఒక హోటల్ యజమాని కుమారుడితో వివాహేతర సంబంధం నెరుపుతున్నట్లు రంజిత్‌కు తెలిసింది. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ ఘర్షణ జరిగేది. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం రంజిత్ భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన రంజిత్ తన పిల్లలను తీసుకొని మఠంపల్లిలోని చెల్లెలి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం హుజూర్‌నగర్‌కు తిరిగొచ్చిన రంజిత్ ఇంట్లో ఉరివేసుకున్నాడు. అంతకు ముందే సెల్ఫీ వీడియోలో తన చావబోతున్నానని, అందుకు భార్య తీరు కారణమని, తన పిల్లలను బాగా చూసుకోవాలని తమ్ముడు, చెల్లెల్ని వేడుకున్నాడు. శనివారం సాయంత్రం రంజిత్ ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో పక్కింటి వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. రంజిత్ తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు. కాగా రంజిత్ పెట్టుకున్న సెల్ఫీ వీడియో వాట్సాప్ స్టేటస్‌ను అతని మిత్రుడు ఆలస్యంగా గమనించడంతో ఈ వీడియో వ్యవహారం బయటకు వచ్చింది. కాగా, రంజిత్ మృతికి కారణమైన భార్య, హోటల్ యజమాని కుమారుడిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు సమాచారం. హోటల్ యజమాని కుమారుడు, రంజిత్ భార్యను కేసు నుంచి తప్పించేందుకు కొంతమంది కీలక నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.


రంజిత్(ఫైల్)

టెస్కాబ్‌లో అవిశ్వాసంపై నేటి సమావేశం రద్దు!

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్)లో సోమవారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మానంపై సమావేశం రద్దు అయ్యింది. ఇప్పటి వరకు టెస్కాబ్ ఛైర్మన్‌గా కొనసాగిన కొండూరు రవీందర్‌రావు, వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలపై పాలకవర్గ సభ్యులు ఇటీవల అవిశ్వాస తీర్మానం పెడుతూ నోటీసు ఇచ్చిన విషయం విదితమే. అయితే అవిశ్వాసాన్ని ఎదుర్కోవటం ఇష్టం లేని రవీందర్‌రావు, మహేందర్‌రెడ్డి ఇటీవల తమ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ పదవులకు రాజీనామా చేశారు. దీంతో అవిశ్వాసంపై సమావేశంతో అవసరం లేకుండాపోయింది. అయితే పాలకవర్గాన్ని ఎన్నుకోవటానికి నేడో, రేపో సమావేశం కానున్నారు. మెదక్ జిల్లా డీసీసీబీ ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని టెస్కాబ్ ఛైర్మన్‌గా చేయటానికి ముఖ్యమంత్రి, మంత్రివర్గం సుముఖంగా ఉన్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే ఎన్నిక నిర్వహించనున్నారు. ఒకటి, రెండు రోజుల్లో టెస్కాబ్ పాలకవర్గ ఎన్నికలు లాంఛనంగా జరగనున్నాయి.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

- పొలంలో కరెంటు షాక్‌తో అన్నదాత మృతి

పాపన్నపేట/నార్కట్‌పల్లి, జూన్ 9: ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగుల మందు తాగిన ఓ రైతు చికిత్స పొందుతూ మృతిచెందాడు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో టప్ప మల్లేశం(38) అనే రైతు కౌలుకు వ్యవసాయం చేస్తున్నాడు. వడగళ్ల వానతో పంట దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రుణభారం పెరిగిపోవడంతో గత నెల 30న కౌలు తీసుకున్న పొలం వద్ద పురుగు మందు తాగాడు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఇక, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బెండల్‌పహాడ్‌కు చెందిన యానాల కృష్ణారెడ్డి (58) అనే రైతు విద్యుదాఘాతంతో పొలంలోనే ప్రాణాలు వదిలాడు. కౌలుకు తీసుకున్న పొలంలో ఉన్న బోరు మోటారుకు మరమ్మతులు చేయించి, ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు.



'హాక్ ఐ' హ్యాకర్ అరెస్టు

- ఢిల్లీలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హాక్ ఐ, టీఎస్ కాప్, ఎస్ఎంఎస్ పోర్టల్ యాప్‌లను హ్యాక్ చేసి డేటా చోరీ చేసిన హ్యాకర్‌ను అరెస్టు చేసినట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఈ నెల 8న ఢిల్లీలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హ్యాకర్ చోరీ వివరాలను databreachforum.st లో పోస్ట్ చేసి, ఆ డేటాను 150 డాలర్ల (రూ.12,529)కు అమ్మకానికి పెట్టాడని తెలిపారు. ఆసక్తి గలవారు సంప్రదించడానికి టెలిగ్రామ్ ఐడీలు కూడా అందులో ఉంచినట్లు డీజీపీ వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అధునాతన సాంకేతికతతో ఢిల్లీలో 20ఏళ్ల జతిన్ కుమార్(యూపీకి చెందిన)ను నిందితుడిగా గుర్తించారన్నారు. అతడిని ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తీసుకురానున్నట్లు వివరించారు. కాగా, హాక్ఐ యాప్ డేటాలో మొబైల్ నంబర్, చిరునామా, ఈమెయిల్ ఐడీ వంటి సమాచారమే ఉంటుందని.. డీజీపీ తెలిపారు. వినియోగదారుల వ్యక్తిగత సమాచారం లీక్ కాలేదన్నారు.

సైబర్ బాధితులకు రూ.7.9 కోట్లు రికవరీ చేశాం

- టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా మోసపోయిన బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్ము రికవరీ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ లీగల్ సర్వీసెస్ అథారిటీ (టీజీఎస్ఎల్ఎస్ఏ), టీజీసీఎస్‌బీ సంయుక్తంగా అన్ని జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల అధికారుల సమన్వయంతో ఈనెల 8న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ విజయవంతమైందని ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. టీజీసీఎస్‌బీలో 4,144 కేసులు నమోదు కాగా, జాతీయ లోక్ అదాలత్‌లో 2,973 కేసుల్లో బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్మును తిరిగి ఇప్పించగలిగామని వివరించారు. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన లోక్ అదాలత్‌లోనూ 803 కేసులను పరిష్కరించి సైబర్ నేరగాళ్లు కొట్టేసిన రూ.3,66,83,748ను బాధితులకు ఇప్పించినట్లు వెల్లడించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

వానాకాలం మొదలైనా పెట్టుబడి సాయమేదీ?

- రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు
- విత్తనాల కొరత రాకుండా చూడటంలో విఫలం: హరీశ్‌రావు

నంగునూరు, జూన్ 9: వానాకాలం మొదలైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. విత్తనాలకు కొరత లేకుండా చూడటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలో రైతు నాగేంద్రం సాగుచేసిన ఆయిల్ పామ్ మొదటి పంట కోత పనులు ఆదివారం చేపట్టగా.. హరీశ్‌రావు ఆ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి మాట్లాడారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. పంట బోనస్ హామీ బోగస్‌లా మారిందని విమర్శించారు. కేవలం సన్న వడ్లకే బోనస్ అనడం మాట తప్పడమేనన్నారు. రాష్ట్రంలో 90శాతం మంది రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. అలాగే, పామాయిల్ దిగుమతిపై తొలగించిన సుంకాన్ని మళ్లీ విధించాలని హరీశ్‌రావు ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ రైతులను ప్రోత్సహించాలన్నారు.


ఆయిల్ పామ్ గెలను పరిశీలిస్తున్న హరీశ్‌రావు

చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి

వడ్డేపల్లి, జూన్ 9: గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ పరిధిలోని అరకల సాయి చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలని గోపాల్‌పూర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వల్లాల రాజ్‌కుమార్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం చెరువు కట్టపై వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సార్ల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరువు కట్టను విస్తరించడంతోపాటు నీడ, ఫలాలను ఇచ్చే మొక్కలను నాటాలని అన్నారు. వాకర్స్ సౌకర్యార్థం చెరువు కట్టపై వీధి దీపాలు ఏర్పాటు చేయడంతోపాటు వాకర్స్ విశ్రాంతి తీసుకోవడానికి బల్లలను ఏర్పాటు చేయాలని మహా నగర పాలక సంస్థ అధికారులను కోరారు.

ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో గోపాల్‌పూర్ వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కట్కూరి సంజీవరెడ్డి, అమృసింగ్, కుమారస్వామి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ నగదును బ్యాంకులో జమ చేయాలి

వడ్డేపల్లి, జూన్ 09: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లబ్ధిదారుల సబ్సిడీ నగదును బ్యాంకు ఖాతాలో జమ చేయాలని తెలంగాణ దళిత నిరుపేద అభివృద్ధి సంక్షేమ సంఘం (టీడీఎన్‌ఏఎస్‌ఎస్) రాష్ట్ర కార్యదర్శి మేకల యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో సంఘం గ్రేటర్ అధ్యక్షుడు మాలోతు విజయ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులు ఆర్థిక రుణ సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి రుణాలు మంజూరై నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇప్పటి వరకు సబ్సిడీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను విస్మరించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దృష్ట్యా లబ్ధిదారులందరికీ సబ్సిడీ నిధులను వెంటనే మంజూరు చేయించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా నాయకులు ఎం.సాయికుమార్, బి.స్వరూప, సుశీల, ఎమ్డీ నయీమ్, పి.శ్రీనివాస్, స్వప్న, దేవి, పి. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మల్లన్నను కలిసిన కార్పొరేటర్

జూలైవాడ, జూన్ 9: వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను గ్రేటర్ 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్లన్నను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



మల్లన్నకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కార్పొరేటర్

బదిలీలు, పదోన్నతుల్లో అన్ని ఖాళీలు చూపాలి

డీఈవోకు టీఎస్ యూటీఎఫ్ వినతి

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 9: ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్.రవీందర్‌రాజు, పెండెం రాజు అన్నారు. ఈ మేరకు వారు జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్‌హైకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న బదిలీలు, పదోన్నతుల్లో తప్పుడు వైద్య ధృవీకరణ పత్రాలు, స్పౌస్ కేటగిరీ పత్రాలు సమర్పించిన వారిని తొలగించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. 2024 జూన్ 1 వరకు ఉన్న ఖాళీలన్నీ బదిలీలు, పదోన్నతులు చూపించాలన్నారు. సీనియారిటీ జాబితాలో తప్పులు సవరించి పారదర్శకంగా జాబితా రూపొందించాలని వారు వినతిపత్రంలో కోరారు.



డీఈవో అబ్దుల్ హైకి వినతిపత్రం అందజేస్తున్న టీఎస్ యూటీఎఫ్ బాధ్యులు

రుణాల కోసం ఎదురుచూపులు..?



- బడ్జెట్ లేమి కారణంగా నిలిచిపోయిన వైనం
- బీసీ కార్పొరేషన్ చుట్టూ తిరుగుతున్న లబ్ధిదారులు
- ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెడితేనే రుణాలు వచ్చే అవకాశం

హనుమకొండ కలెక్టరేట్, జూన్ 9: స్వయం ఉపాధి కోసం బీసీ రుణాలపై ఆధారపడిన చిన్నాచితకా వ్యాపారస్థులకు ప్రభుత్వ రుణాలు అందక జీవనోపాధి ఇబ్బందిగా మారింది. ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక కొంతమంది, కులవృత్తులను నమ్ముకున్న మరికొంతమంది తమ కాళ్లపై తాము నిలబడేందుకు రుణాల వైపు మొగ్గు చూపుతున్నారు. రుణాలు కావాలని సంబంధిత బీసీ కార్పొరేషన్‌ను సంప్రదిస్తే బడ్జెట్ లేమి కారణంగా రుణాలు ఇవ్వలేమని చెబుతున్నారు. గత సంవత్సరం ఆగస్టులో అప్పటి ప్రభుత్వం కుల వృత్తులకు చేయూతనందించేందుకు ప్రత్యేకంగా ఒక్కో లబ్ధిదారుడికి రూ.లక్ష చొప్పున ఇచ్చారు. జిల్లాలో 13,222 మంది దరఖాస్తు చేసుకోగా 1,226 మందికి రూ.12 కోట్ల 26 లక్షల రుణాలు అందజేశారు.

కాగా, గ్రాంట్ మాత్రం 2018లో కేటగిరి-1లో 3,685 మంది బీసీ కులస్థులు దరఖాస్తు చేసుకోగా ఇందులో 525 మందికి ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున అందించారు. ఆ తర్వాత లోన్లు రాలేదు. దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు.

నిలిచిపోయిన రుణాలు

గత ప్రభుత్వంలో గ్రాంట్లతో పాటు కుల వృత్తులకు చేయూత అందించేందుకు రెండు దఫాలు గా బడ్జెట్ ప్రవేశ పెట్టి రుణాలు అందజేశారు. చివరిగా 2023 ఆగస్టులో కుల వృత్తిదారులైన(నాయీ బ్రాహ్మణులు, రజకులు, విశ్వ బ్రాహ్మణులతోపాటు ఎంపిక చేసిన 23 కులాలకు) ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున అందించారు. 2018లో 525 మంది బీసీలకు రూ.50వేల చొప్పున గ్రాంట్ అందించారు. రుణాలను నమ్ముకుని చిన్నా, చితకా వ్యాపారాలు చేసుకునే మధ్యతరగతి కుటుంబాలు కార్పొరేషన్ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా బడ్జెట్ లేకపోవడంతో బీసీ కార్పొరేషన్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైనప్పుడు ఇస్తామని అంటున్నారు.

కేటగిరిల వారీగా రుణాలు

బీసీ రుణాలు కార్పొరేషన్ అధికారులు మూడు కేటగిరీలుగా విభజించి ఇస్తారు. కేటగిరి-1 కింద గ్రాంట్ రుణాలు ఇస్తారు. గ్రాంట్ కింద ఇచ్చిన మొత్తాన్ని మళ్లీ తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. కేటగిరి-2లో సబ్సిడీ రుణాలు ఇస్తారు. ఇందులో రూ.లక్ష ఇస్తే రూ.50 వేలు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. కేటగిరి-3లో కూడా ఇలాగే కార్పొరేషన్ అధికారులు కేటాయించిన మొత్తంలో 60 శాతం సబ్సిడీ పోగా 40 శాతం కట్టాల్సి ఉంటుంది.

అర్హులు వీరే..

బీసీ రుణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు యేటా రూ.2 లక్షలు ఆదాయం ఉన్న వారు అర్హులు. ఈ రుణాలు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పెట్టి నోటిఫికేషన్ రిలీజ్ చేసినప్పుడు బీసీలు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. టీఎస్, ఈపాస్ వెబ్‌సైట్‌లో కులం, ఆదాయం సర్టిఫికెట్‌లు జతపరిచి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తులను బీసీ కార్పొరేషన్ అధికారులు పరిశీలించి అర్హులను

నోటిఫికేషన్ వచ్చినప్పుడు దరఖాస్తు చేసుకోవాలి

బీసీ రుణాల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. ఆ సమయంలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే అర్హులకు రుణాలు అందిస్తాం. నోటిఫికేషన్ రానప్పుడు బీసీ కులస్థులు కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ తిరిగి సమయం వృధా చేసుకోవద్దు. రుణాల కోసం దళారుల మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దు. ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తాం. **రాంరెడ్డి, జిల్లా బీసీ కార్పొరేషన్ డీడీ**

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ టౌన్, జూన్ 9: విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా నేడు నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని డీఈ జి.సాంబరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కిషన్‌పుర ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కిషన్‌పుర ఏరియా, గౌతమినగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు దత్తక్షేత్రం, ఆర్‌కే ఫర్నిచర్, ట్రైబల్ వేల్ఫేర్ కళాశాల, మైనారిటీ కళాశాల, జ్యోతిబసునగర్, కేఎస్ఆర్ గార్డెన్, హనుమాన్ జంక్షన్ ఏరియా, అడ్వకేట్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు అడ్వకేట్ కాలనీ, హంటర్‌రోడ్డు, వరంగల్ పబ్లిక్ స్కూల్ ఏరియా, ఎస్ఆర్ స్కూల్ ఏరియా, ఉదయం 9 నుంచి 12 గంటల వరకు న్యూశాయంపేట ఫీడర్ పరిధిలోని న్యూశాయంపేట, జేఎస్ఎం స్కూల్ ఏరియా, శ్రీరామకాలనీ, అవంతి స్కూల్ ఏరియా, డీకన్వెన్షన్ హంటర్‌రోడ్డు ఏరియా, రాంపూర్ ఎక్స్‌ప్రెస్-1 ఫీడర్ పరిధిలో రాంపూర్ ఇండస్ట్రియల్ ఏరియాలో విద్యుత్ సరఫరా జరగదని డీఈ పేర్కొన్నారు.

రెడ్ క్రాస్‌లో రక్తదాన శిబిరం



రక్తదాతకు సర్టిఫికెట్‌ను అందజేస్తున్న ఈవీ శ్రీనివాస్

సుబేదారి, జూన్ 9: హనుమకొండ సుబేదారిలోని రెడ్ క్రాస్‌లో టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ పార్లమెంటు ఇన్‌చార్జి మహ్మద్ ముస్తాక్ నెహాల్ పుట్టిన రోజును పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, ఐఆర్‌సీఎస్ రాష్ట్ర మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు ఈవీ శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు రంగు సుధీర్, చిన్న, రావుల ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు. రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేశారు.

రేపు జాబ్ మేళా

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 9: ములుగురోడ్ ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లోని ఉపాధి కల్పన కార్యాలయంలో మంగళవారం నాడు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పన ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి ఎం.మల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని అపోలో ఫార్మసీలో సుమారుగా 50 ఉద్యోగాల ఎంపికకు ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 35 ఏళ్ల వయస్సు గల యువతీ, యువకులు డీ ఫార్మసీ, బీఫార్మసీ, ఎంఫార్మసీ, టెన్త్, ఇంటర్, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన వారు హాజరుకావచ్చన్నారు. 11వ తేదీ ఉదయం 11 గంటలకు ఉపాధి కల్పన కార్యాలయంలో వారి సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 82476 56356, 98488 95937 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



మృతి చెందిన వ్యక్తి

వరంగల్ క్రైం, జూన్ 9: కోమటిపల్లి ప్రాంతంలోని రైల్వే ట్రాక్‌పై అనుమానాస్పదంగా గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఆదివారం ఉదయం 45 యేళ్ల వయస్సు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి ట్రాక్‌పై మృతి చెంది ఉన్నట్లు సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఎంజీఎంకు తరలించారు. మృతి చెందిన వ్యక్తి రెండు ముక్కలుగా రైల్వే ట్రాక్ ఉండటంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి చేతిపై పచ్చబొట్టు, ఛామన ఛాయ రంగు కలిగి ఉన్నాడని, ఎంజీఎంలో మృతదేహం ఉందని, గుర్తించిన వారు 8712658609 కాల్ చేయాలని రైల్వే పోలీసులు తెలిపారు.

విద్యార్థుల పొట్టకొడుతున్న కేయూ అధికారులు



కేయూ కామన్ మెస్‌లో ఖాళీ గిన్నెలను చూపిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 9: కేయూ మెస్‌లో మెనూ ప్రకారం సరైన భోజనం అందించకుండా కేయూ అధికారులు విద్యార్థుల పొట్ట కొడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ ఆరోపించారు. విద్యార్థులందరూ భోజనం చేయకముందే కామన్ మెస్‌లో అన్నం, కూరలు అయిపోవడంతో ఆదివారం విద్యార్థులతో కలిసి వారు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివారం విద్యార్థులందరూ భోజనం చేయకముందే అన్నం, కూరలు అయిపోవడమేంటని ప్రశ్నించారు. మెనూ ప్రకారం ఆదివారం చికెన్ పెట్టాల్సి ఉండగా పెట్టలేదన్నారు. విద్యార్థులకు నాణ్యతలేని కుళ్లిపోయిన కోడిగుడ్లు, పచ్చి అరటిపండ్లు ఇస్తున్నారని ఆరోపించారు. 15 రోజులుగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదన్నారు. హాస్టల్స్ డైరెక్టర్‌కు విన్నవించినా సమస్యలకు పరిష్కారం చూపడం లేదన్నారు. హాస్టళ్లలో సమస్యలన్నింటికీ నైతిక బాధ్యత వహిస్తూ హాస్టల్స్ డైరెక్టర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పవన్, ప్రదీప్, అజయ్, సందీప్, మంగీలాల్, శ్రీకాంత్, అవినాష్, వినయ్, రత్నాకర్, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో శివాని జయకేతనం



కె.పృథ్వీరాజ్ | బి.బన్నీ | బి.థామస్ | ఎం.కిషోర్ | డి.అఖిల్ | బి.నోయల్ | బి.అశోక్

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 9: జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో శివాని విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని ఆ కళాశాల కరస్పాండెంట్ టి.స్వామి అన్నారు. కె.పృథ్వీరాజ్ 105, బి.బన్నీ 286, బి.థామస్ 483, ఎం.కిషోర్ 1054, డి.అఖిల్ 1225, బి.నోయెల్ 1341, బి.అశోక్ 1671 ర్యాంకులు సాధించారన్నారు. జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం శివాని విద్యార్థులకే సాధ్యమన్నారు. పటిష్టమైన ప్రణాళికతో వినూత్నరీతుల్లో ఆధునిక పద్ధతుల్లో విద్యాబోధన చేయడం వల్లనే శివాని విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారన్నారు.

ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాళ్లు జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, ఎస్.రమేష్, ఎ.మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్ రెడ్డిలు అభినందించారు.

ప్రభుత్వ డ్రైవర్లకు ఇంటి స్థలాలు కేటాయించాలి

సుబేదారి, జూన్ 9: ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న డ్రైవర్లకు ఇంటి స్థలాలను కేటాయించాలని తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు మహ్మద్ సాబీర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం హనుమకొండ సుబేదారిలోని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ శాఖల్లోని వివిధ కార్యాలయాలకు కేటాయించిన వాహనాలు దెబ్బతిన్నాయని వాటి స్థానంలో కొత్తవి కొనుగోలు చేయాలని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న డ్రైవర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన డ్రైవర్లను ఘనంగా సత్కరించారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు మోరె రాజేష్, ఎండి యాకూబ్‌పాషా, జి.వెంకటేశ్వర్లు, కె.దామోదరాచారి, మహ్మద్ ఇబ్రహిం, ఎస్. వెంకటయ్య, సిర్ర వెంకటస్వామి, కె. భాస్కర్, కె.సతీష్, డి.ప్రమోద్, ఎండి అఫీస్, ఎండి వలీపాషా, ఎం. లక్ష్మణ్, పి. సుదర్శన్, జనగాం వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కడతేరనున్న 'ధరణి' కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

లేదు. ధరణి వచ్చాక ఎవరిపేరు మీద ఉంటే వారు అమ్ముకునే స్వేచ్ఛ అమలులోకి వచ్చింది. దీంతో రికార్డుల్లోకి ఎక్కని రైతులకు మార్గం మూసుకుపోయింది. అసైన్డ్ చట్టం ప్రకారం అసైనీ లు చనిపోతే ఆ భూములను వారసుల పేర్ల మీద మార్చాలి. కానీ అది జరగడం లేదు. డిజిటల్ సిగ్నేచర్ కానీ, పాస్‌పుస్తకాలు జారీ కాని భూములపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఇలా ఉమ్మడి జిల్లాలో 30 నుంచి 40 వేల ఎకరాల భూములకు హక్కులు లేవని పాస్ పుస్తకాలు ఇవ్వడానికి నిరాకరించారు. వీరంతా ఇప్పటికీ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

నిషేధిత జాబితాలో..

భూసేకరణలో భాగంగా ప్రభుత్వం సేకరించిన భూముల సర్వే నెంబర్లలోని మొత్తం పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చడం, కోర్టు కేసులు, ఇతర వివాదాలున్న సర్వే నెంబర్లను నిషేధిత భూముల జాబితాలో ఉంచడం, వివిధ కారణాలవల్ల ధరణి పోర్టల్‌లో కొన్ని సర్వే నెంబర్లలోని భూములు నమోదు కాకపోవడం వంటి సమస్యలు కూడా పరిష్కారం కాక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. భూములకు సంబంధించిన చాలా డేటా ధరణిలో ఎంట్రీ కాలేదు. సేత్వార్, ఖాస్రా పహణిలో ఉన్న విస్తీర్ణం కంటే తక్కువగా నమోదైన కేసుల్లో ఆ మిగిలిన భూమిని కూడా ధరణిలో పోర్టల్‌లో నమోదు చేసే అవకాశం కల్పించలేదు. దీంతో చాలా మంది రైతులకు రైతు బంధు అందలేదు.

నాలా మార్పిడి

పలువురు రైతులు భూములను నాలా మార్పిడి కింద ధరణి పోర్టల్‌లో నమోదు చేశారు. దీంతో వారు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యారు. ఆ భూములను అమ్ముకునేందుకు, బ్యాంకుల్లో తనఖా పెట్టేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. వ్యవసాయేతర భూమిగా నమోదైన భూమిని భూమి వర్గీకరణ మార్పునకు అవకాశం కల్పించి రైతులకు పాస్ పుస్తకాలను అందజేసే విషయంలో గత ప్రభుత్వం తాత్సారం చేసింది. మ్యుటేషన్ కోసం చేసుకున్న దరఖాస్తులు ఒకసారి తిరస్కరణకు గురైతే మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. దీంతో రైతులు మ్యుటేషన్ కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చింది.

లావణి పట్టా ఇబ్బందులు

గత ప్రభుత్వం ధరణి వెబ్‌సైట్‌లో గ్రీవెన్స్ ల్యాండ్ మ్యాటర్ ఐచ్ఛికాన్ని తీసుకొచ్చి ఎలాంటి భూ సమస్య ఉన్నా ప్రభుత్వానికి, కలెక్టర్లకు ఫిర్యాదు చేసే అవకాశాన్ని ఇచ్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా.. లావణి పట్టాలు ఉన్న యజమాని మరణించిన సమయంలో భూమిని వారసుల పేరిట మార్పిడి చేసేందుకు ఇబ్బంది ఎదురవుతోంది. దీంతో ఉమ్మడి జిల్లాలోని లావణి పట్టా భూములు కలిగిన వారి వారసుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. లావణి భూమి అంటే ప్రభుత్వ భూమే. అసైన్డ్ భూమి లాగానే భూమిలేని నిరుపేద దళితులకు సేద్యం చేసుకోవడానికి వీలుగా పంపిణీ చేసిన భూమి. అసైన్డ్ భూమిలాగే దీనిని ఇతరులకు విక్రయించడానికి వీలు లేదు. ధరణి వెబ్‌సైట్‌లో నిషేధిత జాబితాలో ఈ భూములను కూడా ఉంచింది. లావణి పట్టా భూములు కలిగిన రైతుల వారసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తరహా పట్టా కలిగిన భూమి యజమాని మరణిస్తే వారి వారసులు తమ పేర ఆ భూమిని పట్టా చేసుకోలేకపోతున్నారు. జిల్లాలో లావణి పట్టా భూములు కలిగిన రైతులు 7,600 మందికిపైగా ఉన్నారు. వీరి ఆధీనంలో సుమారు 10,300 ఎకరాల భూమి ఉంది.

తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా సుధాకర్

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 9: తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా సుధాకర్‌ను నియమించినట్లు జేఏసీ రాష్ట్ర చైర్మన్ కోటూరి మానవతారాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయనకు ఆదివారం నియామకపత్రం అందజేసినట్లు రాయ్ తెలిపారు. తన నియామకానికి సహకరించిన చైర్మన్ మానవతారాయ్, రాష్ట్ర నాయకులు పట్ట నాగారజు, తాళ్లపెల్లి నరేష్, దుర్గం వినోద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

'ఫెడరేషన్ ఆఫ్ బార్ వర్కింగ్' ప్రెసిడెంట్‌గా జీవన్‌గౌడ్

వరంగల్ లీగల్, జూన్ 9: తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికపై న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

అస్తవ్యస్తంగా వాహనాల పార్కింగ్


ట్రాఫిక్ జామ్‌తో ప్రయాణికుల ఇబ్బందులు

బాలసముద్రం, జూన్ 9: హనుమకొండలో వాహనదారులు రోడ్డుపైనే ఇష్టానుసారంగా పార్కింగ్ చేసి వెళ్తుండడంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. హనుమకొండ బాలసముద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద హనుమకొండ, హైదరాబాద్‌కు వెళ్లే ప్రైవేటు వాహనాలు రోడ్డుపై వాహనాలను నిలిపి గంటల తరబడి ప్రయాణికుల కోసం వేచి చూస్తున్నారు. దీంతో బస్సులు ఇతర వాహనాలు సిటీ దాటి బయటకు వెళ్లే క్రమంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఏకశిల పార్కు సమీపంలో రోడ్డుపైన జ్యూస్ పాయింట్లు, బిర్యానీ పాయింట్లు, వ్యాపారం చేసుకునే వారు షాపులకు వచ్చే వారి వాహనాలు రోడ్డుకు అడ్డంగా పెట్టడంతో ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతున్నట్లు పేర్కొంటున్నారు. ట్రాఫిక్ పోలీసులు రోడ్డుపైన వాహనాలను నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. అవసరమైన చోట జంక్షన్ల వద్ద ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



ఏకశిల పార్కు వద్ద అస్తవ్యస్తంగా రోడ్డుపై ఉన్న వాహనాలు

సాయంత్రం ప్రయాణం చేయాలంటేనే భయం



హనుమకొండలో అవసరాల కోసం సాయంత్రం బయటకు రావాలంటే ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కొందరు వాహనదారులు రోడ్డుపై వాహనాలు నిలిపివేయడంతో వచ్చిపోయే వాహనాలకు అంతరాయం ఏర్పడుతోంది. రోడ్డుపై వాహనాలు నిలుపకుండా అధికారులు చర్యలు చేపట్టాలి.

- కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, హనుమకొండ

ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించాలి



ఏకశిల పార్కు సమీపంలో జ్యూస్ పాయింట్ల వద్ద రోడ్డుపైనే ద్విచక్ర వాహనాలు, కార్లు పార్కింగ్ చేసి వెళ్తున్నారు. సాయంత్రం సమయంలో వాహనాల రద్దీ ఎక్కువై ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. ట్రాఫిక్ పోలీసులు దృష్టి సారించాలి.

- సాంబయ్య యాదవ్, హనుమకొండ

పెళ్లి తరువాత చాలామంది మహిళలు ఇళ్లకే పరిమితమై పోతారు. **జ్యోతి శ్రీవాస్తవ** పరిస్థితీ అదే. ఇంజనీరింగ్ చదివి... రాకెట్లు డిజైన్ చేసిన ఆమె కెరీర్... వివాహం అయ్యాక అమాంతం ఆగిపోయింది. కానీ బిడ్డ పుట్టాక... ఆమె ఆలోచనే మారిపోయింది. ఒక తల్లిగా గడించిన అనుభవాన్ని... ఫుడ్ బ్రాండ్‌గా మార్చి... పారిశ్రామికవేత్తగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. నేడు ఎందరో తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు.



ఆ తల్లులకు వందనం

"అశోక విశ్వవిద్యాలయం ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం... 73 శాతం మంది భారతీయ మహిళలు మొదటి బిడ్డ పుట్టాక ఉద్యోగం వదిలేస్తున్నారట. ఆ నివేదిక చదివాక ఆశ్చర్యం అనిపించింది. ఇల్లు, పిల్లలు, బాధ్యతలంటూ ఆడవారు తమ కెరీర్ గురించి ఆలోచించడంలేదు. వెనక్కి తిరిగి చూసుకొంటే... నా పరిస్థితీ అదే. మా స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్. కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశాను. వెంటనే ఉద్యోగం వచ్చింది. వృత్తిలో భాగంగా భారత సైన్యం కోసం రాకెట్లు డిజైనింగ్ చేశాను. అది నాకు ఎంతో ఇష్టమైన కొలువు. దాని కోసం నానోటెక్నాలజీ, రాకెట్ ప్రొపెల్లెంట్స్‌లో స్పెషలైజేషన్ చేశాను. అయితే అక్కడ విపరీతమైన పని. క్షణం తీరిక దొరికేది కాదు. జీతం మాత్రం చాలా తక్కువ. పనికి... జీతానికి పొంతన లేదు. దాంతో రెండున్నరేళ్ల తరువాత, అంటే 2018లో ఉద్యోగం వదిలేశాను. అనంతరం ఫ్రీలాన్సర్‌గా కొన్ని వాయుసేన ప్రాజెక్ట్స్‌కు పని చేశాను. ఎందుకో అది కూడా నాకు సంతృప్తినివ్వలేదు. అదే సమయంలో నాకు పెళ్లయింది. కొన్నాళ్లు ప్రాజెక్ట్స్ కొనసాగించాను.

అనుభవం నుంచి...

ఏడాది తరువాత నేను గర్భవతిని అయ్యాను. అప్పుడు మొదలయ్యాయి నా కష్టాలు. పుట్టబోయే బిడ్డ కోసమే కాదు... నా గురించి కూడా నేను శ్రద్ధ తీసుకోవాలి కదా. అందుకే ప్రాజెక్ట్స్ అన్నీ పక్కన పెట్టేశాను. బాబు పుట్టాడు. తల్లి పాలు పట్టే విషయంలో సమస్యలు ఎదురయ్యాయి. ఆ తరువాత వాడికి అందించే ఆహారం విషయంలోనూ అయోమయం. ఒక తల్లిగా పిల్లాడికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలనేది నా తపన. చిరుధాన్యాల్లో అయితే పోషకాలు పుష్కలంగా ఉంటాయని, కొన్ని రోగాలను నయం చేసే శక్తి కూడా వాటిల్లో ఉందని అర్థమైంది. తల్లి పాలలోని గుణాలు ఇందులోనూ ఉన్నాయి. మిల్లెట్స్ పిల్లల ఎదుగుదలను గణనీయంగా పెంచుతాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వీటన్నటి నేపథ్యంలో దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందనిపించింది.

ప్రత్యేక కోర్సులు చదివి...

బిడ్డ పోషణకు సంబంధించి పూర్తి అవగాహన కావాలి. అందు కోసం యునిసెఫ్ 'ఐవైసీఎఫ్' (ఇన్‌ఫ్యాంట్ అండ్ యంగ్ చైల్డ్ ఫీడింగ్) కోర్సు చదివాను. దాంతోపాటే 'చైల్డ్ అండ్ మెటర్నల్ న్యూట్రిషన్' సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశాను. ఆ తరువాత నాలాంటి తల్లులకు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పించేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో 'లిటిల్ చెర్రీ మామ్' పేరుతో పేజీ ఒకటి తెరిచాను. కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నాకు ఫుడ్ ప్రాసెసింగ్ మీద అవగాహన ఉంది. భారీ ప్రాజెక్టులకు పని చేసిన అనుభవం ఉంది. అందుకే ఎవరో తెలిసీ తెలియక అన్న మాటలు నేను పట్టించుకోలేదు. నేను అందించే సమాచారం కొందరు చంటి బిడ్డల తల్లులకైనా చేరితే చాలనుకున్నాను.

> ఆరంభంలో కొందరు నన్ను ఎగతాళి చేశారు. హేళనగా మాట్లాడారు. 'ఈమెకేం తెలుసు' అన్నట్టు కొందరు బంధువుల, స్నేహితులు నా మీద జోక్‌లు వేశారు. 'నాడు మంచి ఉద్యోగం వదిలి తప్పు చేశావు' అన్నారు. అవేవీ పట్టించుకోలేదు.



మా అబ్బాయి పేరుతో...

పసి పిల్లల ఎదుగుదలకు సంబంధించి ఆయుర్వేదంలో పేర్కొన్న వివిధ రకాల మూలికల గురించి కూడా చదివాను. వాటి ఔషధ గుణాలకు సంబంధించిన సమాచారం సేకరించి పెట్టుకున్నా. వీటన్నిటినీ క్రోడీకరించి, మిల్లెట్స్‌తో రోజుకు మూడు రకాల వంటలు ప్రయత్నించాను. పోషక విలువలే కాదు, రుచి కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నా. ఎందుకంటే రుచికరంగా లేకపోతే పిల్లలు ముట్టుకోరు. అలా కొన్ని రెసిపీలు సిద్ధమయ్యాక మా అబ్బాయి పేరుతో చిరుధాన్యాల ఆధారిత 'లిటిల్ చెర్రీ ఫుడ్స్' కంపెనీ ప్రారంభించాను. చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలు ఉన్న, తాజా ఆహారం అందించాలనే లక్ష్యంతో దీన్ని నెలకొల్పాను.

సవాళ్లు ఎదురైనా...

ఒకానొక దశలో ఇక నా వృత్తిగత జీవితం ముగిసిపోయిందని అనుకున్నా. ఆ సమయంలోనే ఇన్‌స్టాలో నేను పెట్టిన పోస్టులకు క్రమంగా వీక్షకులు పెరిగారు. కొద్ది రోజుల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటింది. అది నాకు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. ఆ ఉత్సాహంతోనే కంపెనీ పెట్టాలనే నిర్ణయానికి వచ్చాను. అయితే దానికి డబ్బు ఎక్కడి నుంచి తేవాలి? అది పెద్ద సమస్యగా మారింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మావారు నాకు అండగా నిలిచారు. కొంతవరకు ఆర్థిక వనరులు సమకూర్చారు. మిగిలిన పెట్టుబడి కోసం నేను ఆన్‌లైన్‌లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. కానీ ఇంకా లోటు. దాంతో బ్యాంకు లోను తీసుకొని వ్యాపారం మొదలుపెట్టాను. సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ ప్రాంతాల్లోని నవజాత శిశువుల తల్లులకు చేరువయ్యే ప్రయత్నం చేశాను. తొలి విడత ఉత్పత్తులు మార్కెట్‌లోకి విడుదల చేసే నాటికి మావద్ద యాభై వేల పైచిలుకు తల్లులతో కూడిన అతిపెద్ద సమూహం ఒకటి ఏర్పడింది. ఆ తరువాత నా పని సులువైంది. కష్టానికి ఫలితం దక్కింది. ఏడాది తిరక్కుండానే మా బేబీ ఫుడ్స్‌కు మార్కెట్‌లో మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు మా టర్నోవర్ కోటి రూపాయలు దాటింది. నేటికీ మిల్లెట్ ఫుడ్ మీద అవగాహన కల్పిస్తున్నాను. వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాను. సంపాదన, సంతృప్తి... రెండూ దక్కుతున్నాయి. ఇదంతా అంతమంది తల్లులు నాపై ఉంచిన నమ్మకం. ఆ తల్లులందరికీ నా వందనం."

మార్పు యోధులు...

వారియర్స్ వితవుట్ ఎ కాజ్...

పేదలకు, అణగారిన వర్గాలకు ఏదైనా మేలు చేద్దామనే తపనతో నలుగురు కాలేజీ అమ్మాయిలు ఏర్పాటు చేసిన ఈ ఎన్జీవో.. ఇప్పుడు మూడువందల మందికి పైగా వాలంటీర్లతో... దేశంలోని వివిధ నగరాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్పందించే మనసుంటే... సాయం చెయ్యడానికి వయసుతో, ఆర్థిక స్థాయితో సంబంధం లేదని నిరూపిస్తోంది ఈ యువ బృందం.



2020... జన జీవనంలో కొవిడ్ మహమ్మారి రేపిన అల్లకల్లోలాన్ని చూసి చలించిపోయారు అనూష అత్రి, భవానీ సింగ్, ఖుషీ సింగ్, వంశికా మెహతా. ఆ నలుగురు అప్పుడే టీనేజీ దాటిన స్నేహితులు. ఢిల్లీలో చదువుకుంటున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్న ప్రజానీకానికి తమ వంతుగా ఏదైనా చెయ్యాలనుకున్నారు. తమ పాకెట్ మనీని పోగేసి... మాస్కులు, శానిటైజర్లు కొని... మురికివాడల ప్రజలకు పంచిపెట్టారు. ఆ తరువాత నిత్యావసరాలను కూడా అందించారు. ఈ క్రమంలో... ఆ ప్రజల అత్యవసరాలను ప్రత్యక్షంగా గమనించి, అర్థం చేసుకున్నారు. సామాజిక సంక్షేమం కోసం ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, రిజిస్టర్ చేశారు. అదే 'వారియర్స్ వితవుట్ ఎ కాజ్'. "ఒక మార్పు తేవడానికి మనం దోహద పడడం వెనుక ఎలాంటి కారణం ఉండవలసిన అవసరం లేదనేది మా ఉద్దేశం. తోటివారి కష్టాలకు స్పందించి, వారికి సాయం చేసే సున్నితత్వం సమాజంలో పెరగాలి. ఆ దిశగా చైతన్యాన్ని వ్యాప్తి చెయ్యాలని, దీర్ఘకాలంలో... పేద వర్గాలను వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చెయ్యాలని అనుకున్నాం. మురికివాడల్లో మా ప్రయత్నాన్ని ప్రారంభించాం" అని వివరించారు ఆ ఫ్రెండ్స్. కేవలం ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా... వైద్య శిబిరాల ఏర్పాటు, ఎడ్యుకేషన్ వర్క్‌షాపుల నిర్వహణ, శానిటరీ ప్యాడ్స్ ఆహారం, దుస్తులు, స్టేషనరీ, పుస్తకాల్లాంటివాటి పంపిణీతో సహా... విస్తృతమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో...

"అవసరాలు తీర్చడం, ఆసరాగా నిలబడడం, విద్యకు, ఉపాధికి సహకారం అందించడం... ఇవీ మా ప్రాధాన్యాలు. అదే సమయంలో మౌలిక సదుపాయాలను, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాం. విద్యుత్, పారిశుధ్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం కూడా దీనిలో భాగం. మొత్తంగా వారి జీవన నాణ్యతను పెంచడానికి దోహదం చేస్తున్నాం" అని వారు చెబుతున్నారు. మురికివాడల్లో పిల్లలకు పాఠాలు చెప్పండం, ఆర్థిక విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు ఢిల్లీలోని సిఆర్ఆర్ఐ మురికివాడలో కుట్లు, అల్లికలు లాంటి విషయాల్లో దాదాపు ముప్ఫై మంది మహిళలకు ఈ ఎన్జీవో శిక్షణనిచ్చి... ఉత్పత్తులు తయారు చేయిస్తోంది. వాటిని మార్కెట్లలో, ఎగ్జిబిషన్లలో విక్రయించి... ఆ మహిళలకు శాశ్వతమైన ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంది. వీధి వర్తకులకు, చిన్న బండ్ల మీద సరుకులు అమ్ముకొనేవారికి ఎండ తీవ్రత నుంచి ఊరట కలిగించడానికి... కిందటి ఏడాది ఈ ఫ్రెండ్స్ ప్రారంభించిన 'బీట్ ది హీట్' కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా... పెద్ద గొడుగులు, టోపీలు, శీతల పానీయాలు, నీరు పంపిణీ చేస్తున్నారు. "వివిధ ప్రాంతాల్లో యాభైవేల మందికి వాటిని అందజేశాం. ఈ ఏడాది ఇప్పటికే అయిదు వేలమందికి పైగా ప్రయోజనం పొందారు. మరెంతో మందికి మా సేవలు అందించాల్సి ఉంది. దీనిలో ప్రజలను కూడా భాగస్వాముల్ని చేస్తున్నాం" అని చెబుతున్న 'వారియర్స్' ద్వారా గత మూడేళ్ళలో వివిధ సాయాలు అందుకున్నవారి సంఖ్య నాలుగు లక్షలకి పైనే.

ఈ పుట్టిన రోజు ఎంతో ప్రత్యేకం



వెండి తెరపై 'సమరసింహ'మైన బాలకృష్ణ విశ్వరూపం చూసి అభిమానులు ఏనాడో తరించి పోయారు. ఆ హోరులో బాక్సాఫీస్ వసూళ్ల పండగ చేసుకుంది. ఆ తాకిడికి రికార్డులు దాసోహం అయ్యాయి.. బాలయ్య చేతిలోని ఆయుధమే కాదు కంటి చూపు, మాట కూడా పదునే... అందుకే ఈ నట 'సింహా'నికి జనం నీరాజనాలు పట్టారు. రాజకీయాల్లోకి అడుగు పెడితే అక్కడ కూడా ఆయన్ని ఘనంగా ఆదరించారు. మూడో సారి కూడా ఆయన్ని శాసన సభ్యుడిగా గెలిపించి హ్యాట్రిక్ వీరునిగా నిలబెట్టారు. ఒక సినీ హీరో ఇలా వరుసగా మూడు సార్లు అసెంబ్లీకి ఎన్నిక కావడం చరిత్రలో ఇదే ప్రథమం. అంతకు ముందు ఎన్టీఆర్‌కు ఇటువంటి రికార్డ్ ఉన్నా ఆయన సినిమాల నుంచి రాజకీయ రంగంలోకి వెళ్లిన తర్వాత ఆ ఘనత సాధించారు. కానీ సినీ రంగంలో ఉంటూనే రాజకీయ రంగంలో కూడా రికార్డులు క్రియేట్ చేసిన ఏకైక హీరో బాలయ్యే. శాసన సభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన నేపథ్యంలో వస్తున్న పుట్టిన రోజు (జూన్ 10) కావడంతో ఈ రోజు చాలా ప్రత్యేకతను సంతరించుకుంది.

తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వంలో 'తాతమ్మ కల' (1974) చిత్రంతో ప్రారంభమైన బాలకృష్ణ చలన చిత్ర యాత్ర ఇంకా నిర్విఘ్నంగా, నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఆయనతో నటన ప్రారంభించిన హీరోలు, తర్వాత వచ్చిన వారూ మధ్య మధ్యలో గ్యాప్ తీసుకున్నా బాలయ్య మాత్రం ఆగిపోలేదు, అలసిపోలేదు. ఈ ఐదు దశాబ్దాల నట జీవితంలో భారీ విజయాలే కాదు..కొన్ని అపజయాలు కూడా ఉన్నాయి.. అపజయానికి కుంగిపోలేదు. విజయానికి దగ్గర దారులు వెదుకుతూ రాజీ పడలేదు.



భారతీయ నట వారసుల్లో నందమూరి బాలకృష్ణ ప్రత్యేకత వేరు.. తన సమకాలిక హీరోలు సాంఘిక చిత్రాలకే పరిమితం కాగా పౌరాణిక, జానపద, చారిత్రక, సైన్స్ ఫిక్షన్ చిత్రాల్లో సైతం బాలకృష్ణ నటించి తండ్రి ఎన్టీఆర్‌కు తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారు.

తెలుగు భాష పట్ల బాలకృష్ణకు ఎంతో గౌరవం. స్వచ్ఛమైన ఉచ్చారణతో, తెలుగుతనం ఉట్టిపడే పదాలతో ఆయన డైలాగులు చెప్పే తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అలాగే ఈ నందమూరి అందగాడు ముఖ కవళికల్లో, అనర్గళంగా సాగే మాటల్లో పౌరుషం శివమెత్తి నాట్యం చేస్తుంటుంది. అందుకే బాలయ్య డైలాగులు అంటే ఫ్యాన్స్ లో అంత క్రేజ్.. ఇక ఆయన కత్తి పట్టి రంగంలోకి దిగితే యాక్షన్ పంట పండినట్లే. తనకు ఉన్న ఇమేజ్‌కి భిన్నంగా నిజ జీవితంలో బాలకృష్ణ వ్యవహరిస్తుంటారు. నలుగురిలో మామూలుగా కనిపిస్తే హీరోగా తన ఇమేజ్ దెబ్బ తింటుందేమో అనే అభద్రత భావం బాలయ్యలో బొత్తిగా కనిపించదు. తన కారుని తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళడం ఆయనకి ఒక సరదా. అలాగే అందరితో జోవియల్‌గా మాట్లాడుతుంటారు.

క్రమశిక్షణ.. ముక్కుసూటి మనస్తత్వం

బాలకృష్ణ తండ్రిలాగే క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు. అలాగే ఆయన నిర్మోహమాటి. ముక్కుసూటి మనస్తత్వం కలవారు. నాన్చుడు వ్యవహారం ఆయనకి నచ్చదు. ఏ విషయమైనా వెంటనే తేల్చేయాల్సిందే. నటన అనేది ఒక ఉద్యోగంగా భావించకుండా ఓ కళగా ఆరాధించే వ్యక్తి కావడం వల్లే ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పనిచేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు.

రామోజీ సేవలు అజరామరం



అక్షర యోధుడు రామోజీరావు స్మృతికి నివాళిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని రామోజీరావు సేవలు అజరామరమని కొనియాడారు. నిర్మాత కేఎస్ రామారావు, చదలవాడ శ్రీనివాసరావు, స్రవంతి రవికిషోర్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, టీఎఫ్‌పీసీ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda press, Sy no.1054, Madikonda Village, Hanamkonda (Mdl), Warangal (Dist.), Editor: K. Srinivas. Ph. No. (0870) 2100480/84, RNI No:APTEL/2003/9741, Managing Director : Vemuri Radha Krishna Founder: K.L.N.Prasad.